




# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 95 | వెల : 4 | గురువారం 20 మార్చి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12




## పాడిపరిశ్రమ ప్రోత్సాహానికి పెద్దపీట
## కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

**న్యూఢిల్లీ,మార్చి19:** పాడి రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దేశంలో పాల ఉత్పత్తిని, దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులను కేటాయించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటుగా మరి కొన్ని నిర్ణయాలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. పాడి పరిశ్రమ, ఎరువుల పరిశ్రమలను బలోపేతం చేయడంతో పాటు- డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి రూ.16,000 కోట్లకు పైగా పెట్టుబడులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ

# రూ. 3,04,965 కోట్లతో
## బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్,మార్చి19:** 2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. మొత్తం రూ. 3,04,965 కోట్లతో బడ్జెట్‌ను రూపొందించారు. అలాగే 2024-25 తెలంగాణ తలసరి ఆదాయం రూ.3,79,751 కోట్లు రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లుగా ఉంది. మూల వ్యయం రూ.36,504 కోట్లుగా ఉంది. అయితే ఈ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసింది. అన్ని సంక్షేమమే తమ ధ్యేయంగా ముందుకు సాగింది. రాష్ట్రం లో రైతులకే కాకుండా ఇతర రంగాల వారికి కూడా అధిక బడ్జెట్‌ను కేటాయించినట్లు ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క తన ప్రసంగంలో వెల్లడించారు. బడ్జెట్ రెవెన్యూ విభాగంలో 10,954 గ్రామస్థాయి పోస్టులు జనవరి 26 నుంచి కొత్త రేషన్‌కార్డుల జారీప్రక్రియ మొదలు20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌హాస్టళ్లలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మొటిక్ చార్జీలు 200 శాతం పెంపుఎకరానికి రైతుభరోసా రూ.12వేలురైతు భరోసా: రూ. 18,000 కోట్లు.వ్యవసాయ



రంగానికి : రూ.24,439 కోట్లురైతుకూలీ సంక్షేమానికి ఇందిరమ్మ ఆత్మీయభరోసా కింద రూ.12వేలుసన్నవడ్లకు రూ.500 బోనస్ చెల్లిస్తున్నాం ఆయిల్‌పామ్ సాగు పెంచేందుకు సబ్సిడీలుత్వరలో 14,236 అంగన్‌వాడీల పోస్టుల భర్తీ గృహజ్యోతి పథకంతో 50 లక్షల కుటుంబాలకు లబ్ధిరూ.22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంనియోజకవర్గానికి కనీసం 3500 ఇళ్ల నిర్మాణం అనుకుని హైదరాబాద్ నాలుగువైపులా శాటిలైట్ టౌన్‌షిప్‌లురూ.2 లక్షలలోపు రైతురుణాలు మాఫీ చేశాం25.35 లక్షల మంది రైతులకు 20,616 కోట్లు మాఫీక్రీడలు రూ.465 కోట్లుఅడవులు.. పర్యావరణం రూ.1023 కోట్లుదేవదాయ శాఖ రూ.190 కోట్లుహోంశాఖ రూ.10,188 కోట్లు చేనేత రూ.371 కోట్లు మైనారిటీ సంక్షేమం రూ.3591 కోట్లు పరిశ్రమల శాఖ రూ.3527 కోట్లు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రూ.774 కోట్లు విద్యుత్ శాఖ రూ.21,221 కోట్లు వైద్యం, ఆరోగ్యం రూ.12,393 కోట్లు మున్సిపల్ పట్టణాభివృద్ధి 17,677 కోట్లు నీటి పారుదల శాఖ రూ. 23,373 కోట్లురోడ్లు, భవనాల శాఖ రూ. 5907 కోట్లు పర్యాటక శాఖ రూ.775 కోట్లు ఎస్సీ సంక్షేమం రూ.40,232 కోట్లుఎస్టీ సంక్షేమం రూ.17,169 కోట్లు బీసీ సంక్షేమం రూ.11,405 కోట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి రూ. 31605 కోట్లు మహిళా శిశు సంక్షేమం రూ.2862 కోట్లుపశుసంవర్ధక శాఖ రూ.1674 కోట్లు పౌరసరఫరాల శాఖ రూ.5734 కోట్లు విద్యాశాఖ రూ.23,108 కోట్లు



## పేదలవి కాదు..పెద్దల ఇళ్లు కూల్చండి
## హైడ్రా తీరుపై హైకోర్టు ఆగ్రహం

**హైదరాబాద్,మార్చి19:** హైడ్రాపై తెలంగాణ హైకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే కేవలం పేదల ఇళ్లే కాకుండా పెద్దలవి కూడా కూల్చాలని హైకోర్టు వ్యాఖ్యానించింది. పెద్దల భవనాలను కూల్చినప్పుడే ప్రభుత్వ భూములను రక్షించినట్లు అవుతుందని పేర్కొంది. మీరాలం ట్యాంకు పరిసరాల్లో ఇళ్ల యజమానులకు రాజేంద్రనగర్ తహసీల్దార్ ఇచ్చిన నోటీ-సులపై హైకోర్టులో పిటిషన్ చేశారు. విచారణ చేపట్టిన జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి ధర్మాసనం.. దుర్గం చెరువు, మియాపూర్ చెరువుల్లోని ఆక్రమణలను ఎందుకు తొలగించడం లేదని హైడ్రాను ఉన్నత న్యాయస్థానం ప్రశ్నించింది.

## ఎస్సీవర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం



**హైదరాబాద్,మార్చి19:** ఎస్సీ ఉపకులాల వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపిన నేపథ్యంలో అసెంబ్లీ కమిటీ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఎస్సీ సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపాయి. వర్గీకరణ పోరాటంలో అమరు లైన వారికి నివాళిగా 2 నిముషాలు మౌనం పాటించారు సీఎం, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు. పెద్ద సంఖ్యలో తరలివచ్చి ముఖ్యమంత్రికి మాదిగ సంఘాల నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు చేసినందుకు అసెంబ్లీ కమిటీ హాల్ లో సీఎం రేవంత్ కి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. నన్ను ఒక్కడినే కాదు.. రాహుల్ గాంధీని... కేబినెట్ ని అభినందించాలి.. రాహుల్ గాంధీ నేనున్న అని చెప్పడంతో ధైర్యం వచ్చింది.. దామోదర రాజనర్సింహ కేబినెట్ సబ్ కమిటీ- ఛైర్మన్ తీసుకో అంటే నాకు వద్దు అన్నారు.. నా పనే నేను ఎక్కువ చేసుకున్న అనుకుంటారు అని వద్దన్నారు.. 199 పేజీల విశ్లేషణ ఇచ్చారు కమిషన్ ఛైర్మన్. ఇప్పటి వరకు ఉద్యోగాలు రాని.. వర్గాలను కూడా గుర్తించాం.. ఇప్పుడు తొమ్మిది కాదు..పావు తక్కువ పది మీ రిజర్వేషన్. ఇది ఎవరికి వ్యతిరేకం కాదు.. మీకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడం.. నేను ఉన్న కాబట్టి వేగంగా సుప్రీం కోర్టు తీర్పు అమలు చేశా.. నాకు మొదటి నుండి మాదిగ పిల్లలే నా వెంట ఉన్నారని అన్నారు. మీకు సహనం ఎక్కువ.. పదేళ్లు వేచి చూశారు.. నాకు అవకాశం ఇచ్చారు.. సుప్రీం కోర్టులో కేసులు వాయిదా పడుతున్నాయి.. అందుకే నేనే మంచి అడ్వకేట్ నీ పెట్టీ- పంపిన.. మందకృష్ణతో నాకేం విభేదం లేదు.. కానీ ఆయన నా కంటే... కిషన్ రెడ్డిని ఎక్కువ నమ్ముతున్నాడు. బీజేపీ పాలిత రాష్ట్రల్లో కూడా ఇప్పటి వరకు అమలు చేయలేదు.. మీ జాతికి న్యాయం చేయాలని అనుకున్న.. బిల్లుకు ప్రాసెస్ ఉంటది.. అందుకే పకడ్బందీగా చేశాం.

# హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్ గ్లోబల్ ఆఫీస్
## సీఎం రేవంత్ సమక్షంలో కుదిరిన ఎంవోయూ



**హైదరాబాద్,మార్చి19:** అమెరికాకు చెందిన మల్టీ నేషనల్ సంస్థ మెక్ డోనాల్డ్‌తో తెలంగాణ ప్రభుత్వం తో కీలక ఒప్పందం చేసుకుంది. సంస్థ విస్తరణలో భాగంగా మెక్ డోనాల్డ్ ఇండియా గ్లోబల్ ఆఫీస్ ను హైదరాబాద్ లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. త్వరలో 2,000 మంది ఉద్యోగులతో మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఇండియా ఆఫీసును నగరంలో ప్రారంభించనుంది. బుధవారం ఉదయం అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెక్ డోనాల్డ్ ఛైర్మన్, సీఈవో క్రిస్ కెంప్కెజెన్స్కీతో పాటు సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా తమ గ్లోబల్ ఆఫీస్ ఏర్పాటు-కు సంబంధించి మెక్ డోనాల్డ్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో పెట్టు-బడుల ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఆఫీస్ హైదరాబాద్లో ఏర్పాటు చేసేందుకు ముందుకు రావటంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ గ్లోబల్ సెంటర్ తమ రాష్ట్రంలోనే స్థాపించాలని పలు రాష్ట్రాలు పోటీ పడుతున్న సందర్భంలో మెక్ డోనాల్డ్ సంస్థ తెలంగాణను తమ పెట్టు-బడులకు గమ్యస్థానంగా ఎంచుకోవడం గర్వంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గత 15 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వివరించారు. సంస్థకు అవసరమైన శిక్షణ నైపుణ్యమైన ఉద్యోగులను నియమించుకునేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ- సేవలు వినియోగించుకోవాలని సూచించారు. యూనివర్సిటీ-ని స్కిల్ జోన్ గా ఉపయోగించుకుని, ఇక్కడ శిక్షణ పొందిన వారికి గ్లోబల్ ఆఫీస్ లోనే కాకుండా, దేశ విదేశాల్లో తమ ఆఫీసులు, అవుట్ లెట్లలో ఉద్యోగాలు కల్పించాలన్నారు. మెక్ డోనాల్డ్‌కు అవసరమైన మొత్తం వ్యవసాయ ఉత్పత్తులను స్థానిక రైతులు సమకూర్చేలా అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. దీంతో రైతుల ఆదాయం పెరుగుతుందని, రాష్ట్ర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు. బెంగళూరు లాంటి ఇతర సిటీలతో పోలిస్తే హైదరాబాద్‌లో ప్రతిభావంతులైన నిపుణులతో పాటు- మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన జీవన ప్రమాణాలున్నాయని మెక్ డోనాల్డ్ సీఈవో క్రిస్ కెంప్కెజెన్స్కి అన్నారు. అందుకే హైదరాబాద్ ను తమ గ్లోబల్ ఇండి యా ఆఫీస్ సెంటర్ గా ఎంచుకున్నట్లు- చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా మెక్ డోనాల్డ్ నిర్వహిస్తున్న కమ్యూనిటీ- అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు. తదుపరి సంప్రదింపులు, ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలోనూ ఇటు-వంటి కార్యక్రమాలను చేపడుతామన్నారు. ప్రస్తుతం తెలంగాణలో 38 మెక్ డోనాల్డ్ ఔట్‌లెట్లు- ఉన్నాయి. ప్రతి ఏడాది మరో 3 లేదా 4 కొత్త ఔట్‌లెట్లను విస్తరించే ప్రణాళికలు ఉన్నాయి. కొత్తగా గ్లోబల్ ఇండియా ఆఫీసు ఏర్పాటు-తో రాష్ట్రంలోని యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, మెక్ డోనాల్డ్ సీఈవోతో పాల్గొన్నారు.

## అనర్హులకే బిపిఎల్ ప్రయోజనాలు
## సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,మార్చి19:** రేషన్ కార్డుల అంశంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. రేషన్ కార్డు పాపులారిటీ కార్డుగా మారిందని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. అర్హులకు రేషన్ కార్డులు అందడం లేదని సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. తలసరి ఆదాయం పెరుగుతుందని చెప్పే రాష్ట్రాలు కూడా బీపీఎల్ కుటుంబాలు ఎక్కువ ఉన్నాయని చెబుతాయని ధర్మాసనం పేర్కొంది.

## హైకోర్టులో సిఎం రేవంత్, కెటిఆర్‌లకు ఊరట
# ఇరు నేతలపై నమోదైన కేసుల కొట్టివేత

**హైదరాబాద్,మార్చి19:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. నార్సింగి పోలీస్ స్టేషన్‌లో 2020 మార్చిలో నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. జన్వాడ ప్రాంతంలో డ్రోన్ ఎగురవేశారంటూ రేవంత్ రెడ్డి సహా మరికొందరిపై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు. అదే సమయంలో, పోలీసులు రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే, ఈ కేసును ఎఫ్‌ఐఆర్‌ను రద్దు చేయాలని రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. రేవంత్ రెడ్డి తరఫు న్యాయవాది కోర్టులో వాదిస్తూ, జన్వాడ ఏరియా నిషిద్ధ ప్రాంతం కాదని స్పష్టం చేశారు. పోలీసులు అనవసరంగా ఈ కేసును నమోదు చేశారని తెలిపారు. పైగా, ఈ



కేసులో రేవంత్ రెడ్డిపై తప్పుడు సెక్షన్లు ప్రయోగించారని వాదించారు. ప్రభుత్వ అభిప్రాయాన్ని వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) కూడా, డ్రోన్ ఎగురవేసిన ప్రాంతం నిషిద్ధ జాబితాలో లేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి తరఫు వాదనలను పరిశీలించిన హైకోర్టు, 2020 మార్చిలో నార్సింగి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్‌ఐఆర్‌ను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పుతో రేవంత్ రెడ్డికి అనుకూలమైన తీర్పు లభించిందని రాజకీయ విశ్లేషకులు పేర్కొన్నారు. కేసు కొట్టివేతతో, 2020లో నమోదైన వివాదం ముగిసినట్టయింది. ఇకపోతే మాజీ మంత్రి కల్వ కుంట్ల తారక రామారావు పై నమోదైన కేసును కూడా హైకోర్టు కొట్టివేసింది. సైఫా బాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసుపై విచారణ జరిపిన హైకోర్టు, ఇరువురి వాదనలు పరిశీలించి ఎఫ్‌ఐఆర్‌ను రద్దు చేస్తూ కీలక తీర్పు ఇచ్చింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కించపరిచేలా వ్యాఖ్యలు చేశారంటూ కేటీఆర్‌పై కేసు నమోదు జరిగింది. ఈ వ్యవహారంపై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ఢిల్లీకి మూటలు మోసేలా బడ్జెట్
### బడ్జెట్‌పై ఘాటు విమర్శలు చేసిన కెటిఆర్



**హైదరాబాద్,మార్చి19:** ఒక్క మాటలో ఈ బడ్జెట్ గురించి చెప్పాలంటే.. ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్‌లా ఉందని అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు గుప్పించారు. నీ తెలివి తక్కువ తనం వల్ల, నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయిందని సిఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి నేరుగా విమర్శలు చేశారు.మీడియా ముందు రంకెలు వేయడం కాదు.. అంకెలు ఎందుకు ఆగమాయ్యాయో చెప్పు. గత బడ్జెట్ సందర్భంగా చెప్పినట్లు మీ బడ్జెట్ అంచనాలకు ఎందుకు చేరుకోలేకపోయింది. నమ్మి ఓట్లేసిన పాపానికి 4 కోట్ల మందిని ముంచిన బడ్జెట్ ఇది అంటూ విమర్శలు చేశారు.. పదేండ్ల ప్రగతి రథచక్రానికి పంక్చర్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇది. రేవంత్ రెడ్డి అసమర్థతకు, చేతగానితనానికి నిలువుటద్దం ఈ బడ్జెట్. వీరి అసమర్థతత, చేతకాని తనం వల్ల ఆకాశం నుంచి పాతాళం వైపు ఆర్థిక వ్యవస్థ పోతున్నదంటే కచ్చితంగా బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకోవాలి.

## హైడ్రా పేరుతో అక్రమాలకు పాల్పడితే
# కఠిన చర్యలు
### : కమిషనర్ ఏవీ రంగనాథ్



**హైదరాబాద్,మార్చి19:** హైడ్రా పేరిట ఎవరైనా లావాదేవీలు చేసినా, అవక తవకలకు పాల్పడినా కఠిన చర్యలుం టాయని కమిషనర్ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు. ఆధారాలుంటే తన దృష్టికి తీసుకురావాలని, నిరూపణ అయిన పక్షంలో హైడ్రా ఉద్యోగులైతే సస్పెండ్ చేయడంతోపాటు కఠిన చర్యలుం టాయ న్నారు. ఏసీబీ, విజిలెన్స్, స్థానిక పోలీస్ స్టేషన్లలోనూ ఫిర్యాదు చేయవచ్చన్నారు. నోటీసులు ఇచ్చి హైడ్రా లావాదేవీలు చేస్తుందన్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆరోపణలపై మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో రంగనాథ్ స్పష్టతనిచ్చారు. హైడ్రా పేరు చెప్పి వసూళ్లకు పాల్పడే ఎవరినీ వదలబోమని, అవకతవకలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని రంగనాథ్ హెచ్చరించారు.

# బడ్జెట్ పేరుతో ప్రజలను దారుణంగా మోసం
## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్,మార్చి19:** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ను పరిశీలిస్తే...డొల్ల అని తేలిపోయింది. ముఖ్యంగా గత బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులను పరిశీలిస్తే పొంతనే లేదని తేలిపోయిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ బడ్జెట్ ద్వారా వెల్లడైందని, మొత్తంగా బడ్జెట్ తీరును విశ్లేషిస్తే... అబద్దాలు...అంకెల గారడీ...6 గ్యారంటీలకు పాతరేసేలా రాష్ట్ర బడ్జెట్ ఉందన్నారు బండి సంజయ్. ఓం భూం బుష్ అంటూ మాయ చేసేందుకే ప్రయత్నిస్తున్నట్లు- స్పష్టంగా కన్పిస్తోందన్నారు. అయినప్పటికీ బడ్జెట్ కేటాయింపులు పెంచి తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసేందుకు బడ్జెట్ ను సాధనంగా ఉపయోగించుకోవడం సిగ్గు చేటని ఆయన విమర్శించారు. పైగా 10 సార్లు చెబితే అబద్ధమే నిజమైతుందనే నానుడిని బడ్జెట్ లో



ప్రస్తావించిన కాంగ్రెస్ ప్రభుత్వం.... అదే ఒరవడిని కొనసాగించడం సిగ్గు చేటన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు, ఆచరణకు ఏమాత్రం పొంతన లేని బడ్జెట్ ఇదని, 6 గ్యారంటీలను పూర్తిగా తుంగలో తొక్కేశారని ఆయన విమర్శించారు. ఎన్నికలకు ముందు మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా పేర్కొన్న కాంగ్రెస్ నేతలు అదికారంలోకి వచ్చాక చిత్తుకాగితంగా మార్చినట్లు- తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం భారీగా పెరిగినట్లు- బడ్జెట్ లో గొప్పలు చెప్పిన ప్రభుత్వం... అప్పుల వివరాలను కూడా బడ్జెట్ లో పొందుపరిచి ఒక్కో తెలంగాణ పౌరుడిపైనా, చివరకు పుట్టబోయే బిడ్డపైనా ఎంత అప్పు భారం ఉందో వాస్తవాలను వివరిస్తే బాగుండేదని ఆయన వ్యాఖ్యానించారు. మేనిఫెస్టోలో కాంగ్రెస్ పేర్కొన్న హామీలను పూర్తిగా గాలికొదిలేసినట్లు- ఈ బడ్జెట్ తో తేటతెల్లమైంది. మహిళలకు నెలనెలా రూ.2,500లు, తులం బంగారం, స్కూటీ- ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ గత బడ్జెట్ లోనూ నయాపైసా కేటాయించలేదు. ఈ బడ్జెట్ లోనూ ఆ ప్రస్తావన తీసుకురాకపోవడం దుర్మార్గం.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు చారిత్రాత్మకం

- రెండు బిల్లులను అసెంబ్లీలో ఏక గ్రీవంగా ఆమోదించడం సంతోషకరం
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్
- రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నెర వేర్చిన తెలంగాణ ప్రజా ప్రభుత్వం
- రెండు బిల్లుల ఆమోదంలో సీఎం రేవంత్ ది చెరగని ముద్ర
- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజ్
- రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**పటాన్‌చెరు :** ఎన్నో ఏండ్లుగా నలుగుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా బీసీలకు రాజకీయ, ఉద్యోగ, విద్య, ఆర్థిక రంగాలలో 42 శాతానికి రిజర్వేషన్ల పెంపు బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదింపజేయడం చారిత్రాత్మకమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం చిట్కుల్ లోని ఎన్ఎంఆర్ క్యాంప్ కార్యాలయంలో టీపీసీసీ పిలుపుమేరకు అసెంబ్లీలో బీసీ బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంపై హర్షం వ్యక్తం చేస్తూ రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ అగ్రనేతలు, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయన పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ... గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లోక్ సభ విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. ముఖ్యంగా జనాభా దామాషా ప్రకారం బీసీలకు రాజకీయంగా ఆర్థికంగా జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించిన ప్రజా ప్రభుత్వం బీసీ కులగణన నిర్వహించి బీసీ రిజర్వేషన్లు పెంచేలా అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింపజేయడం ద్వారా యావత్ బీసీ సమాజానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేలు చేకూర్చాలని కొనియాడారు. మరోవైపు ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని ఆ వర్గ ప్రజల ఆకాంక్షలను గౌరవించి ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసి 30 ఏండ్ల కలను సాకారం చేశారని కొనియాడారు. ఒకే రోజు రెండు చారిత్రాత్మక బిల్లులను అసెంబ్లీ లో ప్రవేశ పెట్టడంతో పాటు ఉభయ సభలలో వాటిని ఆమోదించడం ద్వారా తెలంగాణ అసెంబ్లీ నిర్ణయాలు యావత్ భారతావనికే ఆదర్శంగా నిలుస్తాయనడంలో అతిశయోక్తి లేదన్నారు. ప్రజల పక్షాన పనిచేస్తూ, ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని మరోసారి రుజువైందన్నారు. ఈ రెండు బిల్లులు ఆమోదంతో భారత రాజకీయలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెరగని ముద్ర వేశారన్నారు. ఈ రెండు బిల్లులు ఆమోదంలో సహకరించిన ప్రతి ఒక్కరికి యావత్ తెలంగాణ ప్రజానీకం రుణపడి ఉంటామని తెలిపారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై సీఎం రేవంత్ రెడ్డి కృషి చారిత్రాత్మక సురేష్ యాదవ్

**మిర్యాలగూడ 19 మార్చి,( న్యూస్ : 9 )** స్థానిక విద్య,ఉద్యోగ రంగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న కృషి చారిత్రాత్మక మని బీసీ విద్యార్థి సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు కొర్ర పిడత సురేష్ యాదవ్ పత్రిక ప్రతినిధులకు తెలియజేశారు. బుధవారం స్థానిక మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతిరావు పూలే బీసీ భవన్ సమావేశంలో మాట్లాడుతూ సోమవారం అసెంబ్లీలో బీసీలకు స్థానిక విద్య,ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన ముసాయిదా బిల్లులకు తెలంగాణ శాసన సభ ఆమోదానికి కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి తోపాటుగా అన్ని



రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధుల ఆమోదంతో పాటుగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు విడుదల చేసిన ఎన్నికల మ్యానిఫెస్టోలో ఏ అంశాలు ప్రస్తావించారో అవే అంశాలు కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ఒక్కొకటి గా వాటి అమలుకి కృషి చేస్తున్న తీరు ప్రశంసనీయమని భవిష్యత్తులో రేవంత్ రెడ్డి నాయకత్వములో తెలంగాణ నుండే గొప్ప సాంఘీక విప్లవం రాబోతుందని బడుగు, బలహీన వర్గాలకు అది ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటుగా బీసీ జేఏసీ వివిధ కుల సంఘాల నాయకులు,తదితరులు పాల్గొనడం జరిగింది

# మీ ఆపదలో మేముంటాం.







**ఆదిత్య ఫౌండేషన్ చైర్మన్ మేరావత్ శివ నాయక్ ఆధ్వర్యంలోపలు సేవా కార్యక్రమాలుసంప్రదించవలసిన వారు**

**మిర్యాలగూడ 19 మార్చి,( న్యూస్ :9 )** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ లో ఈ రోజు అద్వైత ఫౌండేషన్ చైర్మెన్ మేరావత్ శివ నాయక్ ఆధ్వర్యంలో నిరుపేదలకు, దామరచర్ల మండల కేంద్రంలోని పి హెచ్ సి పేషెంట్లకు,అనాధలకు మరియు వృద్ధులకు అద్వైత ఫౌండేషన్ తరుపున అలాగే మిర్యాలగూడ పట్టణంలోని రైల్వే స్టేషన్ వృద్ధులకు పండ్లు, పులిహోర ప్యాకెట్ల తోపాటుగా దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అలాగే మిర్యాలగూడ పట్టణంలోని రోడ్డుకు ఇరువైపుల ఉన్న వికలాంగులకు,వృద్ధులకు పులిహోర ప్యాకెట్లను,పలు విద్యార్థుల ప్రభుత్వ హాస్టల్ లో విద్యార్థులకు నోటు పుస్తకాలు, మిర్యాలగూడ ప్రభుత్వ ప్రాంతీయ హాస్పిటల్ కు అనారోగ్యంతో ఉన్న పేషంట్లకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని ఫౌండేషన్ అధ్యక్షుడు మెరవత్ శివ నాయక్ తెలియజేస్తూ అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లా డుతూ సమాజంలోని ప్రతి ఒక్కరు బాధ్యతా యుతమైన పౌరులగా సమాజంలో మానవ సేవే-మాదవ సేవ అనే నినాదంతో ముందుకు సాగాలని కోరుతూ మిర్యాలగూడ నియోజక వర్గంలోని సామాజిక నేతల సహాయ సాహసహ కారాలు తమ వంతుగా మాలాంటి స్వచ్ఛంద కార్యకర్తలతో పంచుకోవాలని తద్వారా ఇలాంటి నిరుపేదలకు పలు సేవలు అందుతాయని ఈ సందర్భంగా వారిని కొరారు.ఎప్పుడు ప్రజాసేవలో తనవంతుగా ఎటువంటి సహాయ సహకారాలు కావాలంటే ఎల్లప్పుడు ముందు కు వస్తానని నిరుపేదల అభ్యున్నతకై కృషి చేస్తానని అద్వైత ఫౌండేషన్ చైర్మెన్ మరియు అధ్యక్షుడుగా నా బాధ్యతలు నిర్వర్తిస్తానని తెలియజేయడం జరిగింది.ఈ ఫౌండేషన్ సేవ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆయన తోపా టుగా ఉపఅధ్యక్షుడు పర్వనబోయిన సతీష్, ప్రధాన కార్యదర్శి పాతులోతు సురేశ్ నాయక్, జాయింట్ సెక్రెటరీ దిలీప్, ఎక్జిక్యూటివ్ మెంబర్స్ లింగంపెల్లి జగదీష్, మీరవత్ బీకోజీ ,కుమార్,లింగంపేల్లి నాగరాజు, బంటు యశ్వంత్ తోపాటుగా తదితరులు పాల్గొన్నారు.మా సేవా సంస్థ తరపున సామాజిక సేవా కార్యక్రమాల సహాయం కొరకు సంప్రదించగలరని బాది ,తులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. మేరావత్ శివ నాయక్(అద్వైత ఫౌండేషన్ చైర్మెన్)

# కుటుంబ సమేతంగా వేములవాడ రాజన్న సేవలో బిజెపి ఎమ్మెల్సీ అంజిరెడ్డి

**వేములవాడ:** వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని బుధవారం బిజెపి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి గకుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు వేద పండితులు స్వస్తితో స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం తర్వాత అర్చకులు ఆశీర్వదించగా ఆలయ ఏఈఓ బ్రహ్మన్నగారి శ్రీనివాస్ లడ్డూ ప్రసాదం అందజేశారు.కోడె మొక్కులు తీర్చుకున్నారు. ఆయన వెంట బిజెపి సీనియర్ నేత ప్రతాప్ రామకృష్ణ తో పాటు బిజెపి వేములవాడ పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ తదితరులు ఉన్నారు



# రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్

**హైదరాబాద్ గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు ఈ బడ్జెట్ ఉపయోగపడుతుందివ్యవసాయ రంగంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందిప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యేఆది శ్రీనివాస్**



**వేములవాడ :** రాష్ట్ర ప్రజల ఆకాం క్షలకు అనుగుణంగా బడ్జెట్ ఉందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. బుధవారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన నేపథ్యంలో వారు మాట్లాడుతూ అనవసర హంగామా లేకుండా వాస్తవికతకు అద్దం పట్టేలా బడ్జెట్ను రూపొందించాలని పేర్కొన్నారు.. పేదలు రైతులు మహిళలు దళిత బడుగు బలహీన మైనార్టీ వర్గాలను సంతృప్తి పరిచేల బడ్జెట్ ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దార్శనికతకు అర్థం పట్టేలా బడ్జెట్ ఉందని తెలిపారు...తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 3,04,965 కొట్లని, రెవెన్యూ వ్యయం 2,26,982 కొట్లు, మూలధన వ్యయం 36,504 కోట్లుగా ఉందని తెలిపారు.. ఈ బడ్జెట్ తెలంగాణ భవిష్యత్తుకు మరింత గట్టి పునాదులు వేసేలా చర్యలు ఉంటాయని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడమే ధ్యేయంగా బడ్జెట్ ఉందన్నారు..వచ్చే పదేళ్ల కాలంలో తెలంగాణ ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నారని, తెలంగాణ రైజింగ్ 2050 ప్రణాళిక విజయవంతం అయ్యే దిశగా ఈ బడ్జెట్ అడుగులు వేసిందన్నారు...గత ఏడాదితో పోల్చితే తెలంగాణ వృద్ధి రేటు 10.01% శాతంగా నమోదు అయిందని ఇది దేశ అభివృద్ధి రేటు కంటే ఎక్కువని, తెలంగాణ తలసరి ఆదాయం 3,79,751 రూపాయలని దేశ తలసరి ఆదాయం కంటే 1.8 రేట్లు అధికంగా ఉందన్నారు..సేవారంగం 66.04 శాతం ఉండడం తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధికి నిదర్శనమని, వ్యవసాయ అనుబంధ రంగాలు 17.03 శాతం ఉంటూ దాదాపు 42.07 శాతం మంది ఉపాధి పొందుతున్నారన్నారు..ఆర్టీసీ ఉచిత ప్రయాణం వల్ల ఆడబిడ్డలకు 5005 కోట్ల లబ్ధి జరిగిందని ఇప్పటివరకు 149.63 కోట్ల మహిళలు ఉచిత ప్రయాణం చేశారని తద్వారా ఆర్టీసీ ఆక్యుపెన్సిరేషియో 94 శాతానికి పెరిగిందని పేర్కొన్నారు...500 రూపాయల గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నామని ఇందుకోసం ఇప్పటివరకు 433 కోట్లు ఖర్చు చేశామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను 50 లక్షల కుటుంబాలకు అందజేస్తూ దానికోసం 1775.15 కోట్లు విద్యుత్ సంస్థలకు ప్రభుత్వం చెల్లించిందన్నారు.. 22,500 కోట్ల వేగంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతోందని రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇల్లు నిర్మిస్తామని తెలిపారు..రాష్ట్రంలో 2 లక్షల వరకు రుణమాఫీ చేశామని తద్వారా 25.35 లక్షల మంది రైతులకు 20వేల 616 కోట్ల రుణమాఫీ జరిగిందని తెలిపారు.. రైతు భరోసా సహాయాన్ని ఎకరానికి 12 వేల కోట్లు పెంచి ఇందుకోసం 18 వేల కోట్ల బడ్జెట్ను కేటాయించామన్నారు... దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమిలేని రైతు కూలీలకు ఏడాదికి 12,000 చెల్లిస్తున్నాం అన్నారు..సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లించి ఇప్పటివరకు 1206 కోట్ల రూపాయలను రైతు ఖాతాల్లోకి మళ్లించడం జరిగిందని తెలిపారు..

# బీసీల 42 శాతం రిజర్వేషన్లను చిత్తశుద్ధితో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలి

**తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బిసి బిల్లును ఏకగ్రీవంగా ఆమోదపరిచినందుకు ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన బిసి జేఏసీ సంఘాలు.**




**మిర్యాలగూడ 19 మార్చి, ( న్యూస్ : 9 )** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతిరావు పూలే బీసీ భవనంలో బుధవారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిం చడం జరిగింది.ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం గురించి మీడియా ప్రతినిధులతో కోల సైదులు మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలకై తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ లో ఏకగ్రీవంగా ఆమోదం చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవా దాలు తెలియజేస్తూ ఆ ముసాయిదా బిల్లును పార్లమెంట్ చట్టసభల ఆమోదం కొరకు పంపడం జరిగిందని తెలియజేయడం జరిగింది.బీసీలు రిజర్వేషన్ పార్లమెంటు ఉభయ సభల్లో కూడా ఏకగ్రీవంగా ఆమోదం తెలపాలని అలాగే న్యాయ పరిధిలో ఎటువంటి అవరోధాల చిక్కులు లేకుండా బీసీల పట్ల చిత్త శుద్ధితో ఆ బిల్లును ఆమోదం తెలిపి అమలు చేయాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.బీసీల పట్ల రాజకీయాల పేరిట రిజర్వేషన్లను తప్పుదోవ పట్టిస్తే భవిష్యత్తులో బీసీలు బహుజన రాజ్యాధికారి కోసం పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు చేయవలసి ఉంటుందని ఈ సందర్భంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను తీవ్రంగా హెచ్చరించడం జరిగింది.బీసీల రిజర్వేషన్ అమలు కొరకై భవిష్యత్తులో కూడా అనేక ప్రజా సమావేశ వేదికలను నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కోల సైదులు,పెద్ది శ్రీను,దాసరాజు జయరాజు, సత్యనారాయణ,లింగంపల్లి చిరంజీవి,మహేష్ గౌడ్,గంధం సైదులు,ఈశ్వర చారి,చెమట ఎర్రయ్య,జానకి రాము,రామకృష్ణ రాజు,పోగుల సైదుల తో పాటుగా తదితర బిసి నాయకులు పాల్గొన్నారు.

# పర్పుల్ రంగు క్యాబేజీ.. దీన్ని ఎప్పుడైనా తిన్నారా.


క్యాబేజీని మనం తరచూ వండుకుని తింటుంటాం. క్యాబేజీ, కాలిఫ్లవర్ ఇవి ఒకే వర్గానికి చెందిన కూరగాయలు. థైరాయిడ్ సమస్య ఉన్నవారు వీటిని తినకూడదు. కానీ ఇతరులు ఎవరైనా సరే క్యాబేజీని నిరభ్యంతరంగా తినవచ్చు.కాంతివంతంగా మారి మెరుస్తుంది. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. పర్పుల్ కలర్ క్యాబేజీలో విటమిన్ కె అధికంగా ఉంటుంది. క్యాబేజీలో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. అయితే మనకు క్యాబేజీ పలు రకాల రంగుల్లో లభిస్తుంది. మనం ఎక్కువగా ఆకుపచ్చ రంగు క్యాబేజీని తింటుంటాం. కానీ పర్పుల్ రంగు క్యాబేజీ ఇంకా శ్రేష్టమైనదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పర్పుల్ రంగు క్యాబేజీని తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక పోషకాలు లభించడంతోపాటు ఆరోగ్యంగా ఉంటారని, వ్యాధులు దరి చేరకుండా ఉంటాయని చెబుతున్నారు.గాయాలు మానేందుకు..పర్పుల్ కలర్‌లో ఉండే క్యాబేజీలో అనేక విటమిన్లు ఉంటాయి. ఈ క్యాబేజీలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు చర్మాన్ని సంరక్షిస్తుంది. శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తికి విటమిన్ సి



సహాయ పడుతుంది. దీంతో చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. కాంతివంతంగా మారి మెరుస్తుంది. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. పర్పుల్ కలర్ క్యాబేజీలో విటమిన్ కె అధికంగా ఉంటుంది. ఇది ఎముకలకు బలాన్నిస్తుంది. అలాగే గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్త స్రావం అవకుండా సురక్షితంగా ఉండవచ్చు. పర్పుల్ రంగు క్యాబేజీలో పొటాషియం కూడా అధికంగానే ఉంటుంది. ఇది శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారు తరచూ ఈ క్యాబేజీని తింటుంటే బీపీని అ ద ు ఎ ు ల ో ఉంచుకోవచ్చు. క్యాల్షియం..పర్పుల్ కలర్ క్యాబేజీలో క్యాల్షియం కూడా అధికంగానే ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. విరిగిన ఎముకలు అతుక్కుంటున్న వారు ఈ క్యాబేజీని తింటే త్వరగా ఎముకలు అతుక్కుంటాయి. ఈ క్యాబేజీలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగానే ఉంటాయి. ముఖ్యంగా ఆంథోసయనిన్స్ ఉంటాయి. అందువల్లే ఈ క్యాబేజీ పర్పుల్ రంగులో ఉంటుంది. ఇవి యాంటీ ఇన్‌ఫ్లామేటరీ కారకాలుగా పనిచేస్తాయి. దీని వల్ల శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గుతాయి. ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. పర్పుల్ కలర్ క్యాబేజీని తింటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు బీపీని తగ్గించడంతోపాటు కొలెస్ట్రాల్ స్థాయిలను కూడా అదుపులో ఉంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యం మెరుగు పడి హార్ట్ ఎటాక్ రాకుండా ఉండవచ్చు.

# భూమిపైకి సునీతా విలియమ్స్.. స్పేస్‌ఎక్స్ డ్రాగన్ క్రూలో ఒక్కో సీటు స్పేస్‌ఎక్స్ ఎంత చార్జ్ చేసిందంటే..?

ఐఎస్ఎస్‌లో చిక్కుకుపోయిన నాసా వ్యోమగాములు సునీత విలియమ్స్, బారీ విల్మోర్ ఎట్టకేలకు భూమిపైకి తిరిగి వచ్చారు. స్పేస్‌ఎక్స్ డ్రాగన్ క్యాప్సూల్ మంగళవారం ఐదుగురు వ్యోమగాములను భూమికి తీసుకువచ్చింది. ఐఎస్ఎస్ నుంచి విడిపోయిన డ్రాగన్ క్యాప్సుల్ దాదాపు 17 గంటల పాటు ప్రయాణించి.. ఫ్లోరిడాలోని సముద్రంలో దిగింది. భారత సంతతి వ్యోమగామి సునీత విలియమ్స్ డ్రాగన్ క్రూ నుంచి బయటకు వచ్చిన సందర్భంలో ముఖంలో ఆనందం కనిపించింది. నాసా సిబ్బంది డ్రాగన్ క్రూలో నుంచి వ్యోమగాములను బయటకు తీసి పడవలో తీసుకెళ్లారు.సునీత విలియమ్స్, బారీ విల్మోర్ కేవలం ఎనిమిది రోజుల మిషన్ కోసం ఐఎస్ఎస్‌కు వెళ్లారు. కానీ బోయింగ్ స్టార్‌లైన్ స్పేస్‌షిప్‌లో సాంకేతిక సమస్యల నేపథ్యంలో ఇద్దరూ తొమ్మిది నెలలు ఐఎస్ఎస్‌లోనే




ఉండాల్సి వచ్చింది. అయితే, ఎలాన్ మస్క్ కంపెనీ స్పేస్ ఎక్స్ డ్రాగన్ క్యాపూల్ ధర ఎంత ? సునీత విలియమ్స్ తిరిగి తీసుకువచ్చింది. ఐఎస్ఎస్ నుంచి విడిపోయిన వచ్చిన డ్రాగన్ క్రూలో ఒక్క సీటుకు ఎంత చార్జి వసూలు చేసిందో తెలిస్తే ఆశ్చర్యపోతారు. స్పేస్‌ఎక్స్ డ్రాగన్ క్యాప్సూల్‌లో ఏడుగురు వ్యోమగాములు ప్రయాణించే సామర్థ్యం ఉంది. ఒక్కో సీటు ధర 55 మిలియన్ డాలర్లు. అంటే భారతీయ కరెన్సీలో అక్షరాలా రూ.476కోట్లు. దీన్ని బట్టి ఎలాన్ మస్క్ కంపెనీ ఎంత సంపాదిస్తుందో అర్థం చేసుకోవచ్చు. కానీ, ఈ ధరను కమర్షియల్ క్రూ ప్రోగ్రామ్ కింద స్పేస్‌ఎక్స్, నాసా మధ్య ఒప్పందం కుదుర్చుకుంది. నాసా 2014లో కమర్షియల్ క్రూ ప్రోగ్రామ్ కింద స్పేస్ ఎక్స్‌కు 2.6 బిలియన్ డాలర్లకు ఒప్పందం చేసుకుంది

# పల్నాడు ప్రాంతానికి 3 రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ ఓబిలు) లు మంజూరు

**నిర్మాణానికి ఆమోదం తెలుపుతూ గెజిట్ ను విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వంపల్నాట రైల్వే అభివృద్ధి కోసం కేంద్రం వద్ద ఎంపీ లావు కృషి అనిర్వచనీయం కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ కు, సీఎం చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు**



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**పల్నాడు ప్రాంతంలో ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా కేంద్ర ప్రభుత్వం మరో శుభవార్త తెలిపింది. ప్రమాదాలకు, ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం చూపే విధంగా, మూడుచోట్ల లెవెల్ క్రాసింగ్ గేట్లు వద్ద ఆర్ఓబి ( రైల్వే ఓవర్ బ్రిడ్జిలను) కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. వీటి నిర్మాణానికి సంబంధించి గెజిట్ ను రైల్వే శాఖ ఈరోజు విడుదల చేసింది. పల్నాడులో ప్రజా సౌకర్యార్థం ఎల్ సి గేట్లు వద్ద ఆర్ఓబీలు మంజూరు చేయాలని కోరుతూ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు చొరవతో, జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో ప్రతిపాదనను రైల్వే శాఖకు పంపించడం జరిగింది. ఈ అభ్యర్థన మేరకు ఈరోజు కేంద్ర ప్రభుత్వం మూడు ఆరోబీలను మంజూరు చేయటం జరిగింది. మంజూరు అయిన ఆర్ఓబీల వివరాలు :గుంటూరు – నడికుడి సెక్షన్ లో 1. సత్తెనపల్లి – అమరావతి రోడ్ లో పెదకూరపాడు యార్డు వద్ద. : 27 వద్ద. 2. వెన్నదేవి – కంకణాల పల్లి రోడ్లో. సత్తెనపల్లి – రెడ్డిగూడెం స్టేషన్ల మధ్య : 40 వద్ద.3.దాచేపల్లి – కేశానుపల్లి రోడ్లో. తుమ్మల చెరువు – నడికుడి స్టేషన్ల మధ్యలో ఉన్న : 81 వద్ద.లెవల్ క్రాసింగ్ గేట్ల వద్ద ఆర్ఓబీలు మంజూరయ్యాయి.పల్నాడువ్యాప్తంగా లెవల్ క్రాసింగ్ గేట్ల వద్ద జరిగే ప్రమాదాలు, నిరంతర ట్రాఫిక్ సమస్యల దృష్ట్యా వీటి స్థానంలో ఆర్ఓబీలు మంజూరు చేయడం కోసం ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు నిర్వచనీయమైనా కృషి చేస్తూ... వీలు కుదిరినప్పుడల్లా కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులను, జిఎం, డిఆర్ఎం లను కలుస్తూ.. సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఈ మూడు ఆర్ఓ బీలు మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.. కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, శ్రీకృష్ణదేవరాయలు ధన్యవాదాలు తెలిపారు.

# వద్దు బ్రో డ్రగ్స్

## సత్తెనపల్లి డి.ఎస్.పి ఎం హనుమంత రావుమహిళా రక్షణ కోసం శక్తి యాప్ నివినియోగించుకోండి





**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణం తాలూకా సెంటర్ లో పల్నాడు జిల్లా కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సత్తెనపల్లి డి.ఎస్.పి ఆధ్వర్యంలో డ్రగ్స్ వద్దు బ్రో . శక్తి యాప్ ఈ రెండు అంశాలపై కాలేజీ విద్యార్థులు నృత్య రూపంలో ప్రదర్శన చేసి అవగాహన కలిపించారు డి.ఎస్.పి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు విపత్తులను సమూలంగా నిర్మూలన చెయ్యాలి యువతి యువకులు వాటి భారి నుండి రక్షించాలని ఉద్దేశంతోనే ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. మహిళలపై దాడులు బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టే అందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన శక్తి యాప్ గురించి ఆయన అవగాహన కల్పించారు. నీకు ఎక్కడైనా మాదకద్రవ్యాలు అమ్మినట్టు కానీ కొంటున్నట్టుగానే తెలిస్తే వెంటనే హెల్ప్ లైన్ నెంబర్ 100. 19 72 కు సమాచారం అందించవలసిందిగా ఆయన విద్యుత్ చేశారు ఈ కార్యక్రమంలో. కాలేజీ విద్యార్థి విద్యార్థులు. సత్తెనపల్లి పట్టణ సిఐ.పి. బ్రహ్మయ్య. రూరల్ సిఐ. సుబ్బారావు. సత్తనపల్లి పట్టణ ఎస్సై సంధ్యారాణి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌లో పౌరుడి హక్కులు

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
పోలీస్ స్టేషన్‌కు వెళ్లినప్పుడు లేదా పోలీసులు మిమ్మల్ని సంప్రదించినప్పుడు ప్రతి పౌరుడికి కొన్ని ప్రాథమిక హక్కులు ఉంటాయి. వాటిలో కొన్ని ముఖ్యమైనవి ఇక్కడ ఉన్నాయి:మీరు ఎందుకు ప్రశ్నిస్తున్నారో తెలుసుకునే హక్కు: పోలీసులు మిమ్మల్ని ఎందుకు పిలిచారో లేదా ప్రశ్నిస్తున్నారో ఖచ్చితంగా తెలుసుకోవడానికి మీకు హక్కు ఉంది.మౌనంగా ఉండే హక్కు: మీరు చెప్పే ప్రతిదీ మిమ్మల్ని వ్యతిరేకంగా ఉపయోగించవచ్చని గుర్తుంచుకోండి.కాబట్టి, మీరు ఏమీ మాట్లాడకూడదని నిర్ణయించుకునే హక్కు మీకు ఉంది. అయితే, మీ పేరు మరియు చిరునామా వంటి ప్రాథమిక సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది.న్యాయవాదిని సంప్రదించే హక్కు: మిమ్మల్ని అరెస్టు చేసినట్లయితే లేదా తీవ్రమైన నేరం గురించి ప్రశ్నిస్తున్నట్లయితే, మీరు న్యాయవాదిని సంప్రదించడానికి మరియు అతని సలహా పొందడానికి హక్కు ఉంది. మీ స్వంత న్యాయవాదిని నియమించుకోలేకపోతే, మీకు ప్రభుత్వ న్యాయ సహాయం అందించబడుతుంది.అరెస్టు వారెంట్ చూడమని అడిగే హక్కు: మిమ్మల్ని అరెస్టు చేయడానికి పోలీసులు వస్తే, అరెస్టు వారెంట్ చూడమని అడిగే హక్కు మీకు ఉంది (కొన్ని నిర్దిష్ట పరిస్థితులలో వారెంట్ అవసరం లేదు). మర్యాదపూర్వకంగా చూడబడే హక్కు: పోలీసులు మిమ్మల్ని మర్యాదగా చూడాలి మరియు దుర్భాషలాడకూడదు లేదా హింసించకూడదు.వైద్య సహాయం పొందే హక్కు: మీకు గాయాలు ఉంటే లేదా అనారోగ్యంగా ఉంటే, వైద్య సహాయం పొందడానికి మీకు హక్కు ఉంది.కుటుంబ సభ్యులకు లేదా స్నేహితులకు తెలియజేసే హక్కు: మిమ్మల్ని అరెస్టు చేసినట్లయితే, మీ కుటుంబ సభ్యులకు లేదా స్నేహితులకు తెలియజేయమని పోలీసులను అడగడానికి మీకు హక్కు ఉంది.మహిళా పోలీసు అధికారి ఉండే హక్కు: మీరు మహిళ అయితే మరియు మిమ్మల్ని మహిళా పోలీసు అధికారి ప్రశ్నించాలని లేదా సోదా చేయాలని మీరు కోరుకుంటే, ఆ హక్కు మీకు ఉంటుంది (అన్ని సమయాల్లో అందుబాటులో ఉండకపోవచ్చు).ఫిర్యాదు చేసే హక్కు: పోలీసుల ప్రవర్తన మీకు సరిగా అనిపించకపోతే, మీరు ఉన్నతాధికారులకు లేదా సంబంధిత శాఖకు ఫిర్యాదు చేయవచ్చు.పోలీస్ స్టేషన్ మరియు కోర్టులో నిందితుల హక్కులు:నేరం చేసినట్లు ఆరోపించబడిన వ్యక్తికి పోలీస్ స్టేషన్ మరియు కోర్టులో అనేక హక్కులు ఉంటాయి. ఈ హక్కులు చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా మరియు న్యాయమైన విచారణ జరిగేలా చూడటానికి ఉద్దేశించబడ్డాయి. వాటిలో కొన్ని ముఖ్యమైనవి:పోలీస్ స్టేషన్‌లో నిందితుల హక్కులు (పైన పేర్కొన్న వాటితో పాటు): అరెస్టు కారణాలు తెలుసుకునే హక్కు: మిమ్మల్ని ఎందుకు అరెస్టు చేశారో స్పష్టంగా తెలుసుకోవడానికి మీకు హక్కు ఉంది. మెమో ఆఫ్ అరెస్ట్ పొందే హక్కు: అరెస్టు చేసినప్పుడు, అరెస్టు చేసిన అధికారి సంతకం మరియు తేదీతో కూడిన మెమోను పొందడానికి మీకు హక్కు ఉంది. ఇందులో మీ బంధువు లేదా స్నేహితుడు ఒకరు సాక్షిగా ఉండాలి.
24 గంటల్లో మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచే హక్కు: అరెస్టు చేసిన తర్వాత 24 గంటల్లో (ప్రయాణ సమయం మినహాయించి) మిమ్మల్ని సమీపంలోని మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచాలి. న్యాయవాదిని సంప్రదించే మరియు హాజరుపరచుకునే హక్కు: విచారణ సమయంలో మీ తరపున వాదించడానికి మీకు న్యాయవాదిని నియమించుకునే హక్కు ఉంది. మీరు ఆర్థికంగా బలహీనులైతే, మీకు ప్రభుత్వ న్యాయ సహాయం అందించబడుతుంది.వైద్య పరీక్ష చేయించుకునే హక్కు: అరెస్టు చేసిన సమయంలో లేదా తర్వాత మీకు ఏదైనా గాయాలు ఉంటే, వైద్య పరీక్ష చేయించుకునే హక్కు మీకు ఉంది. హింస లేదా బలవంతం లేకుండా ప్రశ్నించబడే హక్కు: పోలీసులు మిమ్మల్ని హింసించకూడదు లేదా బలవంతంగా సమాచారం రాబట్టకూడదు. కోర్టులో నిందితుల హక్కులు:న్యాయమైన మరియు బహిరంగ విచారణ హక్కు: మీ కేసును నిష్పక్షపాతంగా మరియు బహిరంగంగా విచారించే హక్కు మీకు ఉంది (కొన్ని ప్రత్యేక పరిస్థితులలో రహస్య విచారణ జరగవచ్చు).ఆరోపణల గురించి తెలుసుకునే హక్కు: మీపై మోపబడిన నేరం ఏమిటో స్పష్టంగా మరియు వివరంగా తెలుసుకోవడానికి మీకు హక్కు ఉంది.సాక్షులను ప్రశ్నించే హక్కు: మీపై సాక్ష్యం చెప్పే వారిని మీరు లేదా మీ న్యాయవాది క్రాస్-ఎగ్జామిన్ చేసే హక్కు ఉంది. మీ తరపున సాక్ష్యం చెప్పే హక్కు: మీ నిర్దోషిత్వాన్ని నిరూపించడానికి మీ స్వంత సాక్షులను కోర్టులో హాజరుపరచడానికి మీకు హక్కు ఉంది. సాక్ష్యాలను పరిశీలించే హక్కు: మీ కేసులో పోలీసులు లేదా ప్రాసిక్యూషన్ సమర్పించిన సాక్ష్యాలను పరిశీలించడానికి మీకు హక్కు ఉంది. స్వీయ-నేరారోపణకు వ్యతిరేకంగా హక్కు: మిమ్మల్ని మీరు నేరారోపణ చేసుకునేలా బలవంతం చేయకూడదు.అప్పీల్ చేసుకునే హక్కు: దిగువ కోర్టు తీర్పు మీకు సంతృప్తికరంగా లేకపోతే, మీరు ఉన్నత న్యాయస్థానానికి అప్పీల్ చేసుకోవచ్చు.ఉచిత న్యాయ సహాయం పొందే హక్కు: మీరు ఆర్థికంగా బలహీనులైతే మరియు న్యాయవాదిని నియమించుకోలేకపోతే, మీకు కోర్టు ద్వారా ఉచిత న్యాయ సహాయం అందించబడుతుంది.ఈ హక్కుల గురించి తెలుసుకోవడం మరియు అవసరమైనప్పుడు వాటిని ఉపయోగించడం ప్రతి పౌరుడికి మరియు నిందితుడికి చాలా ముఖ్యం.మీకు ఏదైనా సందేహం ఉంటే, న్యాయవాదిని సంప్రదించడం ఉత్తమం.

# 22న తపాలా కార్యాలయ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**మార్చి 22తేదీన సత్తెనపల్లి ప్రధాన తపాలా కార్యాలయ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ జరుగుతుందని నరసరావుపేట డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ పి వెంకటస్వామి తెలిపారు. సత్తెనపల్లి తపాల కార్యాలయంలో మంగళవారం సూపరింటెండెంట్ విలేకరులతో మాట్లాడుతూ సత్తెనపల్లి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న పోస్టల్ శాఖ కు చెందిన 48 సెంట్ల స్థలంలో .2కోట్ల 60లక్షల తో తపాలా కార్యాలయ నూతన భవనం నిర్మిస్తున్నట్లు వివరించారు. 22వతేదీ శనివారం మధ్యాహ్నం 12గంటలకు భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తారని చెప్పారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు, సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ విజయవాడ రీజియన్ పోస్ట్ మాస్టర్ జనరల్ డి యస్ వి ఆర్ మూర్తి లు పాల్గొంటారని పేర్కొన్నారు. స్థలాన్ని పరిశీలించిన పోస్ట్ మాస్టర్ జనరల్,నూతన భవన నిర్మాణ స్థలాన్ని పోస్ట్ మాస్టర్ జనరల్ డి యస్ వి ఆర్ మూర్తి, నరసరావుపేట పోస్టల్ సూపరింటెండెంట్ పి.వెంకటస్వామి లు పరిశీలించారు. శిలా ఫలకం ఏర్పాట్లను పర్యవేక్షించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ మాస్టర్ కె.వెంకటేశ్వర్లు, ఐపిఓ లు ,పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 50 క్వింటాళ్ల మిర్చి మండే దగ్ధం... రూ.6 లక్షలు ఆస్తి నష్టం



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
పల్నాడు జిల్లా కారంపూడి మండలం, లక్ష్మీపురం గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం అర్ధరాత్రి మిర్చి మండేకు నిప్పంటించారు. బాధిత రైతు వజ్రాల సురేష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. లక్ష్మీపురం గ్రామంలో ఐదు ఎకరాలు కౌలుకు తీసుకొని.. మిర్చి పంట వేసి రెండవ కోత పూర్తి చేసి మార్కెట్ కు తరలించేందుకు 50 క్వింటాళ్ల ఎండు మిర్చిని కల్లంలో నిల్వ చేశాడు. దీంతో అర్ధరాత్రి దుండగులు మిర్చి మండేను తగలబెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం, రాజేంద్రనగరం నుండి బతుకు తెరువు కోసం.. గత 20 సంవత్సరాల క్రితం.. సొంత గ్రామాన్ని వదిలిపెట్టి.. లక్ష్మీపురం వచ్చి .. కౌలు పొలం వేసుకుంటూ కుటుంబ జీవన సాగిస్తుంటాము. ఎప్పటి లాగానే.. మిర్చి పంట వేసుకుంటూ జీవనం సాగిస్తుండే వాళ్ళము.. ఈ ఏడాది కూడా నే.. యధావిధిగా 5 ఎకరాలు మిర్చి పంటను సాగు చేశాను.. ఇక రేపు మిర్చి అమ్మకానికి గుంటూరు తీసుకెళ్దామని సమయంలోనే.. దుండగులు మిర్చి మండేను తగలబెట్టారు. రూ. ఆరు లక్షలు వరకు అస్తి నష్టం జరిగిందని తెలిపారు. ప్రతి రోజు పని చేసుకుంటే గడవని పరిస్థితిలో.. ఇప్పుడు ఎలా అప్పు తీర్చాలో అర్ధం కాని.. పరిస్థితుల్లో ఉండిపోయామని కుటుంబ సభ్యులు తెలిపారు. మాకు ప్రభుత్వం న్యాయం చేయకపోతే ఇక చావు మాకు శరణ్యం అంటూ బాధితులు తెలిపారు.

# టీడీపీ సభ్యత్వ ఐడి కార్డులు పంపిణీ: చేసిన టౌన్ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఐడి కార్డులను కారంపూడి టౌన్ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ నేతృత్వంలో బుధవారం వారి వీధిలో కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కటికల బాలకృష్ణ మాట్లాడుతూ గతంలో టీడీపీ కార్యకర్తకు రెండు లక్షల ఉండే భీమా ఇప్పుడు 5 లక్షలకు వర్తిస్తుందన్నారు. సాధారణంగా మరణిస్తే.. రెండు లక్షల వరకు బీమా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టారని తెలిపారు. ఈ ప్రభుత్వంలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలుగా సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. పట్టణంలో టీడీపీ సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్దకు వచ్చి తీసుకోవాల్సిందిగా కటికల బాలకృష్ణ కోరారు.

# శాశ్వత స్మశానం కు స్థలం కేటాయింపు :- సర్పంచ్ పుష్పలత- శివరామ్, పంగులూరి. పుల్లయ్య



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు గంగానపల్లి పుష్పలత, – శివరామ్ , టిడిపి నేత పంగులూరి పుల్లయ్య ఆధ్వర్యంలో టిడిపి నేతలు, పంచాయతీ సెక్రెటరీ చేతుల మీదుగా పలు కులాలకు బుధవారం సాయంత్రం స్థలమును కేటాయించారు. కారంపూడి మండలం, ఒప్పిచర్ల గ్రామంలో ఎన్నో ఏళ్ల నుండి పలు కులాలకు శాశ్వత స్మశానం కి స్థలం లేక అంత్యక్రియలు చేసేందుకు ఎంతోమంది ఇబ్బంది పడ్డ రోజులు ఎన్నో ఉన్నాయి. శాశ్వత స్మశాన స్థలం కోసం 30 సెంట్లు భూమిని పలు కులాల సమక్షంలో పంచాయతీ కార్యాలయంలో తీర్మానం చేశారు. ఎరుకల కులానికి వారికి 10 సెంట్లు , బుడబుక్కల కులానికి కి చెందిన వారికి 8 సెంట్లు, మాల కులాని వారికి 8 సెంట్లు, కుమ్మరి కులాలకు చెందిన వారికి 2 సెంట్లు, కంసాలి వారికి 2 సెంట్లు స్థలమును అంత్యక్రియలకు వాడుకునేందుకు స్థలాన్ని కేటాయించారు. దీంతో పలు కులాల వారు శాశ్వత స్మశానం కు స్థలం కేటాయింపుకు సహకరించిన మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# బిల్ గేట్స్ తో సమావేశం అద్భుతం: సిఎం చంద్రబాబు



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిలేట్స్ తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. ఢిల్లీలో సుమారు 40 నిమిషాల పాటు వీరిద్దరు సమావేశం అయ్యారు. భేటీ అనంతరం బిలేట్స్ తో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను సీఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.
"బిల్ గేట్స్ తో అద్భుతమైన సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో గేట్స్ ఫౌండేషన్ సహకారంపై కీలక చర్చలు జరిపాం. ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, ఉపాధి కల్పన వంటి కీలక రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రిడిక్టివ్ అనలిటిక్స్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాల వినియోగంపై చర్చించాం. స్వర్ణ ఆంధ్రప్రదేశ్-2047 దార్శనికతను సాకారం చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది. గేట్స్ ఫౌండేషన్ తో ఈ భాగస్వామ్యం మన ప్రజలను శక్తివంతం చేయడంతో పాటు ఈ లక్ష్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుందని నేను విశ్వసిస్తున్నాను" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పురోగతికి బిల్ గేట్స్ తన సమయం, మద్దతు ఇచ్చినందుకు చంద్రబాబు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# నరసరావుపేట ఆర్టీసీ బస్టాండ్ వద్ద లాడ్జిలో ఉరేసుకుని ఆత్మహత్య

## పాల్పడిన బండ్ల హనుమంతరావు 30 సం యువకుడు



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**మృతుడు హనుమంతరావు స్వగ్రామం బాపట్ల జిల్లా బల్లికురవ మండలం గుడిపాడు.భర్త మృతి చెందిన విషయం తెలిసి ఇంట్లో భార్య ఆత్మహత్యయత్నం ...నరసరావుపేట ప్రయివేటు ఆసుపత్రికి తరలింపు.భార్య స్వగ్రామం నరసరావుపేట మండలం పమిడిమర్రు.ఇటీవల సాఫ్ట్వేర్ ఉద్యోగం మానేసిన బండ్ల హనుమంతరావు.పెళ్ళైన నాలుగు నెలలకే హనుమంతరావు ఆత్మహత్యకు పాల్పడటంతో ఇరు కుటుంబాలలో విషాదఛాయలు.ఘటనపై వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్న పోలీసులు.భార్య స్వగ్రామం నరసరావుపేట మండలం పమిడిమర్రుకసు నమోదు చేసిన నరసరావుపేట వన్ టౌన్ పోలీసులు.

## షేక్ ఫాతిమా బేగం గారికి

# నివాళులర్పించిన డాక్టర్ గజ్జల



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** నకరికల్లు మండలం కుంకలగుంట గ్రామపంచాయతీ పాపిశెట్టిపాలెం గ్రామంలో ఇటీవల అంగన్వాడీ టీచర్ షేక్ ఫాతిమా బేగం పరమపదించారు. ఈరోజు ఫాతిమా బేగం గారి దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భవనం రాఘవరెడ్డి వైస్ ఎంపీపీ షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఏపీలో మన మిత్ర డెడ్ లైన్ పెట్టిన నారా లోకేష్



**అమరావతి :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. పరిపాలనలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టింది. వాట్సప్ గవర్నెన్స్‌ను ప్రవేశపెట్టింది. దీన్ని విజయవంతంగా అమలు చేస్తోంది.వివిధ రకాల సేవలు, సర్టిఫికెట్ల కోసం సంబంధిత కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన శ్రమ ఇక తప్పినట్టయింది. అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పాలనాపరమైన సంస్కరణలకు చంద్రబాబు- పవన్ కల్యాణ్ సర్కార్ తెర తీసింది. ఈ క్రమంలో జనవరి 18వ తేదీన వాట్సప్ గవర్నెన్స్‌ను ప్రారంభించింది.దీన్ని మరింత విస్తరించాలని చంద్రబాబు నిర్ణయించారు. ప్రస్తుతం వాట్సప్ ద్వారా 161 రకాల సేవలు అందుబాటులో ఉంటోన్నాయి. వీటిని 500లకు పెంచాలంటూ ఆయన అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. అన్ని మంత్రిత్వ శాఖల కార్యదర్శులు, విభాగాధిపతులతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ మేరకు వారికి సూచనలు ఇచ్చారు.కొత్త రేషన్ కార్డులను కూడా వాట్సప్ ద్వారానే జారీ చేస్తామంటూ గతంలో ఐటీ శాఖ మంత్ర నారా లోకేష్ వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ మేరకు అధికారులకు సూచనలు సైతం అప్పట్లోనే జారీ చేశారాయన. క్యూఆర్ కోడ్ ద్వారా డిజిటల్ రేషన్ కార్డులు ఇస్తామంటూ ప్రకటించారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను 45 రోజుల్లోనే ఈ కసరత్తు పూర్తి చేస్తామనీ అన్నారు.కొత్త రేషన్ కార్డుల జారీపై అటు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సైతం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో స్పష్టతనిచ్చారు. క్యూఆర్ కోడ్‌తో కూడిన రేషన్ కార్డులను త్వరలోనే ఇవ్వబోతోన్నామని అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇకేవైసీ నిబంధనలను పూర్తి చేస్తామని చెప్పారు.దీనిపై తాజాగా మంత్రి నారా లోకేష్ డెడ్ లైన్ పెట్టారు. ఈ ఏడాది జూన్ 30 నాటికి 500 రకాల సేవలను ఖచ్చితంగా అమలు చేస్తామని అసెంబ్లీలో వెల్లడించారు. మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ప్లాట్‌ఫామ్ ద్వారా ఆయా ప్రభుత్వ సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామని స్పష్టం చేశారు.

వచ్చే 100 రోజుల్లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, వాయిస్-అనేబుల్డ్ సేవలను ప్రారంభిస్తామని నారా లోకేష్ అన్నారు. తదుపరి అసెంబ్లీ సమావేశాల నాటికి దీనికి అవసరమైన సవరణలను చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ సేవలన్నింటినీ కూడా మరింత సులభంగా ప్రజలకు అందే ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.ప్రైవేట్ తరహాలోనే పాలన కూడా అందుబాటులో ఉండాలని నారా లోకేష్ అభిప్రాయపడ్డారు. సినిమా టికెట్లను బుక్ చేసుకోవడం లేదా ఆన్ లైన్ ఫుడ్ ఆర్డర్- డెలివరీ తరహాలో ఎందుకు సులభతరం కాకూడదని ప్రజలు కోరుకుంటోన్నారని చెప్పారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అదే తరహాలో ప్రభుత్వ సేవలను ప్రజలకు అందుబాటులో తీసుకొస్తామని అన్నారు.

## మోదీని మళ్లీ ప్రశంసించిన కాంగ్రెస్ సీనియర్ నేత

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ మరోసారి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై భారత్ వైఖరిని మొదట్లో తాను విమర్శించానని, అయితే మూడేళ్ల తర్వాత భారత్ వైఖరి చెల్లుబాటు అయిందని అన్నారు. భారత వైఖరిని విమర్శించి తాను ఒక మూరు?డిలా మిగిలానని అన్నారు. ప్రపంచానికి శాంతి అనేది చాలా కీలకమని, యుద్ధరంగంలో శాంతి సాధ్యం కాదని నరేంద్ర మోదీ అనేవారని, చాలా తక్కువ దేశాలకు సాధ్యమయ్యే శాశ్వత శాంతిని తీసుకువచ్చే స్థితిలో ప్రస్తుతం మన దేశం ఉందని అన్నారు."రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి ప్రపంచానికి చాలా కీలకం. కదనరంగంలో శాంతి దొరకదని మన ప్రధాని చెప్పారు. శాంతి కోసం సంప్రందింపులు జరగాలన్నారు. ఇందుకు అవసరమైన ప్రక్రియ ఇప్పటికే మొదలైంది" అని శశిథరూర్ అన్నారు. కాల్పుల విరమణ గురించి మాత్రమే వాళ్లు మాట్లాడతారా, శాంతి ఒప్పందం కుదుర్చుకునే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయా అనేది తెలియదని, ఏమి జరుగుతుందో వేచిచూడాలని అన్నారు. ముందస్తు ఊహాగానాలు సరికాదన్నారు.రైసీనా డైలాగ్‌లో ప్యానల్ డిస్కషన్‌పై థరూర్ మాట్లాడుతూ,



2022లో ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య ప్రారంభించినప్పుడు భారత్ దానిని ఖండించాలని తాను చెప్పానని అన్నారు. అప్పటి తన వాదనకు యూఎస్ చార్టర్‌లోని ఆదర్శాలే కారణమని అన్నారు. అంతర్జాతీయ వివిదాల పరిష్కరాన్ని బలాన్ని ప్రయోగించడాన్ని వ్యతిరేకించిన చరిత్ర భారత్‌కు ఉందని గుర్తుచేశారు. అంతర్జాతీయ సరిహద్దులు, సార్వభౌమాధికాన్ని ఎవరైనా ఉల్లంఘిస్తే భారత్ ఖండిచాల్సిందేనని, అయితే ఆరోజు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభించినప్పుడు భారత్ ఒక స్టండ్ తీసుకోలేదని తాను విమర్శించానని, అయితే మూడేళ్ల తర్వాత తాను మూరు?డిలా మిగిలానని చెప్పారు. భారత్ వైఖరి చెల్లుబాటు అయిందని, రెండు వారాల వ్యవధిలోనే ఉక్రెయిన్, రష్యా అధ్యక్షులను మోదీ ఆలింగనం చేసుకోవడం, రెండుచోట్లా ఆమోదం పొందడం మనం చూశామని అన్నారు. చాలా తక్కువ దేశాలకు మాత్రమే సాధ్యమయ్యే శాశ్వత శాంతి తీసుకొచ్చే స్థితిలో ప్రస్తుతం మన దేశం ఉందని చెప్పారు.థరూర్ వ్యాఖ్యలను స్వాగతించిన బీజేపీరష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై భారత్ వైఖరిని, తీసుకుంటున్న చొరవను శశిథరూర్ ప్రసంగించడాన్ని బీజేపీ నేతలు రవి శంకర్ ప్రసాద్, సంబిత్ పాత్ర స్వాగతించారు. శశిథరూర్ తరహాలోనే రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై భారత్ వైఖరికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నిలవాలని కోరారు.

శశిథరూర్‌కు దౌత్యం గురించి తెలుసునని, ఆయన చాలాకాలం యూఎన్‌లో పనిచేసారని బీజేపీ నేత సంబిత్ పాత్ర అన్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో మోదీ అనుసరించిన విధానాన్ని శశిథరూర్ ప్రశంసించారని చెప్పారు. పదేపదే మోదీని, దేశాన్ని విమర్శించే కాంగ్రెస్ ఇతర నేతల కూడా ఆయన చూసి నేర్చుకోవాలని అన్నారు

## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

**న్యూఢిల్లీ, మార్చి 19:** యూపీఐ లావాదేవీలు రూ. 210 లక్షల కోట్లకు చేరుకున్నాయని కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. రూ. 2 వేలు కంటే తక్కువ విలువ కలిగిన లావాదేవీలకు ఎలాంటి ఛార్జీ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే ప్రస్తుత యూపీఐ విధానంలో కస్టమర్ బ్యాంక్, ఫిన్‌టెక్ సంస్థ, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్, యాప్ సంస్థ ద్వారా 4 అంచెల్లో లావాదేవీలు జరుగుతున్నాయని వివరించారు. తద్వారా లావాదేవీల్లో చార్జీలను భరించాల్సి వస్తోందని పేర్కొన్నారు. రూ.1,500 కోట్లు ఇన్సెంటివ్ రూపంలో చిన్న లావాదేవీలకు చార్జి లేకుండా చేస్తున్నామన్నారు. బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీ



అధ్యక్షతన కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ సమావేశం ముగిసిన అనంతరం ఈ కేబినెట్‌లో తీసుకున్న పలు నిర్ణయాలను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ విలేకర్ల సమావేశంలో వివరించారు.అలాగే ఈశాన్య రాష్ట్రమైన అసోంలోని నామ్‌రూప్ వద్ద రూ.10, 601 కోట్లతో అమ్మోనియా ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే బ్రహ్మపుత్రా వ్యాలీ ఫెర్టిలైజర్ ప్లాంట్‌లో అమ్మోనియా - యూరియా ఉత్పత్తి చేపడతామన్నారు.

మరోవైపు మహారాష్ట్రలో రూ.4,500. 62 కోట్లతో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మించాలని ఈ కేబినెట్ భేటీలో నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇది (పగోటే) నుంచి చౌక్ వరకు బీఓటీ పద్ధతిలో నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు.

ఇక ఈ రహదారి సరకు రవాణాలో ఎంతో ప్రయోజనకార ప్రాజెక్టుగా మారనుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

# ఊహించిందే జరిగింది.. వైసీపీ వదిలేసింది.

**పల్నాడు జిల్లా :** ఏపీలో ప్రతిపక్ష వైసీపీకి నేతలు వరుసగా బై బై చెప్పేస్తున్నారు. ఒకరు తర్వాత ఒకరుగా అధికార కూటమికి దగ్గరవుతున్నారు. మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులే కాకుండా ఎమ్మెల్సీ, ఎంపీ పదవుల్లో ఉన్నవారు సైతం వైసీపీకి రాజీనామా చేస్తుండటం చర్చనీయాంశమవుతోంది. తాజాగా పల్నాడు జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పార్టీకి తన పదవికి రాజీనామా చేశారు. ఆయన పార్టీ వీడతారంటూ చాలా కాలంగా ప్రచారం జరుగుతున్నా, సర్దిచెప్పి పార్టీలో కొనసాగేలా చేయడంలో వైసీపీ విఫలమైనట్లు భావిస్తున్నారు. నాయకులు పోతే పోనీ అన్నట్లు అధిష్టానం వైఖరి ఉండటంతోనే ఎక్కువ మంది సేఫ్ జోన్ చూసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది.

వైసీపీ అధికారం కోల్పోయిన తర్వాత చాలా మంది నేతలు పార్టీని వీడారు. ప్రధానంగా గత ప్రభుత్వంలో మంత్రి పదవులు నిర్వహించిన వారితోపాటు సమాన హోదా అనుభవించిన వారు సైతం పార్టీకి రాం రాం చెప్పేశారు. ఆళ్ల నాని, బాలినేని శ్రీనివాసరెడ్డి, సామినేని ఉదయభాను, కిలారి రోశయ్య ఇలా పార్టీలో క్రియాశీలంగా పనిచేసిన వారే రాజీనామా చేసి వెళ్లిపోయారు. ఇక రాజ్యసభ సభ్యులుగా ఉన్న విజయసాయిరెడ్డి,



క్రిష్ణయ్య, మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు సైతం పార్టీకి గుడ్ బై చెప్పిన విషయం తెలిసిందే. అదేవిధంగా ఎమ్మెల్సీలుగా పనిచేసిన బల్లి కల్యాణ్ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, పోతుల సునీత కూడా తమ పదవులను వదులుకున్నారు. ఇప్పుడు ఈ లిస్టులో మర్రి రాజశేఖర్ చేరారు. 2004లో స్వతంత్ర అభ్యర్థిగా చిలకలూరిపేట నుంచి గెలిచిన మర్రి రాజశేఖర్ ఆ తర్వాత కాంగ్రెస్ లో చేరారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ప్రధాన అనుచరుడిగా మారారు. ఆ క్రమంలోనే వైసీపీ అధినేత జగన్ కు దగ్గరై ఆ పార్టీ ఆవిర్భావం నుంచి కొనసాగుతున్నారు. 2014లో చిలకలూరిపేట నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన రాజశేఖర్ ఓటమి చెందారు. 2019లో మళ్లీ పోటీ చేయాలని భావించినా, అప్పుడు టీడీపీ నుంచి వచ్చిన విడదల రజినికి వైసీపీ అవకాశం ఇచ్చింది. ఆ తర్వాత రాజశేఖర్ కు ఎమ్మెల్సీగా ఎంపిక చేసింది. అయితే 2024లో మళ్లీ ఆయన ఎమ్మెల్యేగా పోటీ చేయాలని భావించారు. ఆ సమయంలో సిట్టింగు ఎమ్మెల్యేకు టికెట్ ఇవ్వకపోయినా, రాజశేఖర్ కు కూడా వైసీపీ చాన్స్ ఇవ్వలేదు. ఆ ఎన్నికల్లో వైసీపీ ఓటమి తర్వాత మళ్లీ విడదల రజినిని తీసుకువచ్చి

చిలకలూరిపేట ఇన్చార్జిగా నియమించడంపై రాజశేఖర్ అసంతృప్తికి లోనయ్యారు. అప్పటి నుంచి ఆయన పార్టీ మారతారని ఊహాగానాలు వినిపిస్తున్నా, వైసీపీ అధిష్టానం పట్టించుకోలేదని చెబుతున్నారు. దీంతో తన దారి తాను చూసుకోవడమే బెటర్ అనుకున్న రాజశేఖర్ టీడీపీతో సంప్రది ంపులు జరిపినట్లు చెబుతున్నారు. ఆయన చేరికకు టీడీపీ కూడా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆయన వైసీపీ నుంచి తప్పుకున్నారు.

# త్వరలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు..



**హైదరాబాద్ :** ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. సాధారణం కంటే అదనంగా నాలుగు నుంచి ఐదు డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. 10 దాటితే ప్రజలు బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్న పరిస్థితులు ఉన్నాయి. ఉదయం 10 తర్వాత నుండి సాయంత్రం 3 గంటల వరకు రోడ్లు ఇప్పుడే నిర్మానుష్యంగా దర్శనం ఇస్తున్నాయి . ఇక ఇదే సమయంలో ఎండలు మండుతున్న వేళ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కొంత ఉపశమనం కలిగించే విషయాన్ని వెల్లడించారు.త్వరలో వర్షాలువాతావరణశాఖ అధికారులు తెలంగాణ రాష్ట్రంలో మరో మూడు రోజుల్లో రాష్ట్రంలో పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మార్చి 22వ తేదీ నుండి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించారు. ముఖ్యంగా హైదరాబాద్లో మార్చి 22వ తేదీ నుంచి మూడురోజుల పాటు వాతావరణం భిన్నంగా ఉంటుందని, ఇక తెలంగాణలోని పలు ప్రాంతాలలో ఉరుములు, మెరుపులు, వడగండ్ల వానలతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు.ఇక మార్చి 22వ తేదీన సెంట్రల్ నార్త్ తెలంగాణలో ప్రారంభమై, మార్చి 23వ తేదీ, 24వ తేదీన దక్షిణ తూర్పు తెలంగాణ వరకు విస్తరించే అవకాశం ఉందని తెలిపారు. తూర్పు తెలంగాణలో తీవ్రమైన తుఫాన్లు సంభవించే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు.ఈ జిల్లాలలో ఈదురుగాలులతో కూడిన తుఫాన్లుమార్చి 22వ తేదీ మరియు మార్చి 23వ తేదీన తెలంగాణ రాష్ట్రంలోని ములుగు, మహబూబాబాద్, పెద్దపల్లి, మంచిర్యాల, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, గద్వాల్ లలో ఈదురు గాలులతో కూడిన తుఫానుకు అవకాశం ఉందని వెల్లడించారు. ఇక హైదరాబాద్ నగరం తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాలలో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఈ జిల్లాలలో వడగండ్ల వాననిర్మల్, ఆసిఫాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, హనుమకొండ, సిద్దిపేట, కరీంనగర్, వరంగల్, జనగామ, యాదాద్రి, సూర్యపేట, రంగారెడ్డి, మేడ్చల్, నల్గొండ, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాలలో వడగండ్ల వానలు బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం అధికారులు హెచ్చరిస్తున్నారు.

# ఇంటికే భద్రాద్రి రామయ్య కళ్యాణ తలంబ్రాలు

**భద్రాచలం:** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి కల్యాణం ప్రతీ ఏటా వైభవంగా నిర్వహిస్తారు. పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలి వస్తారు. ఈ సారి భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉంది. దీంతో, ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. కల్యాణ తలంబ్రాల తయారీకి శ్రీకారం చుట్టారు. కల్యాణం - మహా పట్టాభిషేకం ఉత్సవాలను ఆన్ లైన్ టికెట్లు అందుబాటులోకి తీసుకొ చ్చారు. ఇదే సమయంలో ఇంటి వద్దకే భద్రాద్రి రామయ్య కళ్యాణ తలంబ్రాలు పొందే వెసులు బాటు కల్పించారు. ఈ మేరకు తాజాగా నిర్ణయం తీసుకున్నారు.కళ్యాణ వేడకభద్రాచలంలో సీతారాముల కళ్యాణ వేడుకను కనులారా వీక్షించేందుకు ప్రతీ ఏటా పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తూ ఉంటారు. కల్యాణ తలంబ్రాలకు విశిష్టత ఉంది. ఈ సారి భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి దేవస్థానంలో ఏప్రిల్ 6, 7 తేదీల్లో జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణం, మహా పట్టాభిషేకం ఉత్సవాలకు ఆన్‌లైన్‌లో టికెట్లు అందుబాటులో ఉంచారు. స్వామి వారి కల్యా ణ తలంబ్రాల తయారీకి శ్రీకారం చుట్టనున్నారు. ఈ ఏడాది 300 క్వింటాళ్లకు పైగా తలంబ్రాలు



సిద్ధం చేసి భక్తులకు అందజేయాలనే లక్ష్యలతో దేవస్థానం అధికారులు చేశారు. ఇందులో భాగం గా 25 క్వింటాళ్ల తలంబ్రాలను ముత్తైదువుల సమక్షంలో భక్తులతో కలిసి తయారు చేస్తున్నారు.ఈ నెల 30న శ్రీరామ నవమి కల్యాణ బ్రహ్మోత్సవాలు భద్రాచలంలో ప్రారంభం కానున్నాయి. కాగా, ఏప్రిల్ 2న ధ్వజపట లేఖనం, 3న గరుడాధివాసం, 4న అగ్నిప్రతిష్ఠ, 5న ఎదుర్కోలు, 6న కల్యాణం, 7న పట్టాభిషేకం, 8న సదస్యం, 12న చక్రతీర్థం ఉత్సవాలు జరుపుతారు. ఇక, మే 22న హనుమజ్జయంతి జరగనుంది. భద్రాచలం స్వయంగా వెళ్లలేని భక్తులకు స్వామి వారి కల్యాణ తలంబ్రాలు అందించేందుకు తెలంగాణ దేవాదాయ శాఖ - టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. భక్తులకు రామయ్య తలం బ్రాలను నేరుగా వారి ఇంటికే చేర్చే కార్యక్ర మానికి శ్రీకారం చుట్టింది. తలంబ్రాల బుకింగ్ విధానం గురించి ఆర్టీసీ ఎండీ సజ్జనార్ క్లారిటీ ఇచ్చారు. బుకింగ్ పోస్టర్ ఆవిష్కరి ంచారు.హోం డెలివరీభద్రాచలంలో సీతారాముల కళ్యాణోత్సవం పూర్తయిన తర్వాత బుకింగ్ చేసుకున్న భక్తులకు తలంబ్రాలు హోం డెలివరీ చేస్తారు. రాములోరి తలంబ్రాలు కావాలని కోరుకునే భక్తులు టీజీ ఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ కేంద్రాలు లేదా సంస్థ వెబ్‌సైట్ ఓపెన్ చేసి రూ.151 చెల్లించి మీ పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలి. భక్తులు సంస్థ మార్కె టింగ్ ఎగ్జి క్యూటివ్‌లను సంప్రదించిన అయినా నేరుగా ఆర్డర్ చేయవచ్చు. భక్తులు తలంబ్రాల సేవ పొందాల నుకుంటే టీజీ ఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ ఫోన్ నెంబర్లు 040-69440000, 04 0-69440069లను సంప్రదించాలని అధికారులు సూచించారు.

# తిరుమలలో ఆకస్మిక తనిఖీలు

**తిరుమల:** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. మంగళవారం నాడు 65,487 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 23,909 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 4.75 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 22 కంపార్ట్‌మెంట్లు భక్తులతో నిండిపోయాయి. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 18 నుంచి 20 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది అన్నప్రసాదం, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం తిరుమలకు రానున్నారు. భార్య భువనేశ్వరి, కుమారుడు, మంత్రి నారా లోకేష్, కోడలు నారా బ్రాహ్మణి, మనవడు దేవాన్ష్‌తో కలిసి తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామివారి దర్శించుకోనున్నారు. సాయంత్రం తిరుమలకు చేరుకుంటుంది చంద్రబాబు కుటుంబం. పద్మావతి అతిథి గృహంలో బస చేస్తుంది.ఆ మరుసటి రోజు అంటే 21వ తేదీన తెల్లవారు జామున చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులు శ్రీవారి సేవలో పాల్గొననున్నారు. 21వ తేదీన దేవాన్ష్ పుట్టినరోజు కావడం వల్ల ఆ ఒక్కరోజు తిరుమల శ్రీవారి భక్తుల భోజనానికి అయ్యే మొత్తం ఖర్చును చంద్రబాబు భరించనున్నారు.దీనికి అవసరమైన ఒకరోజు మొత్తం ఖర్చు 44 లక్షల రూపాయలను టీటీడీ శ్రీవేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్‌కు విరాళంగా అందించ నున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు కుటుంబ సభ్యులు



తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించనుంది.ఈ పర్యటన నేపథ్యంలో టీటీడీ అదనపు కార్యనిర్వహణాధికారి సీహెచ్ వెంకయ్య చౌదరి ఈ మధ్యాహ్నం మాతృశ్రీ తరిగొండ వెంగవ ాంబ అన్న ప్రసాద కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. టీటీడీ విజిలెన్స్, ఇంజినీరింగ్, గార్డెన్, అన్న ప్రసాద విభాగం అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.చంద్రబాబు పర్యటన సందర్భంగా ఎలాంటి లోపాలు తలెత్తకూడదని, దీనికి వెంకయ్య చౌదరి అన్నారు.

# 5 నిమిషాలు ఛార్జ్ చేస్తే 470 కి.మీ.. ఏమిటీ కారు ప్రత్యేకత




**న్యూఢిల్లీ:**సెల్ ఫోన్ ను పూర్తిగా ఛార్జ్ చేయలంటే సుమారుగా గంట సమయమైనా పడుతుంది! అలాంటిది కేవలం 5 నుంచి 8 నిమిషాలు ఛార్జ్ చేస్తే.. వందల కిలో మీటర్లు ప్రయాణించే ఎలక్ట్రిక్ కార్ల విషయం తాజాగా తెరపైకి వచ్చి సంచలనంగా మారింది. చైనీస్ ఈవీ ఆటోమొబైల్ కంపెనీ "బీవైడీ" కొత్త ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్, బ్యాటరీ టెక్నాలజీని ప్రవేశపెట్టింది.అవును... చైనీస్ కంపెనీ బీవైడీ కొత్త ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్, బ్యాటరీ టెక్నాలజీని ప్రవేశపెట్టింది. ఈ టెక్నాలజీతో ఎలక్ట్రిక్ కార్లు.. ఇప్పటి కారుల్లో ఇందనం నింపడానికి తీసుకునేంత వేగంగా ఛార్జ్ చేయగలవని చెబుతున్నారు. ఈ టెక్నాలజీ.. కేవలం ఐదు నిమిషాలు ఛార్జ్ చేస్తే 470 కి.మీ వరకూ ప్రయాణించగలదని కంపెనీ పేర్కొంది.ఈ కొత్త టెక్నాలజీతో కూడిన కార్లు ఏప్రిల్ 2025 నుంచి మార్కెట్లోకి రానున్నాయని తెలుస్తోంది. కంపెనీ ఈ కొత్త టెక్నాలజీని హాన్ ఎల్, టాంగ్ ఎల్ ఎస్.యూ.వీ మోడళ్లలో చూడవచ్చని తెలిపింది. ఈ కార్లు కేవలం 2 సెకన్లలో గంటకు 100 కి.మీ. వేగాన్ని అందుకోగలవని చెబుతున్నారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా 4,000 ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తోంది.ఈ సందర్భంగా స్పందించిన కంపెనీ... బీవైడీ ఛార్జింగ్ వేగం టెస్లా సూపర్ చార్జ్ కంటే వేగంగా ఉంటుందని చెబుతోంది. వాస్తవానికి టెస్లా సూపర్ ఛార్జర్ 15 నిమిషాలు చేస్తే 275 కి.మీ. ప్రయాణిస్తుంది. ఇదే మెర్సిడెస్ బెంజ్ కొత్త ఈవీ 10 నిమిషాలు చార్జ్ చేస్తే 325 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. బీవైడీ కొత్త కార్ల ధర రూ.31 లక్షల నుంచి ప్రారంభమవుతుంది.

# కొడాలి కోర్టు యాత్ర.. ఈ సారి ఏ కేసు అంటే..



**విశాఖ :మచిలీపట్నం :**వైసీపీ నేత, మాజీ మంత్రి కొడాలి నాని హైకోర్టును ఆశ్రయించారు. మచిలీపట్నం పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టివేయాలని హైకోర్టును కోరారు. తనపై నమోదైన కేసులో సెక్షన్లన్నీ ఏడేళ్లలోపు శిక్షకు సంబంధించినవేనని తెలపడం తోపా టు విచారించాల్సివస్తే ముందుగా నోటీసు ఇచ్చేలా ఆదేశించాలని కోర్టును అభ్యర్థిం చారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైసీపీ నేతలను వరుసగా అరెస్టు చేస్తున్నారు. రకరకాల కేసుల్లో గత ప్రభుత్వంలో అడ్డగోలుగా ప్రవర్తించారనే ఆరోపణలు ఉన్నవారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందంటున్నారు. ఈ క్రమంలో కూటమి పెద్దలకు టార్గెట్ గా చెబుతున్న మాజీ మంత్రి కొడాలి అరెస్టుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెబుతున్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఆయనపై వరుస కేసులు నమోదు అవుతుండగా, రెండింట్లో ముందస్తు బెయిల్ మంజూరు కాగా, విశాఖలో నమోదైన కేసులో నోటీసులివ్వాలని కోర్టు సూచించింది.ఇక మచిలీపట్నంలో నమోదైన కేసులో కొడాలిని అరెస్టు చేస్తారనే భయం పట్టుకుందని టాక్ వినిపిస్తోంది. దీంతో ఈ కేసును కొట్టివేయాలని ఆయన తాజాగా హైకోర్టులో పిటిషన్ వేశారు. మరోవైపు గుడివాడ టీడీపీ నేత రావి వెంకటేశ్వరరావుపై దాడితోపాటు గుడివాడ నియోజకవర్గంలో అక్రమ మైనింగ్, భూకబ్జాలపైనా కొడాలిపై కేసులు నమోదు చేయ నున్నారని అంటున్నారు. దీంతో ఆయన ఒక్కో కేసుపై హైకోర్టును ఆశ్రయిస్తూ వస్తున్నారు. కూ టమి అధికారంలోకి వచ్చిన తర్వాత 9 నెలల కాలంలో కొడాలి రెండు మూడు సార్లు మాత్రమే బయటకు వచ్చారు. పార్టీ కార్యక్రమాలకు హాజరుకావడం లేదు.

# రియల్ వీడియోస్: పాక్ హాస్టల్ లో మస్క్, కుల్ఫీ అమ్ముతోన్న ట్రంప్



**పాకిస్థాన్ :**ఎలాన్ మస్క్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదనే చెప్పాలి! స్పేస్ ఎక్స్ అధినేత అయిన ఎలాన్ మస్క్.. ఇప్పుడు అమెరికాలో ట్రంప్ 2.0 ప్రభుత్వంలో కీ రోల్ పోషిస్తున్నారని అంటున్నారు. డోజ్ సారథిగా పలు సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారని చెబుతున్నారు. ఈ సమయంలో మస్క్ లాంటి వ్యక్తి తాజాగా పాకిస్థాన్ లో కనిపించి, నెట్టింట వైరల్ గా మారాడు.అవును... పాకిస్థాన్ లో ఓ వ్యక్తి సాధారణ భోజనం ఆస్వాధిస్తున్న వీడియో ఇంటర్నెట్ లో హల్ చల్ చేస్తోంది. ఎలాన్ మస్క్ చిన్నప్పటి వెర్షన్ తో ఆ వ్యక్తి ఆల్ మోస్ట్ పూర్తి పోలిక కలిగి ఉన్నాడు. ఈ సందర్భంగా... ఎలాన్ మస్క్ డోపెల్ గేంజర్ ని చూడండి.. ఎలాన్ మస్క్ ఖాన్ యూసఫ్ జాయ్ అనే క్యాప్షన్ తో ఎక్స్ లో ఈ వీడియో పోస్ట్ అయ్యి, వైరల్ గా మారింది.ఈ ఖాన్ యూసఫ్ జాయ్ ని చూసినవాళ్లు ఆల్ మోస్ట్ ఎలాన్ మస్క్ లానే ఉన్నాడంటూ కామెంట్ చేస్తున్నారు. మనిషి పోలిన మనుషులు ఈ ప్రపంచంలో ఏడుగురు ఉంటారనే విషయాన్ని ఈ సందర్భంగా పలువురు ప్రస్థావిస్తున్నారు. ఈ సమయంలో మస్క్ పోస్టుకు రియాక్ట్ అవుతూ.. డొనాల్డ్ ట్రంప్ ను పోలినట్లు ఉన్న వ్యక్తికి సంబంధించిన వీడి యోను మరో నెటిజన్ పోస్ట్ చేశాడు.తాజాగా ఓ వీడియోను పోస్ట్ చేసిన నెటిజన్... ఇతడు డొ నాల్డ్ ట్రంప్ డాపెల్ గాంజర్ అని రాసుకొచ్చాడు. ఆ వీడియోలో.. ఓ వ్యక్తి ప్రత్యేకమైన పద్దతిలో కుల్ఫీ అము ్మతున్నట్లు కనిపిస్తోంది. ఈ వీడియోకు.. డొనాల్డ్ ట్రంప్ పాకిస్థాన్ లో కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్నాడు అని సరదాగా రాశాడు. ఇప్పుడు ఈ వీడియో కూడా నెట్టింట హల్ చల్ చేస్తోంది.

# సతీమణితో కలిసి మల్లారెడ్డి మాస్ డ్యాన్స్..



**మేడ్చల్ :**మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తన దూకుడుతో ఎప్పుడూ వార్తల్లో నిలుస్తూ ఉంటారు. పాలమ్మినా, పూలమ్మినా.. అంటూ సోషల్ మీడియాకు ఎక్కిన మల్లారెడ్డి.. అసెంబ్లీలో తన ప్రసంగాలతో హల్ చల్ అయ్యారు. తన డ్యాన్సులతో కుర్రకారును హుషారెత్తిస్తూ మల్లారెడ్డి ఓ ప్రత్యేకమైన స్టార్ గా అవతరించాడనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఆయన డ్యాన్సులకు ప్రత్యేకంగా ఫ్యాన్స్ కూడా ఉంటారు. తాజాగా మల్లారెడ్డి మరోసారి తన డ్యాన్సులతో ఆకట్టుకున్నారు. తన సతీమణితో కలిసి డ్యాన్స్ చేయడంతో ఆ స్టేజీపై ఉన్నవారంతా ఉత్సాహంతో కేకలు వేశారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, కల్పనారెడ్డి దంపతుల 49వ విహావా వార్షికోత్సవ వేడుకలను బోయినపల్లి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాల్లో మాజీ మంత్రి మల్లారెడ్డి తన భార్యతో కలిసి డ్యాన్స్ స్టెప్పులతో ఉత్సాహాన్ని రేకెత్తించారు.అదిరిపోయే స్టెప్పులేసిన మల్లారెడ్డి.. అక్కడ ఉన్నవారందరినీ అలరించారు. ఈ వివాహ వార్షికోత్సవ వేడుకల్లో మల్లారెడ్డిపై రాసిన సాంగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. హెూలీ పండుగ సందర్భంగా మల్లా రెడ్డి చేసిన డ్యాన్స్ వీడియోలు వైరల్ గా మారిన సంగతి తెలిసిందే.

# ఈ ఎమ్మెల్యే దేశంలోనే సూపర్ రిచ్ టాప్-10 లో నలుగురు ఏపీ వారే

**కర్ణాటక :**తాజాగా దేశంలోని ఎమ్మెల్యేల నేర, ఆర్థిక నేపథ్యానికి సంబంధించి అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఎస్) ఓ నివేదిక విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... దేశంలోని 4,902 మంది ఎమ్మెల్యేల్లో 1,861 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు ఉన్నాయని.. వారిలో 1,205 మందిపై తీవ్రమైన క్రిమినల్ అభియోగాలున్నాయని తెలిపింది. ఈ సమయంలో ఆర్థిక వివరాలు తెరపైకి వచ్చాయి.అవును... దేశంలోని సిట్టింగ్ ఎమ్మెల్యేల నేర, ఆర్థిక నేపథ్యానికి సంబంధించి అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఎస్) విశ్లేషిస్తున్న నేపథ్యంలో.. తాజాగా అత్యంత సంపన్నులైన ప్రజాసేవకుల జాబితా తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా... ముంబైలోని ఘట్కోపర్ ఈస్ట్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రతినిధ్యం వహిస్తోన్న బీజేపీ నేత పరాగ్ షా అత్యంత సంపన్న ఎమ్మెల్యేగా ఏడీఎస్ పేర్కొంది.ఈ భారతీయ జనతాపార్టీ ఎమ్మెల్యే ఆస్తులు సుమారు రూ.3,400



కోట్లు అని ఏడీఎస్ తెలిపింది. దీంతో.. ఈయన దేశంలోనే అత్యంత రిచ్ ఎమ్మెల్యే అని పేర్కొంది. ఇక రెండోస్థానంలో కర్ణాటకలోని కనకపుర ఎమ్మెల్యే, ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం, కాంగ్రెస్ నేత డీకే శివకుమార్ సుమారు రూ.1,413 కోట్లతో దేశంలోనే రెండో ధనిక ఎమ్మెల్యేగా ఉన్నారని ఏడీఎస్ తెలిపింది.ఇదే సమయంలో వెస్ట్ బెంగాల్ లోని ఇండస్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ ఎమ్మెల్యే నిర్మల్ కుమార్ ధారా.. దేశంలోనే అత్యంత పేద ఎమ్మెల్యేగా నిలిచారని ఏడీఎస్ తెలిపింది. ఎన్నికల అఫిడవిట్ లో ఆయన ప్రకటించిన ఆస్తులు కేవలం రూ.1,700 కావడం గమనార్హం!అత్యంత ధనిక ఎమ్మెల్యేలలో గుర్తించదగ్గ వ్యక్తులు!:కేహెచ్ పుట్టస్వామి గౌడ (ఇండి పెండెంట్) - కర్ణాటక - రూ.1,267 కోట్లు ప్రియాకృష్ణ (కాంగ్రెస్) - కర్ణాటక - రూ.1,156 కోట్లుఎన్ చంద్రబాబు నాయుడు (టీడీపీ) - ఏపీ సీఎం - రూ.931 కోట్లుపొంగూరు నారాయణ (టీడీపీ) - ఆంధ్రప్రదేశ్ - రూ.824 కోట్లువైఎస్ జగన్ (వైసీపీ) - ఏపీ మాజీ సీఎం - రూ.757 కోట్లువి ప్రశాంతి రెడ్డి (టీడీపీ) - ఆంధ్రప్రదేశ్ - రూ.716 కోట్లుఇలా టాప్ 10 అత్యంత సంపన్న ఎమ్మెల్యేల జాబితాలో ఏపీకి చెందినవారు నలుగురు ఉండగా.. టాప్ 20 అత్యంత సంపన్న ఎమ్మెల్యేల జాబితాలో ఐటీ మంత్రి లోకేష్, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ సహా ఏడుగురు ఉన్నారు.

# అమరావతికి నిధులు.. మంత్రి నారాయణ క్లారిటీ

**అమరావతి :**రాజధాని అమరావతికి సేకరిస్తున్న నిధులపై మున్సిపల్ మంత్రి నారాయణ బుధవారం క్లారిటీ ఇచ్చారు. శాసనమండలిలో సభ్యుల ప్రశ్నలకు సమాధానాలిచ్చిన మంత్రి నారాయణ రాజధాని నిర్మాణానికి వేల రూ. కోట్లు అప్పుగా తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. అయితే కేంద్రం సిఫార్సుతో ప్రపంచ బ్యాంకు, ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంకు సంయుక్తంగా అందజేస్తున్న రూ.15 వేల కోట్లపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇప్పటికే స్పష్టత ఇచ్చారని గుర్తు చేశారు.శాసనమండలిలో అమరావతిపై ఆసక్తికర చర్చ జరిగింది. అమరావతి కోసం సేకరిస్తున్న నిధులపై సభ్యులు ప్రశ్నించగా, మంత్రి నారాయణ సమాధానాలిచ్చారు. ప్రస్తుతానికి అమరావతి కోసం సుమారు రూ.31 వేల కోట్లు సమీకరించినట్లు మంత్రి వివరించారు. ప్రపంచబ్యాంకు రూ.15 వేల కోట్లు, హడ్కో నుంచి రూ.11 వేల కోట్లు, కేఎఫ్ డబ్ల్యూ అనే జర్మన్ బ్యాంకు నుంచి రూ.5 వేల కోట్లు అప్పుగా తీసుకున్నట్లు మంత్రి తెలిపారు.

ప్రజలు పన్నులుగా చెల్లించిన డబ్బును రాజధాని అమరావతి కోసం వినియోగించవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారని చెప్పారు.అప్పుగా తీసుకున్న రూ.31 వేల కోట్లు విడుదలలో కొంత జాప్యం జరుగుతుండటం వల్ల రాజధాని పనుల కోసం బడ్జెట్ నుంచి రూ.6 వేల కోట్లు సర్దుబాటు చేశామని తెలిపారు. రుణ మొత్తం విడుదలయ్యాక ఈ మొత్తం తిరిగి బడ్జెట్ కు జమ చేస్తామని వివరించారు. ఇక రాజధాని అమరావతిలో నిర్మించనున్న రైల్వే ప్రాజెక్టులకు కేంద్రమే వంద శాతం ఖర్చు చేయనుందని వెల్లడించారు. అమరావతిని డిజైన్ చేసినప్పుడే



స్వయం సమృద్ధి మోడల్ లో తీర్చిదిద్దామన్నారు. రాజధాని నిర్మాణం పూర్తయిన తర్వాత అక్కడి భూముల నుంచి రీపేమెంట్ చేస్తామని వెల్లడించారు.

# ఒకేసారి 14వేల మంది ఉద్యోగులకు అమెజాన్ షాక్



**హైదరాబాద్ :**ఎంత పెద్ద పెద్ద వేతనాలు పొందుతున్నప్పటికీ.. ఎంత ప్రతిష్టాత్మక సంస్థల్లో ఉద్యోగాలు చేస్తున్నప్పటికీ.. ఇటీవల తరచూ తెరపైకి వస్తోన్న వార్తలు తీవ్ర షాకింగ్ గా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ భారీ సంఖ్యలో ఉద్యోగుల తొలగింపుకు సిద్ధమైందని తెలుస్తోంది. ఆ సంఖ్య సుమారు 14 వేలని అంటున్నారు.అవును... అమెజాన్ భారీ సంఖ్యలో ఉద్యోగుల తొలగింపుకు సిద్ధమైందని తెలుస్తోంది. ఇందులో భాగంగా.. మేనేజింగ్ విభాగంలో సుమారు 14వేల మందిని తొలగించబోతోందని తెలుస్తోంది. ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగానే సంస్థ ఈ పనికి పూనుకున్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెజాన్ శ్రామికశక్తిలో 13 శాతం అవుట్ అయినట్లే!అమెజాన్ సంస్థ ఈ తొలగింపులు చేపడితే ఇ-కామర్స్ సంస్థలో మేనేజర్ల సంఖ్య 1.05 లక్షల నుంచి 91 వేలకు తగ్గనుందని.. ఇదే సమయంలో.. ఈ తొలగింపు వల్ల సంస్థకు ఏడాదికి రూ.210 కోట్ల నుంచి రూ.360 కోట్ల వరకూ ఆదా అవుతుందని అంచనా వేస్తున్నారు.వాస్తవానికి ఈ ఏడాది జనవరి నుంచి ఈ ఉద్యోగుల తొలగింపు ప్రక్రియను మొదలు పెట్టింది అమెజాన్. ఇందులో భాగంగా... మేనేజర్లకు వచ్చే డైరెక్ట్ రిపోర్టుల సంఖ్యను పెంచింది.. ఇదే సమయంలో, సీనియర్ లెవల్ లో ఉద్యోగాల నియామకాన్ని కూడా పరిమితం చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా ఉద్యోగాల తొలగింపును చేపట్టేందుకు సిద్ధమవుతోంది.కాగా... ఈ ఏడాది జనవరి నుంచి వారానికి ఐదు రోజుల పాటు ఆఫీసుకు రావాలని ఉద్యోగులకు సంస్థ సీఈవో ఆండీ జాస్సీ పేర్కొన్న సంగతి తెలిసిందే. ఆఫీసుకు రావడం వల్ల వేగంగా నేర్చుకోవడంతోపాటు తోటివారితో మెరుగైన సంబంధాలు కలిగి ఉండటానికి ఇది దోహదపడుతుందని తెలిపారు.వాస్తవానికి 2019 నాటికి అమెజాన్ లో ఉద్యోగుల సంఖ్య 7.98 లక్షలుగా ఉండగా.. కొవిడ్ సమయంలో భారీగా రిక్రూట్ మెంట్స్ పెంచేసింది. దీంతో... 2016 నాటికి ఉద్యోగుల సంఖ్య 16 లక్షలకు పెరిగిపోయింది. అనంతరం ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా అని చెబుతూ 2022, 2023లో వివిధ సందర్భాల్లో వేల మందిని తొలగించింది.ఈ క్రమంలో ఇప్పుడు ఏకంగా మేనేజింగ్ విభాగంలో ఒకేసారి 14వేల మందిని తొలగించేందుకు సిద్ధమైందని తెలుస్తోంది. ఖర్చులు తగ్గించుకునే విషయంలో భాగంగానే ఈ చర్య అని అంటున్నారు!

# కూటమి భారీ వ్యూహం : మండలి చైర్మన్ మీద అవిశ్వాస అస్త్రం

**హైదరాబాద్ :**శాసనమండలిలో వైసీపీకి బలం ఉంది. అది మరో రెండున్నరేళ్ల పాటు అంటే 2027 వరకూ కొనసాగుతుంది. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపుగా ఏడాదికి దగ్గర అవుతోంది. మరో రెండున్నరేళ్ళు అంటే కూటమి పాలనలో పుణ్య కాలం అంతా ఇట్టే గడచిపోతోంది. ఏపీ అసెంబ్లీకి బాయ్ కాట్ చేసిన వైసీపీ తెలివిగా మండలిలో కూటమిని ఎదుర్కొంటోంది. ఇరుకున పెడుతోంది.ఇక శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీలకు మైకు సులువుగా దొరుకుతోంది. మండలి చైర్మన్ మోషెన్ రాజు వైసీపీ పార్టీకి చెందిన వారు. దాంతో వైసీపీకి మండలిలో దూకుడు చేసేందుకు చాన్స్ బాగా దక్కుతోంది. మరో వైపు చూస్తే మోషెన్ రాజు పదవీ కాలం 2027 జూన్ 10 దాకా ఉంది.ఇలా చూసుకుంటే మరో రెండున్నరేళ్ళ కాలం మండలిలో వైసీపీకి ఎదురులేదు అని అంటున్నారు దాంతో కూటమి ప్రభుత్వానికి ఇది ఇబ్బందిగా ఉందని అంటున్నారు. ఇక



మండలిలో అయిదుగురు వైసీపీ ఎమ్మెల్సీలు రాజీనామాలు చేశారు అయితే వారి రాజీనామాలు ఆమోదం పొందలేదు.అది మండలి చైర్మన్ విచక్షణ మీద ఆధారపడి ఉంది. దాంతో ఆయనను ఎవరూ ఏ విధంగానూ ఒత్తిడి చేయలేరు. ఈ క్రమంలో మండలిలో అవకాశాలను అందుకుని రాజకీయంగా దూకుడు చేయాలంటే ఏకంగా చైర్మన్ మీదనే అవిశ్వాసం పెడితే ఎలా ఉంటుంది అన్న ఆలోచనలలో కూటమి పెద్దలు ఉన్నారని అంటున్నారు.దానికి కారణం వైసీపీలో చాలా మంది ఎమ్మెల్సీలు గట్టు దాటి కూటమిలో చేరాలని చూస్తున్నారుట. వారు రాజీనామాలు చేసే ఆమోదం పొందే చాన్స్ లేదు దాంతో అవిశ్వాసం పెడితే వారంతా అనుకూలంగా ఓటు వేస్తారు అన్న లెక్కలేవో కూటమి పెద్దల వద్ద ఉన్నాయని అంటున్నారు.మొత్తం 58 మంది సభ్యులు ఉండే మండలిలో అవిశ్వాస తీర్మానం నెగ్గాలీ అంటే 30 మంది మెంబర్ల మద్దతు ఉండాలి. కూటమికి 15 మంది దాకా సభ్యుల బలం ఉంది. అయిదురుగు వైసీపీకి రాజీనామా చేసిన ఎమ్మెల్సీల బలం కూడా కలుస్తుంది అనుకుంటున్నారు. మరో అయిదారుగురు వైసీపీ నుంచి అజ్ఞాత సాయం చేస్తారని భావిస్తున్నారు. ఇక ఇతర సభ్యుల నుంచి మరో అయిదురుగు మద్దతు సాధిస్తే అవిశ్వాస తీర్మానం నెగ్గుతుందని భావిస్తు న్నారు.

# పిచ్చుకలు అంతరిస్తే ఏమవుతుంది నాశనం తప్పదా



**హైదరాబాద్ :**ఈ భూమి కేవలం మనిషి సొత్తు మాత్రమే అనుకుంటే చావుతో తల గోక్కున్నట్టే. తన స్వార్థం కోసం మనిషి ఏ జీవికి అన్యాయం తలపెట్టినా.. అది అతడిపైనే ప్రభావం చూపుతుంది. ఈ ఎకో సిస్టమ్లో ప్రతీ జీవికి ప్రాధాన్యత ఉంటుంది. వాటి ప్రాణాలతో మనం ఆడుకుంటే.. మన ప్రాణాలతో ప్రకృతి ఆడుకుంటుంది. దీనిపై మీకు ఓ ఉదాహరణ చెబుతాను. 1958లో పిచ్చుకల కారణంగా చైనాలో పెద్ద ఎత్తున పంట నష్టం జరిగింది. ఇది గుర్తించిన ప్రభుత్వం ఓ దారుణమైన నిర్ణయానికి తెర తీసింది. పంటల్ని దెబ్బ తీస్తున్న పిచ్చుకలను చంపేయాలని ప్రజల్ని ఆదేశించింది. దీంతో ప్రజలు రెచ్చిపోయారు. పిచ్చుకలను చంపటం మొదలుపెట్టారు. వాటి గూళ్లను నాశనం చేశారు. గుడ్లను పగుల గొట్టారు. దీని కారణంగా 30 లక్షల పిచ్చుకలు చనిపోయాయి.పంటలకు పట్టిన పీడ పోయిందని ప్రభుత్వం, ప్రజలు భావించారు. కానీ, తర్వాత ముంచుకురాబోయే పెను ప్రమాదాన్ని, పెను వినాశనాన్ని వారు గుర్తించలేకపోయారు. ఈ ఎకో సిస్టమ్ గురించి సరైన అవగాహన లేని మూరు?లైన ప్రభుత్వ పెద్దలు తీసుకున్న నిర్ణయానికి చైనా భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చింది. పిచ్చుకలు లేకపోవటం వల్ల పంటలకు చీడపీడల బాధ విపరీతంగా పెరిగిపోయింది. పురుగులు పంటలను తిని పండుగ చేసుకున్నాయి. పిచ్చుకలు ఉంటే గోటితో పోయేది.. పురుగుల కారణంగా గొడ్డలి వరకు వచ్చింది. పంటలు మొత్తం నాశనం అయ్యాయి. ఆహార కొరత ఏర్పడింది. తినడానికి తిండలేక ఏకంగా 4.5 కోట్ల ప్రాణాలు విడిచారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# దేశం పేరు విషయంలో కేంద్రప్రభుత్వానికి హైకోర్టు కీలక సూచన

**ఢిల్లీ :**రాజ్యాంగాన్ని సవరించి దేశం పేరును "ఇండియా" నుండి "భారత్" లేదా "హిందూస్థాన్"గా మార్చాలన్న 2020 నాటి సుప్రీంకోర్టు ఆదేశాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయకపోవడంపై ఢిల్లీ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు దాఖలైన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాలను తక్షణమే అమలు చేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. "ఇండియా" అనే పేరు వలసవాద కాలం నాటిదని, "భారత్" అనే పేరు దేశ చరిత్ర , సంస్కృతిని ప్రతిబింబిస్తుందని పిటిషనర్ కోర్టుకు తెలిపారు.

"ఇండియా" అనే పదాన్ని "భారత్" లేదా "హిందూస్థాన్"తో భర్తీ చేసే అభ్యర్థనను పరిశీలించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను వెంటనే పాటించాలని ఢిల్లీ హైకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. ఈ కేసులో పిటిషనర్ తన పిటిషన్‌ను ఉపసంహరించుకోవడానికి కూడా జస్టిస్ సచిన్ దత్తా అనుమతి మంజూరు చేశారు. 2020లో సుప్రీంకోర్టు ఈ విషయాన్ని పునఃపరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరినప్పటికీ, ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. దేశం




పేరు మార్చాలని అనేక విజ్ఞప్తులు వచ్చినా ప్రభుత్వాలు పట్టించుకోలేదని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన రాకపోవడంతో ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించక తప్పలేదని పిటిషనర్ పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 1ని సవరించాలని కేంద్రాన్ని ఆదేశించాలని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టును కోరారు. "ఇండియా" అనే పేరు వలస పాలన వారసత్వమని, ఇది దేశ నాగరికత మరియు నైతికతను పూర్తిగా ప్రతిబింబించదని, అయితే "భారత్" దాని సాంస్కృతిక మరియు చారిత్రక గుర్తింపులో లోతుగా పాతుకుపోయిందని వారు కోర్టుకు వివరించారు. 1948 నవంబర్ 15న రాజ్యాంగ సభలో జరిగిన చర్చల సందర్భంగా దేశం పేరును "భారత్" లేదా "హిందూస్థాన్"గా మార్చడంపై విస్తృతమైన చర్చలు జరిగాయని పిటిషనర్ గుర్తు చేశారు. అయితే, రాజ్యాంగంలోని తుది ముద్రణలో రెండు పేర్లను అలాగే ఉంచారు, ఈ సమస్యను పరిష్కరించకుండా వదిలివేశారు. "భారత్"ను దేశం యొక్క ఏకైక పేరుగా నిర్ధారించడం ద్వారా "ఇండియా" స్థానంలో "భారత్" లేదా "హిందూస్థాన్"ను పెట్టాలని పిటిషనర్ కోర్టును అభ్యర్థించారు. 2020లో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేసేలా చూడాలని వారు కోరారు. పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాది సంజీవ్ సాగర్ వాదనలతో ఏకీభవించిన ఢిల్లీ హైకోర్టు, "ఇండియా" స్థానంలో "భారత్" లేదా "హిందూస్థాన్" అని పెట్టాలని సుప్రీంకోర్టు తీర్పును అనుసరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# వివేకా కేసులో మరో ట్విస్టు : ప్రాణహాని అంటూ నిందితుడు ఫిర్యాదు



**కడప :**మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మరో ట్విస్టు చోటుచేసుకుంది. తనకు ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని కోరుతూ హత్య కేసులో కీలక నిందితుడు సునీల్ యాదవ్ కడప ఎస్పీని కలిశారు. తన సహ నిందితులతోనే తనకు ముప్పు పొంచివుందని ఆయన ఆరోపించడం సంచలనం రేపుతోంది. ఇప్పటి ఈ కేసులో ఆరుగురు సాక్ష్యులు మరణించారు. నిందితుల్లో దస్తగిరి అప్రూవర్ గా మారాడు. ఇప్పుడు నిందితులు కూడా ప్రాణహానిపై ఆందోళన వ్యక్తం చేయడంతో అసలేం జరుగుతుందనేది చర్చనీయాంశమవుతోంది. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసు అనేక మలుపులు తిరుగుతోంది. హత్య జరిగి ఆరేళ్లు అయినా కేసు విచారణ మొదలు కాలేదని హతుడి కుమార్తె వైఎస్ సునీతారెడ్డి ఒక వైపు న్యాయపోరాటం చేస్తుండగా, మరోవైపు కీలక సాక్ష్యులు మరణాలు సంభవిస్తున్నాయి. ఈ అనుమానాస్పద మరణాలపై ప్రభుత్వం ప్రత్యేక విచారణకు ఆదేశించింది. అయితే ఇప్పుడు సాక్ష్యులే కాకుండా హత్య కేసులో నిందితులు కూడా తమ ప్రాణాలకు ముప్పు ఉందని, సహ నిందితులపై ఆరోపణలు చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేయడం చర్చనీయాంశమవుతోంది. వివేకా హత్య కేసులో నిందితుడైన సునీల్ యాదవ్ తాజాగా కడప ఎస్పీని కలిశారు. వివేకా హత్య కేసులో నిందితులు జైల్లో తనను బెదిరించినట్లు ఆరోపించాడు. తాను మాట్లాడే విషయాలు కొందరికి నచ్చడం లేదని, వైసీపీకి చెందిన కొందరు నేతలు కూడా బెదిరిస్తున్నారని ఏకరువు పెట్టాడు. 'హత్య'లో తన క్యారెక్టర్ ను క్రూరంగా చూపారని, నిందితులు 8 మందిని ఎందుకు చూపలేదని ప్రశ్నించారు. ఇక సునీల్ నాయక్ ఫిర్యాదుతో వివేకా హత్య కేసు చాలెంజింగ్ గా మారింది. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న సీబీడీ కోర్టులో చార్జి షీటు వేయాల్సివుంది. మరోవైపు తాజా ఘటనపై ఏపీ ప్రభుత్వం ప్రత్యేక పోలీసు విచారణకు ఆదేశించింది. గత ఐదేళ్లలో ఎన్నో మలుపులు తిరిగిన వివేకా హత్య కేసుకు ఇప్పటికైనా ముగి ంపు ఉంటుందా? లేదా? అనేది ఉత్కంఠ రేపుతోంది. ఈ కేసులో ప్రతిపక్ష పార్టీకి చెందిన రేపుతోంది.

# ఊరిస్తున్న ఐదు ఎమ్మెల్సీ ఖాళీలు

**గుంటూరు :**వైసీపీ నుంచి మరో వికెట్ అవుట్ అయింది. వైఎస్సార్ కుటుంబానికి అత్యంత సన్నిహితంగా మెలిగిన గుంటూరు జిల్లాకు చెందిన మర్రి రాజశేఖర్ తన ఎమ్మెల్సీ పదవికి వైసీపీకి రాజీనామా చేసి షాక్ తినిపించారు. దీంతో శాసన మండలిలో వైసీపీ నుంచి రాజీనామాలు అయిదుకు చేరుకున్నాయి. ఏపీలో వైసీపీ ఓటమి పాలు అయి కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఇది అయిదవ రాజీనామా గా చూడాలి. మొదట పోతుల సునీత రాజీనామా చేశారు. ఆ తరువాత కళ్యాణ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, జయమంగళ వెంకట రమణ వరసగా రాజీనామాలు చేశారు. ఇపుడు మర్రి రాజశేఖర్ వంతు వచ్చింది. ఆయన రాజీనామాతో పాంచ్ పటాకా పేలింది. ఇదిలా ఉంటే మొదట రాజీనామా చేసిన వారి రాజీనామాలే ఆమోదం కాలేదు. చైర్మన్ పరిశీలన కోసం అక్కడే ఉన్నాయి. దాంతో చాలా కాలం క్రితమే ఖాళీ అయి ఈ సీట్లకు ఎన్నికలు జరగాల్సి ఉన్నా చైర్మన్ నిర్ణయం కోసం ఆగిపోయాయి. చైర్మన్ విచక్షణతను ఎవరూ ప్రశ్నించజాలరు. అందువల్ల ఆయన తన వద్దకు వచ్చిన రాజీనామాలను ఆమోదించలేదు దానికి ఒక నిర్దిష్ట కాల పరిమితి అయితే లేదు. దాంతోనే వైసీపీ ఊపిరి



పీల్చుకుంటోంది. నిజానికి కూటమి అధికారంలోకి వచ్చిన నాటికి శాసన మండలిలో వైసీపీ బలం మొత్తం 58 మంది సభ్యులు ఉండే కౌన్సిల్ లో 38గా ఉండేది. ఇపుడు చూస్తే అది కాస్తా 33కి పడిపోయింది. అయినా సరే ఈ రోజుకీ వైసీపీదే మెజారిటీగా ఉంది.ఎరో వైపు కూటమి బలం 15 పై దాటింది. వైసీపీ నుంచి రాజీనామా చేసిన ఎమ్మెల్సీల పదవులు ఖాళీ అయితే అవన్నీ గుత్తమొత్తంగా కూటమి ఖాతాలోకి వెళ్తాయని అంటున్నారు. దాంతో కూటమి వైపు నుంచి ఉన్న ఆశావహులకు ఈ పదవులు ఊరిస్తున్నాయని అంటున్నారు. వైసీపీలో ఉండమని చెబుతూ ఎమ్మెల్సీ పదవులను వదులుకుంటున్నారు. ఆ మీదట వారు కౌన్సిల్ కి కూడా వెళ్లడం లేదు. అయితే వారి రాజీనామాలు ఆమోదం పొందనంతవరకూ వారంతా వైసీపీ వారి కిందకే లెక్క.

ఈ టెక్నికల్ రీజన్స్ ఉన్నాయి. చైర్మన్ వారి రాజీనామాలు ఎపుడు ఆమోదిస్తారు అన్నది ఆయన విచక్షణ మీద ఆధారపడి ఉంటుంది. అయితే ఈ ఖాళీలు ఏర్పడితే ఆ పదవులను చేపట్టాలని కూటమిలోని చాలా మంది చూస్తున్నారు మరో వైపు వైసీపీ నుంచి రాజీనామా చేసి బయటకు వచ్చీ వారు తిరిగి కూటమి పార్టీల్లో చేరి తమ ఎమ్మెల్సీ పదవులు ఆ పార్టీ ఖాతాల నుంచి అందుకోవాలని చూస్తున్నారు అని అంటున్నారు

ఏది జరగాలన్నా కూడా రాజీనామాలు ఆమోదం పొందడం అన్నది తప్పనిసరి. అది ఎపుడు జరుగుతుంది అంటే ఎవరూ చెప్పలేరు. ఇంకో వైపు ఊస్తే ఈ రాజీనామాలు ఆమోదం పొందడమే తరువాయి మరింత మంది రాజీనామాలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని అంటున్నారు. ఏది ఏమైనా వైసీపీ వైపు నుంచి కూటమి వైపుగా పరుగులు పెడుతున్న వారి విషయంలో కలవరపడుతున్నా అని అంటున్నారు.

# భగ్గుమంటున్న వైసీపీ.. అక్కడ కూడా వైఎస్ఆర్ పేరు తొలగింపు

**వైఎస్ఆర్ జిల్లా :**ఏపీలో రాజకీయాలు మరోసారి హీటెక్కాయి. వైఎస్ఆర్ పేరును తొలగిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు తీవ్రవివాదాస్పదంగా మారుతున్నాయి. ఇటీవల ఏపీ ప్రభుత్వం వైఎస్ఆర్ జిల్లా పేరును.. వైఎస్ఆర్ కడప జిల్లాగా మారుస్తూ సర్కారు నిర్ణయం తీసుకుంది. అలానే కృష్ణా జిల్లాలోని వైఎస్ఆర్ తాడిగడప మున్సిపాలిటీ పేరును.. తాడిగడప మున్సిపాలిటీగా మార్చారు. ఈ రెండు వ్యవహారాల విషయంలోనే వైసీపీ, కూటమి శ్రేణుల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఈ క్రమంలోనే ఇప్పుడు ఏకంగా మరోచోట వైఎస్ఆర్ పేరును తొలగించడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. విశాఖపట్నం స్టేడియం పేరు మార్పు..




విశాఖపట్నంలోని వైఎస్ఆర్ ఏసీఏ - వీడీసీఏ స్టేడియం పేరును ఏసీఏ- వీడీసీఏ స్టేడియంగా మార్చినట్లు వైసీపీ శ్రేణులు ఆరోపిస్తున్నారు. రాత్రికి రాత్రే బోర్డులను సైతం మార్చేశారంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. అంతే కాకుండా వైజాగ్ ఫిల్మ్ నగర్ క్లబ్‌లోని గార్డెన్ కు ఉన్న వైఎస్ఆర్ పేరును కూడా గతంలో తొలగించారని గుర్తు చేస్తున్నారు. ఈ క్రమంలోనే వైఎస్ఆర్ పేరు విషయంలో ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని వైసీపీ నేతలు ఫైర్ అవుతున్నారు.

ఏపీలో కూటమి సర్కార్ కక్ష సాధింపులు పీక్ స్టేజ్‌కు చేరుకున్నాయని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మండిపడ్డారు. వైఎస్ఆర్ పేరును గోడల మీద, స్టేడియం మీద చెరిస్తారేమో కానీ ప్రజల గుండెల్ మాత్రం చెరపలేరని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ కక్ష్య పూరిత చర్యలకు నిరసనగా గురువారం ఉదయం 10 గంటలకి స్టేడియం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్టు వెల్లడించారు. మహానేత పేరు వింటేనే కూటమి నేతలకు వెన్నులో వణుకు పుడుతోందని అన్నారు. మరోవైపు కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో విధ్వంసం పెరిగిపోయిందని వైసీపీ మాజీ ఎమ్మెల్యే కోరముట్ల శ్రీనివాసులు అన్నారు. కోడుమూరులో, నాగార్జున యూనివర్సిటీలో వైఎస్ విగ్రహాన్ని ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ తరహా కవ్వింపు చర్యలు మానుకోవాలని.. పేరును తొలగించవచ్చు కానీ మహానేతపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని చెరపలేరని వ్యాఖ్యానించారు.

# విశాఖ నుంచి రెండు ప్రధాన ఎక్స్ ప్రెస్ రైళ్లు రద్దు

**విశాఖ :**రైల్వే అధికారులు కీలక ప్రకటన చేసారు. విశాఖ నుంచి సికింద్రాబాద్ వైపు ప్రధాన రైళ్ల రూట్లలో మార్పులు చేసారు. కాగా, తాజాగా రెండు ప్రధాన ఎక్స్ ప్రెస్ రైళ్ల రద్దు పైన అప్డేట్ ఇచ్చారు. విశాఖ నుంచి సికింద్రాబాద్ తో పాటుగా పలు ప్రాంతాలకు ప్రధాన రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయి. ఇప్పటికే సికింద్రాబాద్ కు వచ్చే పలు రైళ్లను చర్లపల్లికి పరిమితం చేసారు. తాజాగా విశాఖ నుంచి నడిచే రెండు ప్రధాన రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.రెండు రైళ్ల రద్దుసామర్లకోట - రావికంపాడు మధ్యన ఆటో మేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ వ్యవస్థకు సంబంధించి నాన్ ఇంటర్ లాకింగ్ పనుల కారణంగా సింహాద్రి, ఉదయ్ ఎక్స్ ప్రెస్ లను రద్దు చేస్తున్నట్లు అధికారు లు ప్రకటించారు. ఈ నెల 23,24 తేదీల్లో గంటూరు - విశాఖ సింహాద్రి ఎక్స్ ప్రెస్ అదే విధంగా ఈ నెల 24,25 తేదీల్లో విశాఖ - గుంటూరు సింహాద్రి .. 24న ఉదయ్ ఎక్స్ ప్రెస్ ను రెండు వైపు లా రద్దు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రయాణీకులు ఇప్పటికే రిజర్వేషన్ చేయించుకు న్న వారు ఈ మార్పులు గమనించాలని అధికారులు సూచించారు.



తాజాగా రైల్వే అధికారులు సికింద్రాబాద్ కు రాకపోకలు సాగించే నాలుగు ప్రధాన రైళ్లను చర్లపల్లి వరకే నడుపుతున్నారు. ఇక, ఇప్పుడు విశాఖ నుంచి లింగంపల్లికి రాకపోక లు సాగించే ప్రధాన ఎక్స్‌ప్రెస్ రైలుకు సికింద్రాబాద్ లో స్టాపు ను రద్దు చేసారు. జన్మభూమి ఇక నుంచి రైల్వే శాఖ మరో కీలక ప్రకటన చేసింది. విశాఖపట్నం-లింగంపల్లి-విశాఖపట్నం మధ్య నడిచే జన్మభూమి ఎక్స్‌ప్రెస్ కు సికింద్రాబాద్‌లో స్టాప్‌ను రద్దు చేశారు. ఏప్రిల్ 25 నుంచి ఇది అమల్లోకి వస్తుందని రైల్వే అధికారులు తెలిపారు. ఈ రైలును చర్లపల్లి-అమ్ముగూడ-సనత్‌నగర్ మీదుగా శాశ్వత ప్రాతిపదికన దారి మళ్లిస్తున్నట్లు చెప్పారు. ఏప్రిల్ 25 నుంచి సికింద్రాబాద్, బేగంపేట్ స్టేషన్ల వైపు వెళ్లదని అధికారులు తెలిపారు.

రాకపోకల్లో మార్పులుఇక.. విశాఖ - సికింద్రాబాద్ మధ్య నడిచే వందేభారత్ కు డిమాండ్ పెరుగుతోంది. ఈ రైలుకు కొద్ది రోజుల క్రితం కోచ్ ల సంఖ్య పెంచారు. ఇంకా రద్దీ కొనసాగుతోంది. ఈ రైలు నిత్యం ఆలస్యంగా నడుస్తుండటం పైన ప్రయాణీకుల్లో అసహనం కనిపిస్తోంది. ఈ వందేభారత్ కోసం ఈ మార్గంలో నడిచే పలు రైళ్లు ఆలస్యం అవుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. సికింద్రాబాద్ స్టాపు రద్దు చర్లపల్లి రైల్వే స్టేషన్ అందుబాటులోకి రావటంతో సికింద్రాబాద్ కు రాకపోకలు సాగించే పలు ప్రధాన రైళ్ల రాకపోకల్లో మార్పులు చేసారు. అందులో భాగంగా విశాఖ, చెన్నై నుంచి పలు రైళ్లల్లో ఈ కొత్త నిర్ణయాలు అమల్లోకి తెస్తున్నారు.

# మహిళలకు ఉచిత బస్సు అమలు పై బిగ్ అప్డేట్

**అమరావతి :**ఏపీ ప్రభుత్వం హామీల అమలు పైన కసరత్తు చేస్తోంది. 2025-26 వార్షిక బడ్జెట్ లో తల్లికి వందనం తో పాటుగా అన్నదాత సుఖీభవ అమలు కోసం నిధులు కేటాయించింది. మే నెలలో తల్లికి వందనం అమలు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. అన్నదాత సుఖీభవ మూడు విడతల్లో చెల్లించేలా నిర్ణయం తీసుకున్నారు. ఇక, ఇప్పుడు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు పైన ప్రభుత్వం అధికారుల నుంచి నివేదిక కోరింది. క్షేత్ర స్థాయిలో కసరత్తు జరుగుతోంది. ఈ పథకం అమలు దిశగా కార్యాచరణ సిద్దం అవుతోంది.

ఉచిత బస్సుకూటమి నేతలు ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే అమలు చేసేలా ఆరు కీలక హామీలను ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఏడాదికి మూడు గ్యాస్ సిలండర్లతో పాటుగా.. బడ్జెట్ లో మరో రెండు పథకాలకు నిధులు కేటాయించారు. ఇప్పుడు



మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పైన కసరత్తు చేస్తున్నారు. తాజాగా మండలిలో మంత్రి సంధ్యారాణి తాము ఇచ్చిన హామీ మేరకు మహిళలకు జిల్లాల పరిధిలో ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకం అమలు భారం.. తీసుకోవాల్సిన చర్యల పైన అధికారుల నుంచి ప్రభుత్వం నివేదిక తీసుకుంది.

ఆ తరువాత పొరుగు రాష్ట్రాల్లో ఈ పథకం అమలు తీరు పైన అధ్యయనం కోసం ముగ్గురు మంత్రులతో కమిటీ నియమించారు. ఇప్పటికే మంత్రులు తెలంగాణ, కర్ణాటకలో పర్యటించి ఈ పథకం అమలును పరిశీలించారు. అధికారులు ఇచ్చిన నివేదికలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలుచేస్తే మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగిపోతుందని, అదనంగా 2,000ల కొత్త బస్సులు అవసరమని అధికారులు అంచనా వేశారు. చాలాకాలంగా ఉద్యోగ నియామకాలు లేక, పదవీ విరమణల కారణంగా ఆర్టీసీలో డ్రైవర్ల కొరత వేధిస్తోంది. కొత్తగా 3,500 మంది వరకు డ్రైవర్ పోస్టులు భర్తీ చేయాలని నివేదికలో పేర్కొన్నారు.

ఆర్టీసీ పై భారంమహిళలకు ఉచిత ప్రయాణం అమలుతో ఆర్టీసీకి నెలకు రూ.250 నుంచి రూ.260 కోట్ల వరకు రాబడి కోల్పోనుంది. ఈ మొత్తాన్ని ప్రభుత్వం ప్రతినెలా సర్దుబాటు చేయాల్సి ఉంటుందని తేల్చారు. ప్రస్తుతం ఆర్టీసీకి ప్రతినెలా వచ్చే రాబడిలో 25 శాతం అంటే దాదాపు రూ.125 కోట్లను సర్కార్ తీసుకుంటోంది. ఇకపై ఆ మొత్తాన్ని ప్రభుత్వం తీసుకోకూడదని, అలాగే మిగిలిన రూ.125 నుంచి రూ.135 కోట్లను అదనంగా ప్రభుత్వమే, ఆర్టీసీకి చెల్లించాల్సి ఉంటుందని అంచనా వేస్తున్నారు. దీంతో, కొత్త సంత్సరంలో ఈ పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం ముందస్తు కరసరత్తు చేస్తోంది. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత ఈ పథకం పైన అధికారికంగా నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

# ఇవేం ఎండల్రా సామి ఏపీలో అక్కడ అత్యధిక ఉష్ణోగ్రత

**చిత్తూరు :**ఏపీలో రోజురోజుకూ ఎండ తీవ్రత అధికమౌతోంది. ఉక్కపోత జనాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. నడి వేసవి రాకముందే రోళ్లు పగిలేలా ఎండలు కాస్తోన్నాయి. ప్రజలు రోడ్ల మీదికి రావాలంటే హడలిపోయే పరిస్థితి నెలకొంది. ఇది ఇప్పట్లో ఆగేలా కనిపించట్లేదు. మున్ముందు ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రత దిమ్మతిరిగేలా చేస్తోంది. రికార్డుస్థాయిలో టెంపరేచర్ నమోదవుతోంది. 40 డిగ్రీల ఎండ కాయడం సాధారణమైపోయింది. చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు దాదాపు అన్ని ప్రాంతాల్లో కూడా 40 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదవుతోంది. ఈ ఎండలకు వడగాల్పులు తోడవుతున్నాయి. వేడి గాలులు మరింతగా జనాన్ని ఇబ్బందులకు గురి చేస్తోన్నాయి. ప్రత్యేకించి



రాయలసీమ జిల్లాల్లో వేడిగాలులు, ఉష్ణోగ్రత పంజా విసురుతున్నాయి. ఏప్రిల్, మే నెలల్లో ఎండ తీవ్రత 45 నుంచి 47 డిగ్రీల వరకు ఉండొచ్చనే అంచనాలు వ్యక్తమౌతోన్నాయి. మంగళవారం నంద్యాల, కర్నూలు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. నంద్యాల జిల్లాలోని పెద్ద దేవళాపురంలో 42.7 డిగ్రీలు, కర్నూలు జిల్లా ఉలిందకొండలో 42.6 డిగ్రీల మేర పగటి ఉష్ణోగ్రత రికార్డయింది. కడప జిల్లా ఖాజీపేటలో 41.8 డిగ్రీల మేర టెంపరేచర్ నమోదైనట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. నేడు మొత్తం 58 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉంది. ఇందులో శ్రీకాకుళం జిల్లా-13, విజయనగరం-18, పార్వతీపురం మన్యం-14, అల్లూరి సీతారామరాజు-3, కాకినాడ-2, తూర్పుగోదావరి-7, ఏలూరు-1 మండలాలు ఉన్నాయి. ఆయా చోట్ల వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. గురువారం కూడా దీని తీవ్రత కొనసాగుతుందని, 37 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని అన్నారు. ఎండ తీవ్రత సమయంలో జనం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఒత్తిడి నీ అధిగమించి పరీక్షలకు సిద్ధం కావాలి పెద్దపల్లి డీసీపీ కరుణాకర్





**ఓదెల: మార్చి 19** పెద్దపల్లి జిల్లా పోలీసులు మీకోసం లో భాగంగా ఓదెల మండలంలోని పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ - విద్యార్థులకు అవగాహన సదస్సు, ప్యాడ్స్, పెన్స్ పంపిణి కార్యక్రమం ను ఉన్నత అధికారుల ఆదే శాల మేరకు పోత్కపల్లి పోలీస్ ఆధ్వర్యంలో ఓదెల జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ హాజరై విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడ్లడడం జరిగింది. పరీక్ష సామగ్రి పరీక్ష ప్యాడ్స్, కంపాస్ బాక్స్, పెన్స్ ను డిసిపి కర్ణాకర్,పెద్దపల్లి ఎసిపి కృష్ణ,చేతుల మీదుగా అందజేశారు.సందర్బంగా డీసీపీ మాటా ్లడుతూ.. పరీక్షల సమయం దగ్గర పడే కొద్ది విద్యార్థులలో ఆందో ళన ఉంటుందని, భయం ఆందోళన విడి ఆత్మవిశ్వాసం ఉంటే అంతిమ విజయం మీ సొంతం అని డిసిపి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు నిర్భయంగా ఎలాంటి భయాలకు, ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో వార్షిక పరీక్షలు రాయాలని సూచించారు.ఒత్తిడిని అధిగమించి ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులందరూ వ్యవ సాయం మీద ఆధారపడిన కుటుంబాలకు సంబంధించిన విద్యార్థులే ఉంటారు.వారందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసిస్తారు. వారికి సహకారంగా పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసి, వార్షిక పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. పదవ తరగతి అనేది జీవితంలో ఒక మొదటి మెట్టుగా భావించి చదువు చెప్పిన గురువులకు, కన్న తల్లిదండ్రులకు మనం పుట్టి పెరిగిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేద నకు గురికాకూడదని, మంచి ఆలోచనతో చదువుకోవాలని డీసీపీ సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి ఏసిపి కృష్ణ, సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి,
పోత్కపల్లి ఎస్సై ధీకొండ రమేష్, సిబ్బంది, వై రమేష్ ఎంఈఓ,హరి ప్రసాద్ జిహెచ్ ఎంఈఓ జి అంజన్ కుమార్, అనిత సైకియాట్రిస్ట్, లక్ష్మీనా రాయణ ఇన్చార్జ్ హెచ్ఎం జెడ్ పి హెచ్ ఎస్ ఓదెల, బి సాంబ య్య, , ఎన్ ఏసుదాసు, వై రమేష్, జె సర్వోత్తమ్ రెడ్డి ఇన్చార్జి హెచ్ఎం జడ్.పి.హెచ్.ఎస్ గుంపుల, జి శ్రీనివాస్, ప్రిన్సిపల్ మో డల్ స్కూల్, కే జ్యోతి కేజీబీవీ స్కూల్ ఓదెల, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## 32వ డివిజన్లో కమ్యూనిటీ హాల్ ( గ్రంథాలయం) కి భూమి పూజ చేసిన స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి



**వరంగల్ జిల్లా. మార్చి. 19.**
:వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ.-మురళీధర్ రావు సహకారంతో స్థానిక కార్పొ రేటర్ పల్లం పద్మ రవి చేతుల మీదు గా ఎస్ ఆర్ ఆర్ తోట బొడ్రాయి సమీపంలో కమ్యూనిటీ హాల్ (గ్రంథాలయ) భవన నిర్మా ణానికి దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయ అర్చ కులు పాల కుర్తి ఆంజనేయ శర్మ భూమి పూజ చేయడం జరిగింది. అదేవిధంగా భవన నిర్మా ణానికి ముగ్గు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ..డివిజన్ ని అన్ని విధాల అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్తామని విద్యార్థులకు, విద్యావంతులకు, నిరుద్యోగులకు అందరికీ అందుబాటులో ఉండే విధంగా గ్రంథాలయాన్ని త్వరగా నిర్మించి ,అందరికీ అందు బాటులోకి తీసుకొస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముని సిపల్ అధికారులు ఏఈ ముజామిల్. గ్రంథాలయ కమిటీ సభ్యులు, మాజీ కార్పొరేటర్ కత్తెర సాల వేణుగోపాల్, డివిజన్ అధ్యక్షులు సందీప్,డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్య కర్తలు,స్థానిక ప్రజా ప్రతినిధులు డివిజన్ పెద్దలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చదువుకోవాలని ఆసక్తి ఉన్న పేద పిల్లలకు ఈ ట్రస్ట్




**కౌటాల :మార్చ్ 19 :**
కౌటాల మండలం లో జన భావిత చారిటబుల్ ట్రస్టు బుధవారం ప్రారంభించడం జరిగింది. పోరంబోత్సవానికి విచ్చేసిన కౌటాల మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ హనుమంతు, అడ్వకేట్ అశోక్ కుమార్, అడ్వకేట్ దివాకర్, జేమ్స్ ఫాదర్ కౌటాల ప్రజాప్రతినిధులు అదేవిధంగా కౌటాల మండల ఉన్నతాధికారులు పాల్గొనడం జరిగింది. జనభవిత చారిటబుల్ ట్రస్ట్ కి చైర్మన్ గా వరలక్ష్మి జాడే ఫౌండర్ గా, చంద్రశేఖర్ జాడే ప్రెసిడెంట్ గా, డాక్టర్ సురేష్ ఉండడం జరిగింది. జనభావిత చారిటబుల్ ట్రస్ట్ గురించి జాడే చంద్రశేఖర్ మాట్లాడుతూ.. సామాజిక సేవా కార్యక్రమాలలో జన భావిత చారిటబుల్ ట్రస్టు ముందుంటుందని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా పేదల కుటుంబాలలో చదువుతూనే విద్యతోనే వెలుగులు వస్తాయని తెలపడం జరిగింది. పేదవారి కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలంటే విద్య ఎంతో అవసరమని చెప్పడం జరిగింది.ఈ జనభావిత చారిటబుల్ ట్రస్ట్ కి కుల - మత భేదాలు లేకుండా పేదవారి పిల్లల కోసం ఈ ట్రస్ట్ ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

## మహా ధర్నాను జయప్రదం చేయండి సీఐటీయూ పిలుపు

**జోగులాంబ గద్వాల.అల్లంపూర్ మార్చి 19** అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మార్చి 21న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ వెంకటస్వామి వివి నరసింహ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణం హమాలి ట్రాన్స్ పోర్ట్ బీడీ రంగం వంటి అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని. ఇందిరా పార్క్ లో జరిగే ధర్నాకు కార్మిక వర్గం అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం మరియు వలస కార్మికుల చట్టం రద్దవుతాయని .రాష్ట్ర వెల్ఫేర్ బోర్డులు నిర్వీర్యమై భవన




నిర్మాణ కార్మికులకు ప్రస్తుతం అందుతున్న పథకాలు కూడా రద్దు అవుతాయని అన్నారు. అడ్డామీద హామాలిలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పోరాడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వారి సంక్షేమం కోసం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12 వేల రూపాయల ఇస్తామని ఆటోనగర్ లు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేస్తామని. ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కారని విమర్శించారు. బీడీ కార్మికులకు 2014 కటాఫ్ తేదీని తొలగించి 4000 భృతి ఇస్తామని బీడీ కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా నూతన కార్మిక చట్టాల ద్వారా కార్మిక హక్కులను కాల రాయాలని చూస్తున్నారని విమర్శించారు. అందుకే హమాలి ట్రాన్స్పోర్ట్ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని .బీడీ కార్మికులకు జీవన భృతి కనీస వేతనాల జీవో విడుదల చేయాలని. భవన నిర్మాణ కార్మికులకు అడ్వైజరీ కమిటీని నియమించి బోర్డు నిధులను అర్హులైన కార్మికులకు ఖర్చు చేయాలని తదితర డిమాండ్లతో చేపడు తున్న ఈ మహా ధర్నా కార్యక్రమానికి జిల్లా నుండి కార్మిక వర్గం అధిక సంఖ్యలో హాజరై జయప్ర పదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ. హమాలీ సంఘం ఉపాధ్యక్షుడు నరేష్. వీరేష్ .నాయకులు రామాంజనేయులు. రామకృష్ణ. బద్రి .పాల్గొన్నారు

## గుండెపోటుతో జల్లి గ్రామానికి చెందిన విద్యార్థి మృతి



**చెన్నారావుపేట: 19 మార్చి :** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,జల్లి గ్రామానికి చెందిన పింగిలి అశ్వంత్ రెడ్డి బుధవారం గుండెపోటుతో మరణించాడు. వివరాల్లోకి వెళితే జల్లి గ్రామానికి చెందిన పింగిలి రజినీకర్ రెడ్డి-నవతల కుమారుడు పింగిలి అశ్వంత్ రెడ్డి బుధవారం ఉదయం గుండెపోటు రావడంతో స్థానిక హాస్పిటల్కు తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. మృతుడు విద్యార్థి నర్సంపేట డివిజన్లోని మదర్స్ ల్యాండ్ స్కూల్లో 10వ తరగతి చదువు తున్నాడు.ఈ నెల 21న పదవ తరగతి బోర్డు పరీక్షలు రాయల్సి ఉండగా ఇంతలోనే విద్యార్థి మృతి చెందాడు. కుమారుడు పదవ తరగతి పరీక్షల్లో ఉత్తన్నత మార్కుల సాధించి గొప్ప స్థాయికి ఎదుగుతాడని కోటి ఆశలతో ఉన్న తల్లిదండ్రులకు శోకాన్ని విడిచి వెళ్లాడు. తమతో చదివిన మిత్రుడు ఇప్పుడు వారితో లేడన్న మాట విద్యార్థుల్లో తీరని లోటుగా మిగిలింది. ఘటనపై కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు, నాయకులు విషాదకరంగా మారారు.

## వాంకిడి: ప్రమాదపు గుంతలను తొలగించాలి: సమాచార హక్కు రక్షణ చట్టం -2005 జిల్లా జాయింట్ సెక్రెటరీ



**కొమరం భీం జిల్లా: వాంకిడి మార్చి 19,**
:కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామానికి చెందిన రహదారి రోడ్డుకు కొన్ని చోట్ల ఇరువైపులా ప్రమాదపు గుంతలు అలుముకుని ఉన్నాయని, గుంతల వల్ల వాహనదారులకు,ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని జిల్లా సమాచార హక్కు రక్షణ చట్టం-2005 జాయింట్ సెక్రెటరీ కె సురేష్ తెలియజేశారు.ప్రయాణ సమ యంలో సైడ్ తీసుకునే టప్పుడు పాదచారులకు, వాహనదారులకు ప్రమాదం పొంచి ఉందని అధికారులు స్పందించి ప్రమాదపు గుంతలను పూడ్చాలని అధికారులను కోరారు. లేనియెడల వాహనదారులకు,ప్రజలకు రోడ్డు ప్రమాదాలు జరిగి పరిస్థితులు లేకపోలేదని తెలిపారు.

## ఎస్సి వర్గీకరణ బీసీల రిజర్వేషన్లు చరిత్రాత్మకం

**-మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్**



**చెన్నారావుపేట: 19 మార్చి :**ఎస్సి వర్గీకరణ బీసీ ల రిజర్వేషన్లు చరిత్రాత్మకమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు. బుధవా రం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సయ్య గౌడ్ ఆధ్వర్య ంలో కాంగ్రెస్ కార్యాలయం వద్ద ఎస్సీ వర్గీకరణ బిల్లును, బిసిలకు 42% రిజర్వేషన్ అసెంబ్లీలో ఆమోదించిన శుభసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసన సభ్యులు ఎమ్మెల్యే దొంతిమాధవరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం బాణా సాంచ పేల్చి అరటి పండ్లు పంపిణీ చేసి సంబరాలు చేశారు.ఈ సందర్భంగా భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూ: ఎస్సి వర్గీకరణ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అసెంబ్లీలో ప్రకటించి ఆమోదించడం దేశ చరిత్రలో మొదటి రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమే అని, బిజెపి, బీఆర్ఎస్ లకు బీసీల పట్ల చిత్త శుద్ధి ఉంటే వచ్చే ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించి బీసీలకి ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమములో జిల్లా కార్యదర్శి మోగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాధు మధు సుధన్ రెడ్డి, మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి, మాజీ సర్పంచ్ తూటి పావని, రమేష్, బండి హరీష్, ఆవుల రాములు, అమీరొద్దీన్, అశోక్, వీరయ్య గౌడ్, మల్లారెడ్డి, రమేష్, నారాయణరెడ్డి, ఈశ్వర్, భద్రయ్య, రాజేందర్, కట్టస్వామి, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని అందించటానికి చర్యలు చేపట్టాలి

**ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి**



**ఉమ్మడి ఆదిలాబాద్:మార్చి 19,**
:ఆదిలాబాద్ జిల్లా గుడి హత్నూర్ మండలంలో ఆదివాసి గ్రామాలలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, నీళ్ళ సమస్య ఉన్నచోట ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని అందించటానికి అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని,ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి తెలిపారు. ఆనేక గ్రామాలలో మిషన్ భగీరథ పైపులు చెడిపోయి నీరు అందటం లేదని చెడి పోయిన వాటికి మరమత్తులు చేపట్టి నీటి కొరత లేకుండా చూడాలని, గ్రామ పంచాయితీల పరిధిలో గల గ్రామాలకు పంచాయతీల వద్ద గల ట్రాక్టర్లతో నీటిని అందించటానికి అధికారులు చర్యలు తీసుకోవాలని నీటి వినియోగంపై మరియు ఇంకుడు గుంతల ఆవశ్యకత గురించి అవగాహన కల్పించే విధంగా అధికారులు చూడాలని ఆయన అన్నారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున బయటికి వెళ్ళినపుడు ప్రజలు తప్పకుండా నెత్తిపై తెల్లని గుడ్డను వేసుకోవాలనీ, దాహం వేసినపుడు తగినంత నీటితో పాటు ద్రవ పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలన్నారు.ఇట్టి సమస్యలు త్వరితగాతిని పరిస్కారం చేయాలనీ దౌలత్ రావు మోకాశి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా కోనాపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం



**చెన్నారావుపేట: 19 మార్చి**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మం డలం, కోనాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీన రసింహస్వామి జాతరలో భాగంగా చివరి రోజు మంగళవారం సాయంత్రం రథోత్సవ కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సాయంత్రం గ్రామం నుండి ట్రాక్టర్ పై గుర్రం రథంతో డీజే పాటలతో గ్రామస్తులు గ్రామ శివారులోని గుట్టపైకి చేరుకొని అనంతరం స్వామివారిని ప్రత్యేక బండిలో గుట్ట చుట్టూ లక్ష్మీ నరసింహ స్వామి నామస్మరణతో గ్రామస్తులంతా కలిసి రథోత్సవాన్ని నిర్వహించారు. జాతర ముగింపు తర్వాత బుధవారం గ్రామస్తులు మరియు చుట్టుపక్క గ్రామాల ప్రజలు వనభోజనాలకు స్వామివారి గుట్ట వద్దకు వెళ్లి కోళ్లు, గొర్రెలతో వారి చెల్లించుకున్నారు.ఈ జాతర సందర్భంగా పలు కార్యక్రమాలకు దాతలుగా వచ్చినటువంటి భక్తులకు, సహకరించిన గ్రామస్తులకు, యువకులకు, మహిళలకు మరియు చుట్టుపక్క గ్రామాల ప్రజలకు కోనాపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కమిటీ ధన్యవాదాలు తెలిపారు. అలాగే గుడి నిర్మాణంలో భాగంగా సహాయ సహకారాలు, విరాళాలు, అందించిన భక్తులందరికీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని ఆలయ అర్చకులు శ్రీవకృష్ణచార్యులు దీవించారు.

## కోనాపురం ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు



**చెన్నారావుపేట: 19 మార్చి**
వరం గల్ జిల్లా, చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు తెలిపారు.అలాగే పదో తరగతి పూర్తి చేసుకుని పాఠశాల నుండి బయలుదేరే విద్యార్థులు 9వ తరగతి విద్యార్థులను పదో తరగతికి ఆహ్వానించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల హెచ్ఎం రవీందర్ మాట్లాడుతూ: పదో తరగతి విద్యార్థులు బోర్డు పరీక్షల్లో ఉత్తీర్ణత మార్కులు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మరియు గ్రామానికి గొప్ప పేరును తేవాలని కోరారు.పాఠశాల నుంచి పదవ తరగతి విద్యార్థులు వెళ్తున్న సందర్భంగా విద్యార్థులను ఇకపై రాసే ప్రతి రాత పరీక్షల్లో విజయతలిగా నిలవాలని, ప్రతి నిర్ణయాన్ని ఆలోచించి తీసుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఉన్నత స్థాయికి ఎదగాలని దానికి అనుగుణంగా విద్యార్థులు గొప్ప లక్ష్యాలను పెట్టుకొని వాటిని అధిరోహించడానికి నిరంతరం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జయ ప్రకాష్, శ్రీదేవి, రమేష్, శ్రీనివాస్, నాగమణి, అశోక్, జావిద్, పాఠశాల అమ్మ కమిటీ చైర్మన్ రమ, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# థాంక్ యూ బాబన్నా

షాద్ నగర్‌లో 700 మందికి పైగా ఉచితంగా చావా సినిమా ప్రదర్శన



**షాద్ నగర్ మార్చ్19:**షాద్ నగర్ పట్టణంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబన్న ఆధ్వర్యంలో "చావా" సినిమా ఉచిత ప్రదర్శన ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో 700 మందికి పైగా ప్రజలు హాజరై సినిమాను వీక్షించి ఎంతో ఉత్సాహంగా స్పందించారు. అన్ని వర్గాల ప్రజలు ఈ ప్రత్యేక ప్రదర్శనను ఆస్వాదించడంతో పాటు, సినిమాలోని సందేశాత్మక అంశాలను మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు బీజేపీ నాయకులు ప్రశాంత్ ముదిరాజ్ బాబన్నకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల కోసం, సమాజ హితాన్ని దృష్టిలో ఉంచుకుని ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం నిజంగా అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో కూడా బీజేపీ నాయకత్వం ఇలాంటి గొప్ప సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఇంకా సంఘీ పరివార్ ప్రతినిధులు, ఇతర ప్రజాప్రతినిధులు, యువ నాయకులు పాల్గొని ప్రదర్శనను విజయవంతం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారంతా బాబన్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. షాద్ నగర్ పట్టణంలో బీజేపీ నాయకులు ప్రజల కోసం చేపడుతున్న ఈ సామాజిక కార్యక్రమానికి ప్రజల నుంచి విశేషమైన ఆదరణ లభించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.

## జిల్లా కేంద్రంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**తేదీ, మార్చి 19, 2025 నిర్మల్ :-** పట్టణంలోని శివాజీ చౌక్ (మంచిర్యాల చౌరస్తా) లో మున్సిపల్ అధికారులు బుధవారం ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజన్ హైమద్ తో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ప్రజలకు కలెక్టర్ మంచినీటిని అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్ మాట్లాడుతూ, పట్టణంలో బస్టాండ్, ప్రధాన కూడళ్ళు, మార్కెట్లు, జనసంచారం అధికంగా ఉన్న ప్రదేశాల్లో విరివిగా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలంతా చలివేంద్రాలను వినియోగించుకోవాలని తెలిపారు. ఎండలు విపరీతంగా ఉన్నాయని, వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, అర్బన్ తహసిల్దార్ రాజు, మున్సిపల్ డిఈ హరిభువన్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆరోగ్య కేంద్రాలకు జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికెట్ రావడంపై అభినందనలు తెలియజేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**తేదీ, మార్చి 19, 2025 నిర్మల్ :-** జిల్లాలోని నాలుగు ప్రభుత్వ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలకు జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికెట్ లభించిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సిబ్బందికి కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. జిల్లాలోని సారంగాపూర్ మండలం చించోలి.బి, లక్ష్మణచందా మండలం మల్లాపూర్, ముధోల్ మండలం తరోడ, బాసర మండలంలోని కౌట నాలుగు ఆరోగ్య కేంద్రాలకు ఈ జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికెట్లు లభించినట్లు తెలిపారు. జాతీయ స్థాయి బృందం అన్ని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను సందర్శించి, పలు నాణ్యత ప్రమాణాలను బేరీజువేసి ఉత్తమ నాణ్యత ప్రమాణాలు గల ఆరోగ్య కేంద్రాలుగా గుర్తింపును ఇచ్చినట్లు తెలిపారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు తమ పనితీరు కనబరిచి భవిష్యత్తులో మరిన్ని ప్రోత్సాహకాలు, అవార్డులు అందుకోవాలని కలెక్టర్ అభిలాష్ అభినవ్ ఆ ప్రకటనలో తెలిపారు.

## తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్




**నారాయణపేట్ జిల్లా :**నారాయణపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మరియు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ రామ్ కిషన్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చి పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వచ్చిన రోగులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా వారికి మెరుగైన వైద్య సేవలు అందించడమే మన యొక్క లక్ష్యం అని అక్కడ ఉన్న ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో డాక్టర్ జె చంద్రమోహన్, డిప్యూటీ మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ ఆదిత్య గౌడ్, యూనియన్ ప్రెసిడెంట్ కవిత, జనరల్ సెక్రెటరీ బి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరీ నవిత, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి షబ్బీర్, ఓం ప్రకాష్ రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జ్ విజయకుమార్, హనుమంతు, ఈసీ మెంబర్స్ నరేందర్ రెడ్డి, పల్లవి, నాగరాజు, కిరణ్ కుమార్, జమున తదితరులు పాల్గొన్నారుఆవిష్కరణ నారాయణపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మరియు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ రామ్ కిషన్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చి పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వచ్చిన రోగులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా వారికి మెరుగైన వైద్య సేవలు అందించడమే మన యొక్క లక్ష్యం అని అక్కడ ఉన్న ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో డాక్టర్ జె చంద్రమోహన్, డిప్యూటీ మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ ఆదిత్య గౌడ్,
యూనియన్ ప్రెసిడెంట్ కవిత, జనరల్ సెక్రెటరీ బి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరీ నవిత, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి షబ్బీర్, ఓం ప్రకాష్ రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జ్ విజయకుమార్, హనుమంతు, ఈసీ మెంబర్స్ నరేందర్ రెడ్డి, పల్లవి, నాగరాజు, కిరణ్ కుమార్, జమున తదితరులు పాల్గొన్నారు

# పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో కులవివక్షపై ప్రతిఘటన పోరాటాలు
# బడ్జెట్ కాగితాల్లోనే పెంచుతూ ఖర్చును తుంచుతారా

**కేవీపీఎస్ జిల్లాస్థాయి సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు**




**:-మరిపెడ :**నేటి ఆధునిక యుగంలో కూడా గ్రామ సీమల్లో కులవివక్ష అంటరానితనం ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కొనసాగుతుందని దీనిని సహించబోమని ఏప్రిల్ నెలలో జరుగు ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం మహబూబాబాద్ పెరుమాండ్ల జగన్నాథం భవన్ లో కెవిపిఎస్ జిల్లా స్థాయి సమావేశం కేవీపీఎస్ జిల్లాఉపాధ్యక్షులు చీపిరి యాకయ్య అధ్యక్షతన జరిగిందిముఖ్యఅతిథిగా హాజరైన కేవీపీఎస్ రాష్ట్ర ప్రదాన టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరంలో 3.04965 కోట్ల రూ. లతో నేడు బడ్జెట్ పెట్టిందని షెడ్యూల్డ్ కులాల సంక్షేమం క్రింద 40.232 కోట్ల రూ. లు కేటాయించిందని ఈ బడ్జెట్ ప్రతి ఏటా కాగితాల్లోనే అంకెలు పెరుగుతున్నాయని ఖర్చు మాత్రం తుంచుతున్నారని విమర్శించారు బడ్జెట్లో కేటాయించిన ప్రతి పైసలు దళిత సంక్షేమం కోసం ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు గత ఏడాది ఖర్చు చేయని బడ్జెట్లో ఈ ఏడాది బడ్జెట్ తో క్యారీ ఫార్వర్డ్ చేసి ఖర్చు చేయాలన్నారు నేటికి దళితులకు గుడి ప్రవేశం లేని గ్రామాలు, బతుకమ్మ ఆడనీయని గ్రామాలు, క్షవరం చేయకపోవడం,దసరా పండుగ సందర్భంగా జమ్మి ఆకు తెంపారని దాడి, హొటళ్ళలో రెండు గ్లాసుల పద్ధతి, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే విద్యార్థులు తినకపోవడం రచ్చబండ మీద కూర్చొనియ్యక పోవడం వంటి కులవివక్ష రూపాలు కొనసాగున్నాయని చెప్పారు పట్టణాల్లో దళితులకు ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదన్నారు ఇంకా అనేక రూపాల్లో కుల వివక్ష అంటరానితనం కొనసాగు తుం దన్నారు వీటన్నిటిని పారద్రోలటానికి ఉన్న చట్టాలు జీవోలు రాజ్యాంగబద్ధమైన హక్కులను పాలకవర్గాలు అమలు చేయడంలేదన్నారు ఈ వివక్ష రూపాలపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్మించాలన్నారు ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా కేవీపీఎస్ ప్రకటించి పూలే అంబేద్కర్ జన జాతరలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు కుల వివక్ష అంటరానితనం ఎక్కడ కొనసాగితే అక్కడ ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటం నిర్మించాలన్నారు కులవివక్ష అంటరానితనాన్ని సమూలంగా నిర్మూలనకు కేవీపీఎస్ సన్నద్ధం అవుతుందన్నారు కులవివక్ష అంటరానితనం కుల దురహంకారహత్యలు సాంఘిక బహిష్కరణలు జోగిని వ్యవస్థ ఇలాంటి వాటిని పారద్రోలటానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, రాజ్యాంగ హక్కులు, చట్టాలు అమలుకోసం ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు నల్గొండ జిల్లా కోర్టు ప్రణయ్ హత్య కేసులో ఇచ్చిన తీర్పుపట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు రాష్ట్రంలో జరిగిన 128 కుల దురహంకార హత్యల్లో బలైన వారందరికీ నివాళులర్పించారు. కుల దురహంకార హత్యలకు పాల్పడిన ప్రతి ఒక్కరికి నల్గొండ జిల్లా కోర్టు మాదిరిగే తీర్పులు రావాలని ఆకాంక్షించారు రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా కులాంతర వివాహితులు రక్షణ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు .సామాజిక ఉద్యమ ప్రతిఘటన పోరాటాలను సామూహికంగా పౌర సమాజం కూడా బలపరచాలని ఆయన కోరారు
కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ కేవీపీఎస్ పోరాటాల ఫలితంగా రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం జస్టిస్ పున్నయ్య కమిషన్ నాటి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు జిల్లాలో కులవివక్ష అంటరానితనంపై ప్రతిఘటన పోరాటాలు నిర్వహించామన్నారు నేటికీ చాప కింద నీరు లాగా కులవివక్ష కొనసాగుతుందని ఈ వివక్షను రూపుమాపడానికి నేటి చదువుకున్న విద్యావంతులు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు నూటికి 55 శాతం ఉన్న దళిత గిరిజనులు ఈ జిల్లాలో వివక్షకు అణిచివేతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కుల వివక్ష పై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలకు పూర్తిస్థాయిలో అందరూ సహకరించాలని కోరారు
కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి మాట్లాడుతూ
జిల్లాలో కూడా ఇంకా కొన్ని గ్రామాల్లో దేవాలయ ప్రవేశం లేకపోవడం వంటి కులవివక్ష కొనసాగుతుందన్నారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా ప్రకటించుకొని వారి స్ఫూర్తితో కులవివక్షపై ప్రతిఘటన పోరాటాలు నిర్మిస్తామని చెప్పారు. జిల్లాలో అన్ని రాజకీయ పార్టీలు సంఘాలు సహకరించాలన్నారు కుల వివక్ష అంటరానితనం నేటికీ కొనసాగుతుండటం మన దేశం యొక్క హీనస్థితికి అద్దంపడుతుందన్నారు యువతరం ఇలాంటి సామాజిక రుగ్మతులను పారద్రోలటానికి సంసిద్ధం కావాలన్నారు కులదురహంకార హత్యలకు భావితరం బలవుతుందని చెప్పారు .ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య చింత ఎల్లయ్య మందుల మహేందర్ మందుల యాకూబ్ జిల్లా కమిటి సభ్యులు పెంట్రుక వెంకట్రాములు సోమారపు ఎల్లయ్య నిడిగొండ చంటి సదువాల అనిల్ కుమార్ శేషం ప్రశాంత్ మచ్చ వెంకన్న కొమ్ము శ్రీను సూర్ణపు రాజు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల కోసం భవిత సెంటర్లలో ప్రత్యేక శిక్షణ
# జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**/ నారాయణపేట్ జిల్లా** :ు-ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత ఉపకరణాలను పంపిణీ చేసిన కలెక్టర్
ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం భవిత సెంటర్లలో ప్రత్యేకమైన శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో బుధవారం భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ (అలిమ్ కో) సమగ్ర శిక్ష సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఏర్పాటు చేసిన ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. భవిత సెంటర్ల లో ఇస్తున్న ప్రత్యేక శిక్షణ దివ్యాంగ విద్యార్థుల తల్లితండ్రులు ఉపయోగించుకొని వారికి జీవన నైపుణ్యాలు నేర్పించాలని అన్నారు. భవిత సెంటర్లలో వారానికి ఒకసారి ఫిజియోథెరపీ సేవలు అందిస్తారని దీనిని దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు ఉపయోగించు కోవాలని తెలి పారు. దివ్యాంగ విద్యార్థులు ఏ విషయంలో కూడా తక్కువ కాదని వారికి ప్రత్యేకమైనటువంటి నైపుణ్యాలు పుట్టుకతోనే వస్తాయని వారిలో గల సృజనాత్మకతను నైపుణ్యాలను గుర్తించి వెలికి తీస్తే వారు చాలా ప్రతిభావంతులుగా మారుతారని కలెక్టర్ చెప్పారు. అంగ వైకల్యం కలిగిన ఎంతోమంది వారి యొక్క వైకల్యాన్ని జయించి జీవితంలో అత్యున్నత స్థానాలలో స్థిరపడ్డారని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను ఓపికతో సహనముతో పెంచి పెద్ద చేయాలని కోరారు. ప్రభుత్వం ద్వారా వారికి వచ్చేటటువంటి ప్రోత్సాహకాలను విద్యార్థులకు అందేలా తగు చర్యలు తీసుకొని వారిని సరిగ్గా పోషించాలని సూచించారు. గత ఆగస్టు 24న నిర్వహించిన అసెస్మెంట్ క్యాంపులో నుండి 85 మంది విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన పరికరాలకు కొలతలు తీసుకుని ఎన్నో లక్షల విలువైన ఉపకరణాలను బుధవారం జిల్లాకలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందని సీ ఎం ఓ రాజేందర్ తెలిపారు. కాలిపర్స్, వినికిడి యంత్రములు, ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, సిపి చైర్స్, ఎంఆర్ కిట్స్ మరియు రొలేటర్స్ దివ్యాంగులకు అందించారు.
కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు మాట్లా డుతూ.. భవితా సెంటర్లలో చదివే విద్యార్థులకు ఎన్టైటిల్మెంట్స్ స్టైఫండ్ ఎస్కార్ట్ అలవెన్సు రీడర్ అలవెన్స్ ఇస్తున్నామని, భవిత సెంటర్లలో ఫిజియోథెరపీ క్యాంపు స్పీచ్ థెరపీ క్యాంపులు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సేవలను ఉపయోగించుకొని విద్యార్థులకు భవిష్యత్తులో వారి జీవన నైపుణ్యాలను పెంపొందించుటకు కృషి చేయాలన్నారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ప్రతి సంవత్సరం సమగ్ర శిక్ష మరియు అలింకో ఆధ్వర్యంలో అసెస్మెంట్ క్యాంపు నిర్వహించి విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైనటువంటి ఉచిత సహాయ ఉపకరణాలను పంపిణీ చేస్తున్నామని అదేవిధంగా ఈ సంవత్సరం కూడా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ పంపిణి చేసిన ఉపకరణాలను సరిగ్గా వినియోగించుకొని విద్యార్థులకు గల వైకల్యాలను జయించి వారి లోపల ఆత్మస్థైర్యాన్ని పెంపొందించి వారి జీవితంలో అత్యున్నత స్థానాలలో స్థిరపడడానికి తల్లిదండ్రులు కృషి చేయాలని విద్యార్థులకు మంచి భవిష్యత్తును ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఉమాపతి, విద్యా శాఖ అధికారి నాగార్జునరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి బాలాజీ, అలింకో సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాధితులకు ఫోన్లు అందజేత
# ఎస్పీజిల్లా యోగేష్ గౌతమ్ ఐపి యస్




**సిఈఐఆర్ పోర్టల్ ద్వారా 47 మొబైల్ ఫోన్లు రికవారి, బాధితులకు అందజేత**
**మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సీఈఐఆర్ పోర్టల్ లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ ను సంప్రదించండి**
**మొబైల్ దొంగతనం చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయాలి**

**నారాయణపేట్ జిల్లా :**మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో కానీ సీఈఐఆర్ వెబ్ పోర్టల్ లో కానీ ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపి యస్ తెలిపారు. ఈరోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నందు గత రెండు నెలల్లో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న 47 మంది బాధితుల మొబైల్ ఫోన్లను కనిపెట్టి తిరిగి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.నూతన టెక్నాలజీ ఆధారంగా నారాయ ణపేట జిల్లా పరిధిలో మొత్తం 47 మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరిగింది వాటి విలువ సుమారు 07 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. మొబైల్ ఫోన్లను బాధితులకు ఈరోజు అప్పగించడం జరిగింది. మొబైల్ దొంగతనం చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని ఎస్పీ గారు పోలీసు అధికారులకు తెలిపారు. ప్రజలు ఎవరు పాత మొబైల్ ఫోన్ల ను కొనరాదు అని ఎస్పి గారు విజ్ఞప్తి చేశారు. మొబైల్ ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని నేరస్తులు దొంగలించిన మొబైల్ ఫోన్లను దుర్వినియోగం చేసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉంటూ వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు. మొత్తం 47 ఫోన్ లను నూతన టెక్నాలజీ సాయంతో ఐటి కోర్ పోలీసులు ట్రేస్ చేసి పట్టుకోవడం జరిగింది అందుకు ఐటి కోర్ కానిస్టేబుల్ రమేష్ ను ఎస్పీ గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఎన్ లింగయ్య, సిఐ లు శివ శంకర్, రాజేందర్ రెడ్డి, రామ్ లాల్, సైదులు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, మొబైల్ తీసుకున్న వారు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలపెండింగ్ వేతనాలు చెల్లించడంలో ప్రభుత్వానికి

# నిర్లక్ష్యం ఎందుకు బుద్దుల జంగయ్య



,షాద్ నగర్ మార్చ్19:మాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో పనిచేస్తున్నటువంటి కూలీల పెం డింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య డిమాండ్ చేశారు ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలో మన్ మర్రి గ్రామంలో జరుగుతున్న వాలు కట్టల ఉపాధి పనులను సిపిఐ షాబాద్ మండల కార్యదర్శి ఎన్ జంగయ్య గ్రామ కార్యదర్శి నర్సిములతో కలిసి పరిశీలన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పేదలకు పని దినాలు కావాలని దానికో చట్టం కావాలని పెద్ద ఎత్తున పోరాటం చేసి 2005లో ఎన్ఆర్ఈజీఎస్ ను సాధించడం జరిగిందని ఆయన తెలిపారు యూపీఏ గవర్నమెంట్ హయాంలో వచ్చిన ఈ పథకం పేదలకు వలసల నివారణ కోసం ఉపయోగపడ్డదని ఏ ఊరు కావూరు పనులు చేసుకుని ఊళ్లోనే ఉంటూ జీవనం సాగిస్తున్న పరిస్థితి ఉందని అట్లాంటి ఈ పథకం 2013 వరకు బ్రహ్మాండంగా పనులు జరిగాయని కానీ 2014లో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి పథకానికి నిధుల కోత విధించడం పథకాన్ని నిర్లక్ష్యం చేయడం ఉద్యోగులను తొలగించడం జరుగుతుందని భవిష్యత్తులో ఈ పథకాన్ని ఎత్తేసి దిశలో మోడీ ప్రభుత్వం ఆలోచన చేస్తుందని దీని అరికట్టాల్సిన బాధ్యత దేశ ప్రజల అందరిపై ఉందని ఆయన అన్నారు ఉదయమే లేచి పేదలు పనులకు పోతున్నారని ఎర్ర తెండలో పనులు చేస్తున్న వారికి కూలి గిట్టుబాటు కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు 200 రోజులు పనులు కల్పించి రోజు కూలి 700 ఇవ్వాలని దాంతోపాటు పనులు చేయడానికి పారా గడ్డపార ప్రభుత్వమే ఇవ్వాలని రవాణా సౌకర్యం కూడా కల్పించాలని మంచినీళ్లు పిల్లల ఆడిపించడానికి ఆయాలు నీడ కోసం టెంటు వైద్య కిట్టు తదిత సౌకర్యాలు అన్నీ కూడా ఉండాలని కానీ అవి ఏమీ లేవని వెంటనే అవన్నీ ఏర్పాటు చేయాలని పెండింగ్లో ఉన్న వేతనాలను కూడా వెంటనే కూలీల అకౌంట్లో వెయ్యాలి అనిఆయన డిమాండ్ చేశారు లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుందని సంబంధితఅధికారులను ప్రభుత్వాలను ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిక్షపతి వెంకటేష్ నర్సింలు నర్సింలు లక్ష్మమ్మ మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీకలు ఇఫ్తార్ విందులు

**కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలేం రాజ్**



**భద్రాద్రి కొత్తగూడెంబ్యూరో:**భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతీక అయిన భారత దేశంలో కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి జీవించి నప్పుడే సమాజంలో సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని కొత్తగూడెం సింగరేణి కాలరీస్ ఏరియా జనరల్ మేనేజర్ షాలేం రాజ్ అన్నారు. చుంచుపల్లి మండలం రుద్రంపూర్ లోని బుధవారం మస్జీద్ ఏ ఖుభాలో జమాతే ఇస్లామి హింద్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఒకరి పండుగలను మరోకరు గౌరవించుకోవాలని అన్నారు. కఠోరమైన ఉపవాసాలు మనిషిలో న్యాయం ధర్మం ఆప్యాయత అనురాగాలు పెంపోదిస్తాయని అని తెలిపారు. ఎవరైతే నీతి నిజాయితీ నైతికంగా ఉన్నతులో వారే నిజమైన దైవభీతి పరులని అన్నారు. అనంతరం ఎస్ ఓటు జీఎం కోటి రెడ్డి మాట్లాడుతూ మతాలు వేరైనా మనమంతా ఒక్కటే అని మంచి మానవతా విలువలు పెంచే కఠోరమైన ఉపవాసాలు పాటిస్తూ దేశ వాసులంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ ప్రార్థన చేయాలని కోరారు.జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు షేఖ్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో ఉపవాసాలు మనిషిలోని చెడులను దూరం చేసి ఆకలి అంటే ఏమిటో ఆచరణాత్మకంగా తెలుసుకుని సమాజంలోని నిరుపేదలను ఆదుకునే గుణం అలవడుతుందని అన్నారు. ఈ మాసంలోనే మానవ జీవిత మర్మాన్ని తెలిపే ఖురాన్ అవతరించిందని తెలిపారు. బోధనలకు అనుగుణంగా జీవించేలా రంజాన్ ఉపవాసాలు క్రమశిక్షణ నేర్పుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐ యన్ టి యు సి ఏరీయా ఉపాధ్యక్షుడు రజాక్, కరుణాకర్, వురి శంకర్, గూడెల్లి యాకయ్య, షమీం, ఆలం, సోనూ బాయ్, షబ్బీర్, రబ్బానీ, కరీం తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ తోఫా పంపిణి

**మద్దూరు, (మార్చి 19) :**మద్దూరు పట్టణ కేంద్రంలోని దమగన్ పూర్ గ్రామానికి చెందిన టిప్పు ప్రథమ చికిత్స కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం నిరుపేదలకు రంజాన్ తోఫా ( రేషన్ సరుకులు ) పంపిణీ చేశారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని దాదాపు 30 మంది కి నిరుపేద, వితంతు మహిళలకు రేషన్ సరుకులను అందజేశారు.

# చదువే గొప్ప సంపద



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**చదువే గొప్ప సంపద అని సింగరేణి కొత్తగూడెం ఏరియా ఎస్ ఓటు జీఎం కోటిరెడ్డి పేర్కొన్నారు.కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో గల రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని విద్యకు గల ప్రాముఖ్యతను వివరించారు. విద్య ద్వారానే సమస్తము సమకూరుతుందని చక్కగా చదివి పదవ తరగతి ఉత్తీర్ణత కావాలని తల్లితండ్రులను సంతోషపరచాలని కోరారు. గత సంవత్సరం 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 96 శాంతం ఉత్తీర్ణత సాధించగా ఈసారి కూడా మంచి ఫలితాలు సాధించాలని కోరారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమయ్యే అన్ని వసతులను కల్పించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎం.ప్రభుదయాల్ తెలిపారు. పరీక్షకు సంబంధించిన సకల మెటీరియల్ తో పాటు ప్రత్యేక శిక్షణ అందించి పరీక్ష సామాగ్రిని సైతం నేడు అందించినట్లు ఆయన తెలిపారు. ఆయా పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మ్యూజియమును పట్టాహాసంగా అలంకరించాలి

# ఐ టి డి ఏ, పి ఓ,, బి రాహుల్



**భద్రాచలం** :ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాల పెయింటింగ్ చిత్రాలతోపాటు గిరిజన వంటకాలకు సంబంధించిన స్టాల్స్ నిర్మాణం బాక్స్ క్రికెట్ గ్రౌండ్ పనులు శనివారం వరకు పూర్తి చేసి మ్యూజియమును విద్యుత్ కాంతులతో సర్వ సుందరంగా అలంకరి ంచాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఆయన సందర్శించి, బోటింగ్ ప్రదేశాలు బాక్స్ క్రికెట్ గ్రౌండ్, మ్యూజియం లోపల చిత్రీకరణ జరుగుతున్న పెయింటింగ్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామనవమి దగ్గర పడుతున్నందున శ్రీసీతారాముని కళ్యాణ వేడుకలు తిలకించడానికి వచ్చే భక్తులు తప్పనిసరిగా ట్రైబల్ మ్యూజియంను సందర్శించే విధంగా సన్నాహాలు చేస్తున్నందున, ఏ ఒక్క పని మిగలకుండా పూర్తిస్థాయిలో అన్ని పనులు పూర్తి కావాలని అన్నారు. ప్రస్తుతం చిన్నారుల బోటింగ్ సంబంధించిన పనులు చివరి దశలో ఉన్నాయని, బాక్స్ క్రికెట్ గ్రౌండ్ మరియు గిరిజనుల ఆచార వ్యవహారాలు వారి కట్టుబాట్లకు సంబంధించిన పెయింటింగ్ చిత్రాల పనులు శుక్రవారం లోగా పూర్తి కావాలని అన్నారు. సందర్శకులు సాంప్రదాయమైన గిరిజన వంటకాలు చవిచూడడానికి ఏర్పాటు చేస్తున్న స్టాల్స్ రేపటిలోగా పూర్తి కావాలని, అలాగే ప్రస్తుతం మ్యూజియంలో ఉన్న వాష్ రూమ్ టాయిలెట్స్ ఏమైనా రిపేర్లు ఉంటే వెంటనే పనులు ప్రారంభించాలని ఈఈ ట్రైబల్ చంద్రశేఖర్ కు ఆదేశించారు. ఇంకా ఏమైనా గిరిజన కల్చర్ కు సంబంధించిన పెయింటింగ్ చిత్రాలు ఖాళీగా ఉన్న ప్రదేశాలలో వేయించాలని, మ్యూజియం ప్రవేశద్వారం దగ్గర గిరిజన పల్లెల్లో ఉండే రచ్చబండ పెయింటింగ్ పూర్తిస్థాయి డిజైన్ గా వేయించాలని, స్వాగత ద్వారం పక్కన ఖాళీగా ఉన్న ప్రదేశంలో పార్కింగ్ పనులు ప్రారంభించాలని అన్నారు. అనంతరం గిరిజన కల్చర్ కు సంబంధించిన పెయింటింగ్ చిత్రాలను ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఎ సి ఎం ఓ రమణయ్య, డి ఈ హరీష్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, ఏ ఈ రవి, ఈవో జిపి శ్రీనివాస్, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ కు బీసీ సమాజం రుణపడి ఉంటుంది

**బీసీ రిజర్వేషన్లు పెంచడంపై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు**

**బయ్యారం క్రాస్ రోడ్లో ఘనంగా సంబరాలు**



**పినపాక :**విద్యా ఉద్యోగాలు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం కోట కేటాయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం బయ్యారం క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు పోడేం వీరయ్య, పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండల కార్యకర్తలతో కలిసి టపాసులు పేల్చి సంబరాలు జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... దేశ చరిత్రలోనే ఎక్కడ లేనివిధంగా బీసీలకు 42% రిజర్వేషన్లు పెంపుదల చేసిన కాంగ్రెస్ పార్టీకి బీసీ సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని, బీసీలకు ఆత్మగౌరవ ప్రతీకను అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీలు ఎల్లప్పుడు అండగా ఉంటారని అన్నారు. గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ పార్టీ బీసీలను పావులుగా వాడుకున్నదే తప్ప, బీసీల సంక్షేమానికి అభివృద్ధికి ఏమాత్రం బాటలు వేయలేదని విమర్శించారు. వచ్చే పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అధిక శాతం ప్రజలను చేకూరుతుందని , తద్వారా బీసీ సాధికార సాధిస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు రాజీవ్ యువ వికాసం పథకాలతో దేశం మొత్తాన్ని తెలంగాణ వైపు చూసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన సాగించారని కొనియాడారు. అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీకి రెండు కళ్లలాంటివని, మరో పాతికెళ్లు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీయే పరిపాలన కొనసాగిస్తుందని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నవ లిమిటెడ్ సామాజిక సేవలు నిరుద్యోగులకు వరం

**శిక్షణతో పాటు ఉపాధి వల్ల పేద కుటుంబాల్లో వెలుగులు**

**సేవలను కొనియాడిన ముఖ్య అతిథులు**

**మహిళా సాధికారత కేంద్రం తమ లాంటి వారికి ఎందరికో ఉపాధి కల్పిస్తుంది:భార్గవి**

**నవ మహిళా సాధికార కేంద్రంలో యోగ్యత పత్రాల ప్రధానం**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**నవ లిమిటెడ్ పాల్వంచ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఏర్పాటు చేసిన నవ మహిళా సాధికార కేంద్రం నందు డీటీపీ అండ్ టాలీ కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు యోగ్యత పత్రాల ప్రధాన బహుకరణ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముసుము రిసోర్సస్ లిమిటెడ్ జాంబియాప్రతినిధులు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సిక్వస్ ములెంగా అడ్వైసర్ ముసుము రిసోర్సస్ లిమిటెడ్ మ్ర అర్బనో ములెంగా మూటటి పాల్గొనడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ నవ లిమిటెడ్ సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. నవ లిమిటెడ్ చేపట్టిన సి ఎస్ ఆర్ కార్యక్రమాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని ఈ సందర్భంగా నవ యాజమాన్యాన్ని అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం నవ లిమిటెడ్ జనరల్ మేనేజర్ సి. ఎస్ ఆర్, ఎంజిఎం ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటివరకు నవ లిమిటెడ్ చేపట్టిన కారక్రమాల గురించి వివరించారు. మహిళా సాధికార కేంద్రం శిక్షణ ఇవ్వడమే కాకుండా శిక్షణ అనంతరం ఇక్కడ తయారైనా వస్తువులను వివిధ దేశాలకు కూడా ఎగుమతి చేస్తూ ఉపాధిని కల్పిస్తుందని తెలిపారు. డైరెక్టర్ బిజినెస్ డెవలప్మెంట్ నవ లిమిటెడ్ సివి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ నవ లిమిటెడ్ నందు శిక్షణ తీసుకున్న విద్యార్థినులను అభినధించారు. అలాగే తమ చుట్టూ ఉన్న యువతను కూడా శిక్షణ తీసుకునేలా చైతన్య పరచాలని కోరారు.టాలీ కోర్స్ లో శిక్షణ తీసుకున్న భార్గవి మాట్లాడుతూ మహిళా సాధికారత కేంద్రం తమ లాంటి వారికి ఎందరికో ఉచిత శిక్షణ అందిస్తూ ఉపాధి అవకాశాన్ని కల్పిస్తుందని తెలిపారు. అనంతరం అతిథులు చేతుల మీదుగా డీటీపీ టాలీ లో శిక్షణ తీసుకున్న విద్యార్థినిలకు యోగ్యత పత్రాలని అందచేశారు. తర్వాత ప్రతినిధులు వృత్తి విద్య కేంద్రం నవ భారత్ నేత్ర వేద్య కేంద్రం నవ భారత్ పాఠశాలలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్ శ్రీనివాసరావు టి.అరుణ బి.అరుణ కవిత శిరీష అముద రమేష్ రాజేశ్వరావు శ్రీకాంత్ రాజేష్ విద్యార్థినులు పాల్గొన్నారు.

# పరమేశ్వర్ థియేటర్లో చావా సినిమాని వీక్షించిన

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య, కక్కునూరు వెంకటేష్ గుప్తా బీజేపీ నేతలు**




**షాద్ నగర్ మార్చ్ 19:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ని పరమేశ్వరి సినిమా థియేటర్ లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య ఆధ్వర్యంలో చావ సినిమా ను సినిమా చూడడం జరిగింది. భారతదేశంపై మొఘల్ చక్రవర్తులు దండయాత్రను చత్రపతి శివాజీ తనయుడు శంభాజీ మరాఠీలు పౌరుషానికి యుద్ధానికి చావా సినిమా ద్వారా ప్రపంచానికి తెలియజేసినందుకు ధన్యవాదాలు తెలిపిన అందేబాబయ్య. ఈ కార్యక్రమంలో కక్కునూరి వెంకటేష్ గుప్తా, కమ్మరి భూపాల్ చారి,అమలాపురం నరసింహ ప్యాట అశోక్ ,కందురీ మనోహర్ రెడ్డి వంశీకృష్ణ, మాల్ చల్ మురళి, మఠం రుషికేష్, ప్రశాంత్ ముదిరాజ్ పిట్టల సురేష్ దొడ్ల వెంకటేష్ ఎల్ రఘుగౌడ్ ,రొల్లి .మాధవి, బోయ కుర్మయ్య,, హరి భూషణ్ అరవింద్ కొమరబండ శ్రీశైలం సత్యనారాయణ,మాణిక్యం, అమలాపురం నరసింహుగౌడ్,రఘు రాం గౌడ్,మధుసూదన్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తి తీరుస్తున్న మాజీ ఎంపిటిసి



**మద్దూరు, (మార్చి 19) :** కొత్తపల్లి మండల కేంద్రంలో గత రెండు రోజులుగా మండల వాసులకు మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలకు మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ అనిత చెన్నప్ప స్పందించి తన సొంత పొలంలోని వరి పంట ఎండిపో తున్నకూడ లెక్క చేయకుండా గ్రామ ప్రజలకు ట్యాంకర్లు ఏర్పాటు చేసి దాహం తీరుస్తుండటంతో ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఢిల్లీ తెలంగాణ భవన్లో సెమినార్ హాల్లో బీసీ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి విజయకుమార్



**షాద్ నగర్ మార్చ్19:**చట్టసభల్లో మహిళలకు కేటాయించిన 33% మహిళా బీసీలకు 50% సబ్ కోట కేటాయించాలి.బీసీ మహిళ సబ్ కోటకు రాజ్యాంగబద్ధంగా రక్షణ ఇవ్వాలి వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ మహిళలకు సబ్ కోట కోసంయాపాన చేయకుండా బీసీ మహిళ సబ్ కోట బిల్లు ప్రవేశపెట్టాలి.దేశవ్యాప్తంగా కులధారణ చేపట్టాలి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపఅధ్యక్షురాలు జయంతి జాతీయ ఉప అధ్యక్షుడు గుంజ కృష్ణ ఆధ్వర్యంలో చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా.. రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ టీడీపీ ఎంపీ మస్తాన్ బిఆర్ఎస్ .. రాజ్యసభ సభ్యులు రవి చెందర్ బిసి సంఘాలు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలపై సమీక్ష సమావేశం



**మద్దూరు, (మార్చి 19) :**నారాయణ పేట జిల్లా పరిషత్ సీఈవో భాగ్యలక్ష్మి బుధవారం మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో వివిధ రకాల సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పథకాల అమలులో ప్రజా ప్రతినిధులు, అధికారులు సంయమనంతో కలిసి పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అర్హులకు అందే విధంగా చూడాలన్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల విషయంలో లబ్ధిదారులను గుర్తించడంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలన్నారు. అలాగే వేసవిని దృష్టిలో ఉంచుకొని రాబోయే రెండు నెలలు గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళిక ప్రకారం చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవో నరసింహారెడ్డి తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చలివేంద్రాల ప్రారంభం




**మద్దూరు మార్చి 19 :**మద్దూరు మండలం ధమగాన్ పూర్ గ్రామం, కొత్తపల్లి మండలం గోకుల్ నగర్ గ్రామంలో బుధవారం చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మద్దూరు ఎంపీడీవో నరసింహారెడ్డి, కొత్తపల్లి ఎంపీడీవో కృష్ణారావు తో పాటు వివిధ అధికారులు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బీఆర్ఎస్ జెండా దిమ్మె ధ్వంసానికి ప్రయత్నం

**ఫరూక్ నగర్ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ఘటన**

**జెండా ఇనుప పైపును విరగొట్టేందుకు ప్రయత్నించిన గుర్తు తెలియని వ్యక్తులు**

**పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపిన స్థానిక బీఆర్ఎస్ కార్యకర్తలు**



**,షాద్ నగర్ మార్చ్19:** షాద్ నగర్ మున్సిపాలిటీ ఫరూఖ్ నగర్ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ జెండా దిమ్మెను, ఇనుప పైపును ధ్వంసం చేసేందుకు గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి ప్రయత్నించారు. దిమ్మపై ఉన్న ఇనుప పైపును వంచి వేశారు. విషయాన్ని గమనించిన స్థానిక బీఆర్ఎస్ కార్యకర్తలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగానే పార్టీ దిమ్మెను ధ్వంసం చేసేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. దిమ్మె పక్కనే మరో రెండు పార్టీ ల జెండా దిమ్మె ఉన్నప్పటికి కేవలం బీఆర్ఎస్ పార్టీ జెండా దిమ్మెను, ఇనుప పైపును తొలగించేందుకు ప్రయత్నించాలని ఆరోపించారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# చిరంజీవికి జీవన సాఫల్య పురస్కారం రావడం పట్ల హర్షం





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** తెలంగాణ కానుక:మెగాస్టార్ చిరంజీవికి బ్రిటిష్ పార్లమెంట్ ప్రతిష్టాత్మకమైన జీవన సాఫల్య పురస్కారాన్ని ప్రకటించడం పట్ల చిరంజీవి వీరాభిమాని ఆచార్య డాక్టర్ మద్దెల శివ కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం కొత్తగూడెంలో స్వీట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మద్దెల శివకుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి విశిష్ట సేవలను గుర్తించి ఆయనకు జీవన సాఫల్య పురస్కారం ఇవ్వడం యావత్ భారతజాతికేగాక ప్రతి తెలుగు వాడికి గర్వకారణం అని పేర్కొన్నారు.

గత నాలుగు దశాబ్దాలుగా అటు సినీ రంగానికి ఇటు సామాజిక సేవా రంగానికి విశిష్టమైన సేవలు అందిస్తున్న మెగాస్టార్ చిరంజీవికి గుర్తింపు రావడం అభినందనీయం అన్నారు.

ఈ కార్యక్రమంలో మెగా వీరాభిమాని అయిన మెడికేర్ డయాగ్నస్టిక్స్ అధినేత డాక్టర్ ప్రవీణ్, తన సన్నిహితులైన కళాశాల ప్రిన్సిపల్ దేవిలాల్, ఆటో అసోసియేషన్ నాయకుడు అంతోటి రాజు, సాగర్ డిజిటల్ అధినేత శ్రీలక్ష్మి, సిబ్బంది సత్యనారాయణ, సాగర్, మేషన్ వర్కర్ రమేష్, పండ్ల వ్యాపారి వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాల అభివృద్ధికి కేటాయించిన నిధులను సమర్ధవంతంగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు



**తేదీ, మార్చి 19, 2025,నిర్మల్ :-** పట్టణంలో బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్ మాట్లాడుతూ, మున్సిపాలిటీలలో వివిధ అభివృద్ధి పనులకు మంజూరైనా నిధులను పారదర్శకంగా వినియోగించాలని సూచించారు. మున్సిపాలిటీల వారిగా కేటాయించిన నిధులు, చేపట్టిన పనులు, ఖర్చు చేసిన నిధులు, అందుబాటులో ఉన్న నిధులకు సంబంధించిన వివరాలను ఆయా అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గత వానాకాలం వరదల వల్ల నష్టపోయిన మౌలిక సదుపాయాలకు మరమ్మత్తుల ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మున్సిపల్ కార్యాలయాలు, తదితర భవంతుల విద్యుత్ బిల్లులు సమయానికి చెల్లించాలన్నారు. అధికారులంతా ఆదాయ సృష్టిపై దృష్టి సాధించాలన్నారు. మున్సిపాలిటీల పరిధిలోని పార్కులన్నింటిని అభివృద్ధి చేయాలన్నారు. సుందరీకరణ పనులను చేపట్టి ప్రజలను పార్కులకు వచ్చే విధంగా ఆకర్షించాలన్నారు. పార్కుల్లో పచ్చదనం పెంపొందించలన్నారు. గేట్లు, గోడలకు పెయింటింగ్ వేసి, మెరుగైన లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. పట్టణ వాసులను భాగస్వామ్యం చేస్తూ, పార్కులకు అసోసియేషన్ ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపల్ శాఖకు సంబంధించి వచ్చిన సమాచార హక్కు చట్టం దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, నిర్మల్, ఖానాపూర్, బైంసా మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, జాదవ్ కృష్ణ, రాజేష్ కుమార్, మున్సిపల్ అధికారులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ నే మెప్పించిన బొమ్మనపల్లి విద్యార్థిని

**బొమ్మనపల్లి పాఠశాలకు కలెక్టర్ ప్రశంసలు**

**తన జీవితంలో చిరస్థాయిగా గుర్తుండిపోతుందన్న కలెక్టర్**



**భద్రాద్రి కొత్తగూడెం మీరు:** విద్యా రంగంలో భద్రాద్రి జిల్లాలో తాను ప్రయోగాత్మకంగా చేసిన బాలమేళా కార్యక్రమంలో భాగంగా ఎఫ్ ఎల్ ఎన్ ద్వారా అమలు చేసిన రాయటం చదవడం అనే సరికొత్త విధానం ద్వారా బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన రెండో తరగతి విద్యార్థి గాయత్రి ప్రత్యక్షంగా వేదిక పై కథను చదివి వినిపించడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. భద్రాద్రి జిల్లా కేంద్రంలోని పాత కొత్త గూడెం లో ఉన్న జిల్లా విద్యా వనరుల కేంద్రంలో జరిగిన బాలమేళా ముగింపు ఉత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన నాటిక పద్యంతో పాటు గాయత్రి అనే రెండో తరగతి విద్యార్థిని చెప్పిన కథను విన్న తర్వాత కలెక్టర్ అమితమైన ఆనందాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తన ప్రసంగంలో ఆయన మాట్లాడుతూ బొమ్మనపల్లి విద్యార్థి గాయత్రి చెప్పిన కథ విధానం తన జీవితంలో చిరస్థాయిగా గుర్తుండిపోయే ఘటనగా అభివర్ణించారు. విద్యారంగంలో తాను బాధ్యతలు చేపట్టిన తర్వాత అమలు చేసిన మార్పులకు తగిన ఫలితం దక్కినందుకు తనకు ఎంతో సంతృప్తిగా ఉందన్నారు. టేకులపల్లి మండలంలో బాలమేళాలో బెస్ట్ స్కూల్ గా ఎంపికైన బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఎం.జ్యోతిరాణిని ఆయన చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఈవో వెంకటేశ్వరచారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజ శేఖర్, ఎంఈఓ జగన్, బొమ్మనపల్లి స్కూల్ టీచర్ జర్పల పద్మ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ హైస్కూల్లో (కుంట బడి) విద్యార్థులకు ఉచిత అద్దాలు పంపిణీ చేసిన

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**షాద్ నగర్ మార్చ్19:** జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల కుంట బడి లోని విద్యార్థులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా తెలంగాణ ప్రభుత్వం నుంచి వచ్చిన అద్దాలను అందజేశారు. షాద్ నగర్ డివిజన్లో గత నెలలో ఆర్ బి ఎస్ కే టీముల ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు కంటిచూపు లోపం ఉన్న వాళ్లను గుర్తించి, వారికి ఆప్తాల్మిక్ డాక్టర్ల ద్వారా పరీక్షలు నిర్వహించి, ఒక్కో విద్యార్థి యొక్క రీడింగ్స్ను గుర్తించి, తెలంగాణ ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం జరిగింది అని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి తెలియజేశారు. తదుపరి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు పరీక్షలు ఉన్నందువలన , విద్యార్థులు చదువుకోవడానికి ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతో, కంటి చూపు లోపం ఉన్న విద్యార్థులకు అందరికీ, తెలంగాణ ప్రభుత్వము విద్యార్థులు బాగా చదువుకోవాలని ఉద్దేశంతో మంచి అద్దాలను పంపిణీ చేస్తుందని, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య మరియు వైద్యం కోసం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం మెన్ హెచ్ ఓ డాక్టర్ వి విజయలక్ష్మి , ఆర్ బి ఎస్ కే వైద్యులు రాగిణి మరియు విజయలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ జై శ్రీనివాసులు, ఎం పి హెచ్ ఈ ఓ లు శ్రావణ్ కుమార్, నరసింహారెడ్డి, శ్రీనివాసులు, ఆర్ బి ఎస్ కే టీ మెంబర్లు లోకనాథ్, అన్నపూర్ణ, జ్యోతి, సునీత, మరియు కుంట ఐస్ క్రీం హెడ్మాస్టర్ భాగ్యమ్మ, ఉపాధ్యాయులు చెన్నారెడ్డి, శ్రీనివాసులు , వెంకటయ్య, మరియు మార్కెట్ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ , తిరుపతిరెడ్డి, చెన్నయ్య, విజయ్ కుమార్ రెడ్డి, టాప్ సన్ వెంకటేష్, ఆర్. ఎన్. రాజు, పెంటయ్య, శంశీర్, మున్నా గౌడ్ కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, మరియు స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఔట్సోర్సింగ్ ఏజెన్సీలను పూర్తిగా రద్దు చేయాలి

**విద్యార్థి సంఘం నేత కోట శివశంకర్**

**నేషనల్ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామచందర్ కి వినతి పత్రం**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఔట్సోర్సింగ్ ఏజెన్సీ లను రద్దు చేయాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో నేషనల్ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామచందర్ కి వినతి పత్రం అందించినట్లు ఆ సంఘం నేత కోటా శివ శంకర్ తెలిపారు. ఔట్సోర్సింగ్ ఏజెన్సీలను రద్దు చేయాలని ఈ వ్యవస్థ వల్ల ఏజెన్సీ యాజమాన్యాలు కార్మికులను నిలువుగా దోపిడీ చేస్తున్నాయని వెంటనే ఔట్సోర్సింగ్ ఏజెన్సీలు అన్నిటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే నేరుగా ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులందరికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు అందరికీ న్యాయం చేయాలని కోట శివశంకర్ నేషనల్ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామచందర్ కి విజ్ఞప్తి చేయడం జరిగింది. అదేవిధంగా సింగరేణిలో ఇంటర్నల్ అభ్యర్థులతోనే ఉద్యోగాలన్నీ నింపుతున్నారని దీనివలన చదువుకున్న నిరుద్యోగులకు చాలా అన్యాయం జరుగుతుందని 1:3 ప్రకారం ఇంటర్నల్ ఎక్స్టర్నల్ ఉద్యోగ నియామక భర్తీ జరగాలని ఇంటర్నల్ ఉద్యోగులకి వయస్సు 40 సంవత్సరాలు పెంచినట్టు ఎక్స్టర్నల్ అభ్యర్థులకు కూడా ఉద్యోగ అర్హత 40 సంవత్సరాలు పెంచాలని తద్వారా తెలంగాణలో నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని కోట శివ శంకర్ చెప్పారు.

# వేసవిలో చర్మ సౌందర్యం కోసం చెయ్యాల్సిందిదే



వేసవికాలం రానే వచ్చింది. వేసవికాలం చెమట, చిరాకుతో చాలామంది ఇబ్బంది పడుతూ ఉంటారు. ఎండలో బయటకు వెళ్లి వచ్చినవారు చర్మ సమస్యలతో బాధపడుతూ ఉంటారు. అయితే వేసవికాలంలో ఎటువంటి చర్మ సమస్యలు వస్తాయి? చర్మ సంరక్షణ కోసం ఏం చేయాలి? వంటి అనేక వివరాలను ప్రస్తుతం మనం తెలుసుకుందాం.చర్మ సంరక్షణ కోసం ఇలా చెయ్యండివేసవికాలంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు చర్మాన్ని కాపాడుకోవాలి అని భావించేవారు సూర్యుని ఎండకు నేరుగా గురికాకుండా ఉండాలి. బయటకు వెళ్ళినప్పుడు సన్ స్క్రీన్ లోషన్స్ ఉపయోగించాలి. క్యాప్, గొడుగు, సన్ గ్లాసెస్ వంటివి ధరించాలి. అంతేకాదు ఎండాకాలం చర్మ సంరక్షణ కోసం తరచూ నీటిని తాగాలి. శరీరం డిహైడ్రేట్ కాకుండా కాపాడుకోవాలి.శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుకుంటే చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మ ఆరోగ్యానికి తేలికపాటి మాయిశ్చరైజర్స్ ఉపయోగించాలి. చల్లని నీళ్లతో స్నానం చేయాలి. ఎండాకాలం రోజుకు రెండు సార్లు ముఖం కడుక్కోవాలి.

చెమట ఎక్కువగా పడుతున్న వారు రోజుకు రెండుసార్లు స్నానం చేయాలి. వదులుగాను ఫ్రీగానూ ఉండే కాటన్ దుస్తులను ధరించాలి. ఇక ఎండాకాలంలో జిడ్డు,కారం ఉండే ఆహారాలకు దూరంగా ఉండాలి.ఈ ఆహారాలతో చర్మ సంరక్షణవిటమిన్ సి అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. తాజా పండ్లను, కూరగాయలను ఎక్కువగా తీసుకోవాలి. ఇక రసాయనాలు ఎక్కువగా ఉండే సౌందర్య సాధనాలను ఉపయోగించకూడదు. చర్మానికి సరిపడే ఉత్పత్తులను మాత్రమే చర్మ సంరక్షణ కోసం వాడాలి. ఇక ఎండాకాలంలో ముఖం మీద వచ్చే మొటిమలను గిల్లటం, నొక్కటం వంటివి చేయకూడదు. అవి సెప్టిక్ అయ్యే ప్రమాదం ఉంటుంది.ఈ కథనం వైద్య నిపుణుల సూచనలు మరియు ఇంటర్నెట్లో అందుబాటులో ఉన్న అంశాల ఆధారంగా రూపొందించబడింది. దీనిని ధృవీకరించలేదు.

# బొప్పాయితో ఈ సీడ్స్ కలిపి తీసుకుంటే మీ శక్తి రెట్టింపు.. రెచ్చిపోతారు ఇక!

ఆరోగ్యంపై శ్రద్ధ చూపే ప్రతి ఒక్కరికీ ప్రకృతి ఎన్నో అద్భుతమైన వరాలను అందిస్తోంది. అలాంటి వాటిలో బొప్పాయి , చియా విత్తనాలు ముఖ్యమైనవి. ఇవి రెండూ విడివిడిగా ఎన్నో పోషక విలువలను కలిగి ఉంటాయి. మరి ఈ రెండింటినీ కలిపి తీసుకుంటే మీ శరీరంలో ఎలాంటి మార్పులు చోటుచేసుకుంటాయో తెలుసా? ఇది నిజంగా ఒక అద్భుతమైన ఆరోగ్య కలయిక అని చెప్పవచ్చు!జీర్ణక్రియకు ఊతం:బొప్పాయిలో ఉండే పపైన్ అనే ఎంజైమ్ ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. ఇక చియా విత్తనాల్లో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను శుభ్రంగా ఉంచడమే కాకుండా మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. ఈ రెండూ కలిసి మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి, ఆహారం నుండి పోషకాలు బాగా గ్రహించబడేలా చేస్తాయి. కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు తగ్గిపోతాయి.ఉదయం బొప్పాయి , చియా విత్తనాలను కలిపి తీసుకుంటే రోజంతా మీకు కావాల్సిన శక్తి లభిస్తుంది. బొప్పాయిలో ఉండే సహజ చక్కెరలు తక్షణ శక్తినిస్తాయి. చియా విత్తనాల్లో ఉండే ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఆ శక్తిని ఎక్కువసేపు నిలబెడతాయి. దీంతో మీరు నీరసంగా అనిపించకుండా ఉత్సాహంగా ఉంటారు.బరువు తగ్గడానికి సహాయం:బరువు తగ్గాలనుకునే వారికి ఈ కలయిక ఒక గొప్ప వరం. చియా విత్తనాలు నీటిని పీల్చుకొని కడుపులో ఉబ్బినట్లుగా అనిపిస్తాయి. దీనివల్ల ఎక్కువసేపు ఆకలి వేయదు, మీరు తక్కువ ఆహారం తీసుకుంటారు. బొప్పాయిలో ఉండే తక్కువ



కేలరీలు , ఫైబర్ బరువు నియంత్రణకు తోడ్పడతాయి.గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది:చియా విత్తనాల్లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ను పెంచడానికి సహాయపడతాయి. బొప్పాయిలో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఈ రెండూ కలిసి మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి.చర్మ సౌందర్యానికి మెరుగు:బొప్పాయిలో విటమిన్ సి , యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించి యవ్వనంగా ఉంచడానికి సహాయపడతాయి. చియా విత్తనాల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు మరియు ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు చర్మానికి తేమను అందించి కాంతివంతంగా చేస్తాయి.ఎముకలను దృఢంగా చేస్తుంది.

# మాదిగల ఏళ్ళ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ బిల్లు అసమానతల నిర్మూలనకే ఎస్సీ వర్గీకరణ

**ప్రతి గడపకు ఎస్సీవర్గీకరణ లక్ష్యం తీసుకెళ్లాలి**

**సిద్దెల తిరుమలరావు మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి**

**మణుగూరు :** మణుగూరు : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టి మాదిగ ఉప కులాలకు న్యాయం చేస్తుందని, మాదిగల ఏళ్ళ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనసభలో ఆమోదం పొందిందని,మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిద్దెల తిరుమల రావు బుధవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.అణిచివేతకు గురైన కులాల్లోని అసమానత లను రూపుమాపేందుకే ఎస్సీ వర్గీకరణ అని ఆయన అన్నారు. వర్గీకరణ అనేది ఏ కులానికో, వర్గానికో వ్యతిరేకం కాదన్నారు. ఇదే విషయాన్ని ప్రజలకు కార్యకర్తలు వివరించాలన్నారు. ప్రతి గడపకూ వర్గీకరణ ఫలాలను తీసుకెళ్లే బాధ్యతను తీసుకోవా లని సూచించారు. డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో వర్గీకరణ కోసంఏళ్ల పాటు సాగిన పోరాటంలో కాంగ్రెస్ పార్టీ మొదట్నుంచీ మద్దతుగా నిలిచిందని తిరుమల రావు గుర్తు చేశారు. 2006 నుంచి పెండిరగ్లో ఉన్న కేసులో, 2024 ఆగస్ట్ ఒకటిన తీర్పు వచ్చిందని, తీర్పు వచ్చిన గంట లోపలే వర్గీకరణకు అనుకూలంగా సీఎం రేవంత్ ప్రకటన చేశారని,ఆ వెంటనే కేబినెట్ సబ్ కమిటీ, ఆ తర్వాత వన్ మ్యాన్ జ్యుడీషియల్ కమిషన్ను నియమించారన్నారు. మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు పిడమర్తి రవి ఆధ్వర్యంలో 12 శాతం రిజర్వేషన్ల కోసం సాగిన పోరాటంలో నేడు 9 శాతం వర్గీకరణ సాధించుకొని మాదిగ జేఏసి తన జాతి కోసం చిత్తశుద్ధి తో పనిచేసిందన్నారు. ఈ బిల్లుకు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని,వారందరికీ ధన్యవా దాలు తెలిపారు. మాదిగల రిజర్వేషన్ కోసం ఏళ్లుగా పోరాటాలు చేశామని, ఈ పోరాటంలో చాలా మంది అమరులు అయ్యారని అన్నారు.

మాదిగ ఉపకులాల వర్గీకరణ పోరాటంలో అమరులైన వారి కుటుంబాలను ప్రభు త్వం ఆదుకోవాలని,ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అమరులైన వారి కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని, అంతేగాక త్వరలో అమలు చేయబోయే రాజీవ్ యువ వికాసం పథకంలో కూడా అమరు లైన వారి కుటుంబంలో చదువుకున్న నిరుద్యోగ యువతకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు.

మాదిగలలోని ప్రతి ఉప కులానికి న్యాయం చేసేలా వర్గీకరణ



ఉందని తెలిపారు. మాదిగ సామాజిక వర్గాల దశాబ్దాల ఆకాంక్ష నెరవేరిన ఈ తరుణాన్ని ప్రతి మాదిగ జాతి బిడ్డ పండుగలా జరుపుకోవాలని సూచించారు.

# ఈసారి ఐపీఎల్ ప్రారంభోత్సవానికి టాప్ హీరోయిన్లతోపాటు..




దేశంలో క్రికెట్ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 సీజన్ రానే వచ్చేసింది. ఈ 18వ సీజన్ మార్చి 22న కోల్?కతా వేదికగా ప్రారంభం కానుంది. అయితే ఈ ప్రారంభ వేడుకకు బాలీవుడ్ సెలబ్రిటీలతో కూడిన పలువురు ప్రముఖులు కూడా వచ్చి ప్రేక్షకుల్ని అలరించనున్నారు. మొదటి మ్యాచ్ కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య ప్రారంభ మ్యాచ్‌కు ముందు బాలీవుడ్ నటీనటులు హాజరుకానున్నారు.ఎవరెవరు వస్తున్నారంటే..ఈ క్రమంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దిశా పటానీ ప్రత్యేకంగా ప్రదర్శన ఇవ్వనుంది. దీంతో పాటు ప్రముఖ గాయని శ్రేయ ఘోషల్ కూడా తన పాటలతో ఈ వేదికపై ప్రదర్శన ఇవ్వనున్నారు. ఆమె స్వరాలతో ఐపీఎల్ ప్రారంభ వేడుకను మరింత మధురంగా మార్చనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే నటీనటుల జాబితా కూడా ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

వీరిలో సల్మాన్ ఖాన్, వరుణ్ ధావన్, కత్రినా కైఫ్, త్రిప్తి దిమ్రి, అనన్య పాండే, మాధురి దీక్షిత్, జాన్వీ కపూర్ వంటి ప్రముఖులు ఉంటారని తెలుస్తోంది.ఈసారి డబుల్ డోస్ఈ సారి ఐపీఎల్ 2025 సీజన్‌లో క్రికెట్ ప్రియులకు ఎంటర్టైన్మెంట్ అంతకుమించి ఉంటుందని చెబుతున్నారు. క్రికెట్ ప్రేమికులకు సెలబ్రిటీ కార్యక్రమాలు, కొత్త వేదికలు, ప్రత్యేక మెగా షోలు, ఇలా అన్ని కలసి ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని కలిగిస్తాయని అంటున్నారు. తన ప్రతిష్టను పెంచడానికి, మ్యాచ్‌ల మధ్యలో మల్టీడీమన్షనల్ ప్రదర్శనలు కూడా వేయాలని యోచిస్తోంది. దీంతో ఈ ఐపీఎల్ సీజన్ అభిమానులకు మరింత జోష్‌ను అందించనుంది.అంతరాయం లేకుండా కార్యక్రమాలుఈ విధమైన భారీ స్థాయి ప్రారంభ వేడుకలు నిర్వహించడంలో కొన్ని సాంకేతిక సవాళ్లు రావచ్చు. కానీ,
ఈసారి బీసీసీఐ, రాష్ట్ర సంఘాలు కలిసి ప్రతి కార్యక్రమాన్ని సజావుగా సాగించేలా చూసుకుంటున్నారు.
ఈ వేడుకలలో ప్రతిభ కనబరచేందుకు, ముగ్గురు సెలబ్రిటీలను ఒకే వేదికపై ఉంచాలని భావిస్తున్నారు.

# అంపైర్‌గా వరల్డ్ కప్ హీరో.. కోహ్లీ ఫ్రెండ్ క్రేజీ రికార్డ్





టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సుదీర్ఘ కెరీర్‌లో చాలా మంది ఆటగాళ్లతో కలసి ఆడాడు. డొమెస్టిక్ టీమ్ ఢిల్లీతో పాటు భారత జట్టు, అలాగే ఐపీఎల్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తరఫున అనేక మంది ప్లేయర్లతో కలసి డ్రెస్సింగ్ రూమ్‌ను పంచుకున్నాడు. అలాంటి కోహ్లీతో కలసి ఆడిన ఓ ఆటగాడు ఇప్పుడు అంపైర్ అవతారం ఎత్తాడు. అది కూడా విరాట్ ఆడబోయే ఐపీఎల్-2025లో కావడం గమనార్హం. తన దోస్తు మ్యాచ్‌కే అతడు అంపైర్‌గా వ్యవహరించనున్నాడు. మరి.. అతడు ఎవరనేది ఇప్పుడు చూద్దాం..ఐపీఎల్‌లోనూ ఆడాడుకోహ్లీ ఫ్రెండ్ తన్మయ్ శ్రీవాస్తవ అంపైర్ అవతారం ఎత్తాడు. ఐపీఎల్-2025లో అంపైర్‌గా బాధ్యతలు నిర్వర్తించేందుకు అతడు రెడీ అవుతున్నాడు. ఈ మేరకు ఆల్రెడీ లీగ్ నిర్వాహకుల నుంచి అధికారిక ప్రకటన వెలువడింది. అప్పట్లో అండర్-19 ప్రపంచ కప్‌లో కోహ్లీ, జడేజాతో డ్రెస్సింగ్ రూమ్ షేర్ చేసుకున్నాడు తన్మయ్. ఆ తర్వాత ఐపీఎల్‌లో 2008, 2009 సీజన్లలో పంజాబ్ కింగ్స్ తరఫున ఆడాడు. అయితే ఒక్క ఇంటర్నేషనల్ మ్యాచ్ కూడా ఆడని తన్మయ్.. ఐదేళ్ల కిందే క్రికెట్‌కు గుడ్‌బై చెప్పేశాడు.క్రేజీ రికార్డ్ఐపీఎల్‌లో ఆడటమే గాక అంపైర్‌గానూ వ్యవహరించిన తొలి ప్లేయర్‌గా తన్మయ్ రికార్డు క్రియేట్ చేశాడు. ఇకపోతే, రిటైర్మెంట్ తర్వాత డొమెస్టిక్ క్రికెట్‌కు సేవలు అందించిన తన్మయ్.. కామెంటేటర్‌గానూ మారాడు. ఇప్పుడు ఐపీఎల్ నయా సీజన్ కోసం అతడ్ని అంపైర్‌గా సెలెక్ట్ చేసింది బీసీసీఐ. ఈ విషయాన్ని ఉత్తర్‌ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ నిర్ధారించింది. రియల్ ప్లేయర్ ఎప్పుడూ గ్రౌండ్‌ను వీడదు.. రోల్ మారింది అంతే అంటూ తన్మయ్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పింది యూపీ బోర్డు. కాగా, 2008 అండర్-19 వరల్డ్ కప్ ఫైనల్‌లో భారత్ 159 రన్స్‌కే చాప చుట్టేసింది.
ఆ మ్యాచ్‌లో 46 పరుగుల కీలక ఇన్నింగ్స్ ఆడాడు తన్మయ్. ఆ ఇన్నింగ్స్ లేకపోతే మ్యాచ్ భారత్ చేజారేది.

# ఐపీఎల్ కోసం రాహుల్ త్యాగం.. టీమిండియాలోకి నో ఎంట్రీ



టీమిండియా స్టైలిష్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఒక్కో ఫార్మాట్‌ను బట్టి ఒక్కోలా ఆడుతుంటాడు. ఫార్మాట్‌కు తగ్గట్లు తన బ్యాటింగ్ శైలిని మార్చుకుంటాడు. అంతేకాదు బ్యాటింగ్ పొజిషన్ కూడా చేంజ్ చేస్తుంటాడు. టీమ్ మేనేజ్‌మెంట్ ఎక్కడ ఆడమంటే ఆ స్థానంలో ఆడతాడు. ఏ బాధ్యత అప్పజెప్పినా నెరవేరుస్తాడు. ఇది చాంపియన్స్ ట్రోఫీలోనూ ప్రూవ్ అయింది. ఇప్పటికే వన్డేలు, టెస్టుల్లో జట్టులో తన స్థానాన్ని పదిలం చేసుకున్న రాహుల్.. పొట్టి ఫార్మాట్‌లోనూ టీమ్‌లో పర్మినెంట్ మెంబర్‌గా మారాలని అనుకుంటున్నాడు. కానీ అది సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. అనవసర త్యాగంతో తన కెరీర్‌ను సందిగ్ధంలో పడేశాడు కేఎల్. దీని గురించి మరింతగా తెలుసుకుందాం..
అదే శాపం..ఐపీఎల్-2025కు సిద్ధమవుతున్న కేఎల్ రాహుల్.. ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున మిడిలార్డర్‌లో ఆడనున్నాడని తెలుస్తోంది. సాధారణంగా టీ20ల్లో ఓపెనింగ్ స్లాట్‌లో బ్యాటింగ్ చేస్తుంటాడతను. పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జియాంట్స్ టీమ్స్‌కు ఆడినప్పుడు అతడే ఇన్నింగ్స్ స్టార్ట్ చేసేవాడు. కానీ ఢిల్లీ మాత్రం అతడి సేవల్ని మిడిలార్డర్‌లో ఉపయోగించుకోవాలని అనుకుంటోందట. జేక్ ఫ్రేజర్ మెక్‌గర్క్, ఫాఫ్ డుప్లెసిస్, అభిషేక్ పోరెల్ టాపార్డర్‌లో ఉండటంతో మిడిలార్డర్ బాధ్యతల్ని తీసుకోవాలని కేఎల్ భావిస్తున్నాడట. అయితే ఇదే అతడికి శాపంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఒకే బెర్త్..టీ20 వరల్డ్ కప్-2026లో ఆడాలని అనుకుంటున్న రాహుల్.. తిరిగి భారత టీ20 టీమ్‌లోకి కమ్‌బ్యాక్ ఇవ్వాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే జట్టులో ఏ స్లాట్ కూడా ఖాళీగా లేదు. అందరూ అదరగొడుతున్నారు. సంజూ శాంసన్ కూడా సౌతాఫ్రికా సిరీస్‌లో వరుస సెంచరీలతో తన స్థానం పదిలం చేసుకున్నాడు. అయితే ఇంగ్లండ్ సిరీస్‌లో దారుణంగా విఫలమయ్యాడు. ఒకవేళ అతడు మళ్లీ గాడి తప్పితే వికెట్ కీపర్-ఓపెనింగ్ బ్యాటర్ రోల్ కోసం లైక్ టు లైక్ రీప్లేస్‌మెంట్ కింద రాహుల్‌ను టీమ్‌లోకి తీసుకోవచ్చు. కానీ ఐపీఎల్‌లో అతడు మళ్లీ మిడిలార్డర్‌లో ఆడితే టీమిండియా బెర్త్ మిస్ అవుతుందని ఎక్స్‌పర్ట్స్ హెచ్చరిస్తున్నారు. డీసీ గెలుపు కోసం రాహుల్ చేస్తున్న త్యాగం వల్ల అతడికి ఒరిగేదేమీ లేదని.. నష్టమే తప్ప లాభం లేదని నెటిజన్స్ అంటున్నారు.

## ప్లీజ్.. నా కోసం ఆ పని చేయండి.. ఫ్యాన్స్‌కు పాండ్యా రిక్వెస్ట్



ఐపీఎల్-2025 ఆరంభానికి ముందు ముంబై ఇండియన్స్ సారథి హార్దిక్ పాండ్యా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. గత సీజన్ ఆఖర్లో స్లో ఓవర్ రేట్ కారణంగా బ్యాన్ పడటంతో ఈసారి తొలి మ్యాచ్‌కు దూరంగా ఉండనున్నాడు హార్దిక్. ఈ నేపథ్యంలో తన స్థానంలో మిస్టర్ 360 సూర్యకుమార్ యాదవ్ కొత్త కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకుంటాడని తెలిపాడు. ఆ తర్వాతి మొత్తం మ్యాచులకు తానే సారథిగా ఉంటానని క్లారిటీ ఇచ్చాడు. ఈ సీజన్ మీద భారీ ఆశలు ఉన్నాయని.. తమ బెస్ట్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తామని చెప్పాడు. నేషనల్ టీమ్‌కు పలు ఫార్మాట్లలో కెప్టెన్స్‌గా ఉన్న రోహిత్-సూర్య-బుమ్రా తనకు అండగా ఉన్నారని.. ఇక భయమెందుకని పేర్కొన్నాడు. అనంతరం లాస్ట్ ఐపీఎల్‌లో ఎదురైన చేదు అనుభవాలపై రియాక్ట్ అయ్యాడు.ఎంకరేజ్‌మెంట్ అదిరిపోవాలిగత ఐపీఎల్ సమయంలో కెప్టెన్సీ మార్పు కారణంగా హార్దిక్‌ను బూ.. అంటూ సొంత అభిమానులే ఎగతాళి చేశారు. ఈ నేపథ్యంలో ఈసారి టోటల్ చేంజ్ కావాలన్నారు. ఫ్యాన్స్ నుంచి ఫుల్ ఎంకరేజ్‌మెంట్, సపోర్ట్ తాను కోరుకుంటున్నానని పాండ్యా తెలిపాడు. టాస్, బ్యాటింగ్‌కు వెళ్లేటప్పుడు తనను చీర్ చేయాలని కోరాడు. తాను ఫోర్ కొట్టినా, సిక్స్ బాదినా ఎంకరేజ్ చేయాలని రిక్వెస్ట్ చేశాడు. ముంబై మ్యాచులకు ఆతిథ్యం ఇచ్చే వాంఖడే మైదానంలో ఎంఐ జెండా తప్ప ఇంకే టీమ్ జెండా కనిపించొద్దని స్పష్టం చేశాడు. మొత్తం ముంబై అభిమానులు, జెండాలతో స్టేడియం నిండిపోయేలా చూడాలని కోరాడు. ఆ రేంజ్‌లో ఫ్యాన్స్ నుంచి మద్దతు, ప్రేమ, అభిమానం లభించాలని తాను కోరుకుంటున్నానని వివరించాడు పాండ్యా. ఎంఐ అభిమానుల నుంచి ఎంకరేజ్‌మెంట్ అదిరిపోవాలన్నాడు. ఆటగాళ్లంతా బెస్ట్ ఇచ్చేందుకు శాయశక్తులా కృషి చేస్తామన్నాడు.

## ముంబై ఇండియన్స్‌కు కొత్త కెప్టెన్.. హార్దిక్ ప్లేస్‌లో



ముంబై ఇండియన్స్ జట్టుకు కొత్త కెప్టెన్ వచ్చేశాడు. తాజాగా ఈ విషయంపై ఎంఐ ఫ్రాంచైజీ అధికారిక ప్రకటన చేసింది. మిస్టర్ 360 సూర్యకుమార్ యాదవ్‌ను సారథిగా నియమిస్తున్నట్లు వెల్లడించింది. అదేంటి.. హార్దిక్ పాండ్యా రూపంలో సాలిడ్ కెప్టెన్ ఉండగా.. సూర్యకు పగ్గాలు ఇవ్వడం ఏంటని షాక్ అవుతున్నారా.. అయితే దీని వెనుక ఓ బలమైన రీజన్ ఉంది. ఏంటా రీజన్.. సడన్‌గా సూర్యకు సారథ్యాన్ని అప్పగించడానికి గల కారణం ఏంటి.. ముంబై యాజమాన్యం ఇలా ఎందుకు చేసింది.. అనేది ఇప్పుడు చూద్దాం..అప్పుడు చేసిన తప్పునకు..ముంబై రెగ్యులర్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా ఐపీఎల్-2025 ఫస్ట్ మ్యాచ్‌లో ఆడటం లేదు. గతేడాది ఐపీఎల్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా ఒక మ్యాచ్ సస్పెన్షన్‌కు గురయ్యాడు హార్దిక్. ఈ కారణంగానే మార్చి 23వ తేదీన చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగే మ్యాచ్‌లో అతడు ఆడటం లేదు. దీంతో అతడి స్థానంలో తొలి మ్యాచ్‌లో కొత్త కెప్టెన్‌గా సూర్యకుమార్‌ను నియమించింది ఎంఐ మేనేజ్‌మెంట్. ఈ ఒక్క మ్యాచ్‌కే మిస్టర్ 360 సారథిగా వ్యవహరిస్తాడు. మిగతా మ్యాచుల్లో పాండ్యా కెప్టెన్‌గా కొనసాగుతాడు. కాగా, చెపాక్ వేదికగా చెన్నైతో జరిగే మ్యాచ్‌లో హార్దిక్‌తో పాటు పేసుగుర్రం జస్‌ప్రీత్ బుమ్రా కూడా ఆడటం లేదు. వెన్ను నొప్పి నుంచి కోలుకుంటున్న స్టార్ పేసర్.. ఎప్పుడు కమ్‌బ్యాక్ ఇస్తాడో ఇంకా క్లారిటీ లేదు. వీళ్లిద్దరూ లేనందున సూర్యతో పాటు హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ మరింత బాధ్యతతో ఆడాల్సి ఉంటుంది.


## పాక్ ప్లేయర్ పిల్ల చేష్టలు.. ఇక వీళ్లు మారరా..



క్రికెట్‌లో ఇతర జట్ల కంటే పాకిస్థాన్ చాలా డిఫరెంట్. ఆ టీమ్ ప్లేయర్లు ఎప్పుడు ఎలా ప్రవర్తిస్తారో తెలియదు. మ్యాచులు ఓడుతుంటే సంబురాలు చేసుకోవడం, ప్రత్యర్థి ఆటగాళ్లను టీజ్ చేయడం వాళ్లకు అలవాటు. ఒక్కోసారి వాళ్లలో వాళ్లే గొడవలు పడి పరువు తీసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. మిస్ ఫీల్డింగ్‌తో సోషల్ మీడియాలో వైరల్ అవడం కూడా చూసే ఉంటారు. ఇప్పుడు మరోమారు పాక్ టీమ్ వార్తల్లోకి ఎక్కింది. ఆ టీమ్ ఆల్‌రౌండర్ షాదాబ్ ఖాన్ పిల్ల చేష్టలతో పరువు తీసుకున్నాడు. ఇంతకీ అతడేం చేశాడు అనేది ఇప్పుడు చూద్దాం..పిల్లల్ని ఆటపట్టించడంతో..న్యూజిలాండ్‌తో రెండో టీ20లోనూ ఓడింది పాకిస్థాన్. వరుసగా రెండో పరాజయంతో 5 మ్యాచుల సిరీస్‌లో 0-2తో వెనుకబడింది. ఆ టీమ్ సంధించిన 135 పరుగుల లక్ష్యాన్ని కివీస్ ఆడుతూ పాడుతూ ఛేజ్ చేసింది. 13.1 ఓవర్లలోనే మ్యాచ్ ముగించింది. అయితే న్యూజిలాండ్ బ్యాటింగ్ సమయంలో పిల్ల చేష్టలతో వైరల్ అయ్యాడు షాదాబ్ ఖాన్.

# యూపీఐ నుంచి త్వరలో ఈ ఫీచర్ బంద్.. ఎందుకో తెలుసా

డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో మార్పులు తీసుకురావడంపై నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పోకస్ చేసింది. ఈ క్రమంలోనే యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ ద్వారా జరిగే డిజిటల్ మోసాలను నివారించేందుకు, పుల్ ఫీచర్ ద్వారా లావాదేవీలను తొలగించే యోచనలో ఉంది. ఈ నిర్ణయం డిజిటల్ మోసాలను తగ్గించడంలో దోహదపడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.
అసలు పుల్ లావాదేవీ అంటే ఏంటి? సిస్టమ్‌లో పుల్ లావాదేవీ అంటే వ్యాపారులు తమ కస్టమర్లకు చెల్లింపుల కోసం అభ్యర్థనలు పంపించడం. ఈ అభ్యర్థనలో ఇప్పటికే చెల్లించాల్సిన మొత్తం ఎంటర్ చేయబడి ఉంటుంది. ఆ క్రమంలో వినియోగదారుడు తన యాప్‌లో తన పిన్ నంబర్‌ను నమోదు చేసినప్పుడు, ఆ మొత్తం చెల్లింపుగా మారుతుంది. ఇది చాలా సులభమైన, వేగంగా జరిగే చెల్లింపు విధానం.
డిజిటల్ మోసాలుకానీ పుల్ లావాదేవీ కారణంగా కస్టమర్ స్వయంగా తన యాప్‌లో మొత్తాన్ని ఎంటర్ చేయకుండానే చెల్లింపు ఆమోదం జరుగుతుంది. అయితే కొన్ని సందర్భాలలో పుల్ లావాదేవీల కారణంగా డిజిటల్ మోసాలు జరుగుతున్నాయని అధికారులు గుర్తించారు. ఈ విధానం మోసపూరిత లావాదేవీలను పెంచే ప్రమాదం కలిగిస్తుందని అంటున్నారు. ఉదాహరణకు ఫేక్ కాల్స్, ఫేక్ కస్టమర్ సపోర్ట్ లైన్‌ల ద్వారా వినియోగదారులు ఈ విధంగా మోసం చేసే అవకాశం ఎక్కువగా ఉంది.పుల్ లావాదేవీల ద్వారా మోసాలుఅంతేకాదు ఇలాంటి మోసాలు ఇటీవల అనేక చోట్ల వెలుగులోకి వచ్చినట్లు గుర్తు చేశారు. ప్రత్యేకంగా మోసపూరిత వ్యక్తులు సులభంగా పుల్ లావాదేవీ ఫీచర్‌ను ఉపయోగించి చెల్లింపులను చేస్తున్నారని వెల్లడించారు. దీనివల్ల, వినియోగదారులు మోసాలకు గురవుతున్నారని, ఈ కారణంగా ఈ ఫీచర్‌ను తొలగించి, ఈ రకమైన మోసాలను తగ్గించడానికి ప్రయత్నిస్తోందని తెలుస్తోంది.తుది నిర్ణయం మాత్రం..
ఈ విషయంపై మరింత చర్చలు జరుపుతున్నప్పటికీ, ఈ ఫీచర్‌ను తొలగించాలా లేదా కొనసాగించాలా అన్న విషయంపై తుది నిర్ణయం ఇంకా తీసుకోలేదు. బ్యాంకర్లు, వినియోగదారులు, ఇతర రంగాలు ఈ మార్పులను అనేక కోణాలలో చూస్తున్నాయి. కొంతమంది బ్యాంకర్లు ఈ నిర్ణయం వల్ల నిజమైన లావాదేవీలపై కూడా ప్రభావం పడుతుందని, తద్వారా బ్యాంకింగ్ వ్యవస్థపై ఒత్తిడి పడవచ్చని భావిస్తున్నారు.ప్రస్తుతం ఈ చర్చలు ప్రారంభ దశలోనే ఉన్నాయని అధికారికంగా ప్రకటించింది. ఈ ఫీచర్‌ను తొలగించడాన్ని నిజంగా అమలు చేయాలా లేదా అనేది భవిష్యత్తులో నిర్ణయించనున్నారు. ఈ క్రమంలో ఆయా చెల్లింపుల విష యంలో మాత్రం వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.బాగా ప్రాచుర్యం లావాదేవీలు భారతదేశంలో వేగంగా ప్రాచ ుర్యం పొందాయి. 2023లో 117.7 బిలియన్ల లావాదేవీలలో 46 శాతం పెరుగా, 2024 నాటికి 172.2 బిలియన్లకు చేరుకుంటాయని చెబ ుతున్నారు. ఫిబ్రవరి 2024 నాటికి, లావాదేవీల సంఖ్య 16 బిలియన్లకు దాటింది. ఈ సంఖ్య అంతరాయం లేకుండా పెరుగుతోంది. ఈ క్రమంలో మన దేశంలో ప్రధానమైన చెల్లింపుల చెప్పవచ్చు.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కింగ్ డమ్ టీజర్ ఓ.ఎస్.టి.కి హ్యూజ్ రెస్పాన్స్



హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న 'కింగ్ డమ్' సినిమా టీజర్ ఒరిజినల్ సౌండ్ ట్రాక్ రిలీజై సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఈ టీజర్ కు మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ కంపోజ్ చేసిన బీజీఎం ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేస్తోంది. 'కింగ్ డమ్' టీజర్ కు వచ్చిన హ్యూజ్ రెస్పాన్స్ కు అనిరుధ్ మ్యూజిక్ వన్ ఆఫ్ ది రీజన్ అయ్యింది. ఇప్పుడు ఒరిజినల్ సౌండ్ ట్రాక్ లో ఆ బీజీఎంను కంప్లీట్ గా ఎంజాయ్ చేస్తున్నారు మ్యూజిక్ లవర్స్. ఈ సినిమా మీద ఆడియెన్స్ కు ఉన్న క్రేజ్ ను టీజర్ ఓఎస్ టీకి వస్తున్న రెస్పాన్స్ రిఫ్లెక్ట్ చేస్తోంది.

విజయ్ దేవరకొండ కెరీర్ లో ఒక మైల్ స్టోన్ మూవీగా 'కింగ్ డమ్' ఉండబోతోంది. ఈ చిత్రాన్ని యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి రూపొందిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్ టైన్ మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్ పై నాగవంశీ సాయి సౌజన్య భారీ పాన్ ఇండియా చిత్రంగా నిర్మిస్తున్నారు. 'కింగ్ డమ్' సినిమా మే 30న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

# నిహారిక కొణిదెల రెండో సినిమా




ఎవరికైనా విజయం గొప్ప ఉత్సాహాన్ని ఇస్తుంది. అయితే ఆ విజయానికి పొంగిపోకుండా మరింత క్రమశిక్షణతో, నిబద్ధతతో ముందుకు సాగాల్సి ఉంటుంది. విజయం ఇచ్చిన ఊపుతో తడబడకుండా ఆచితూచి అడుగులు వేయాలి. నాగబాబు కుమార్తె నిహారిక కొణిదెల కూడా ఇప్పుడు అదే పనిచేస్తోంది. గత యేడాది ఆమె నిర్మించిన 'కమిటీ కుర్రోళు చిత్రం చక్కని విజయాన్ని అందుకుంది. అంతేకాదు... చిన్న చిత్రాల నిర్మాతలలో కొత్త ఆశలు రేపింది. ఆ వెనుకే వచ్చిన 'ఆయ్' చిత్రమూ మంచి విజయాన్ని అందుకోవడంతో ఆ బాటలో మరిన్ని చిన్న చిత్రాలు జనం ముందుకు వచ్చాయి.'కమిటీ కుర్రోళ్ళు' విజయం ఇచ్చిన స్ఫూర్తితో నిహారిక కొణిదల మరో సినిమాకు త్వరలోనే శ్రీకారం చుట్టబోతోంది. ఈ సినిమా ద్వారా ఆమె మానస శర్మ వెండితెరకు పరిచయం చేయనుంది. ఇప్పటికే మనస శర్మ పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ లోనే 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ' అనే వెబ్ సీరిస్ ను డైరెక్ట్ చేసింది. ఇది జీ 5లో స్ట్రీమింగ్ అయ్యింది. అలానే మానస శర్మ రూపొందించిన 'బెంచ్ లైఫ్' వెబ్ సీరిస్ సోనీ లివ్ లో వచ్చింది. ఈ రెండు కూడా మేకర్ గా ఆమెకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టాయి. దాంతో మానస శర్మతోనే నిహారిక కొణిదల తన రెండో సినిమాను నిర్మించబోతోంది. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ లో 3వ ప్రాజెక్ట్ గా రాబోతున్న ఈ సినిమాకు తెలియచేయనున్నారు.

# ఆరు రోజుల్లోనే ఓటీటీలో ఆఫీసర్



ఏదైనా ఒక భాషలో విడుదలై విజయం సాధించిన సినిమా మరో భాషలోకి డబ్బింగ్ అవడానికి రెండు, మూడు వారాలు పడుతోంది. అయితే... మాతృక రిలీజ్ అయిన దగ్గర నుండి మూడు, నాలుగు వారాల్లో సినిమా ఓటీటీ ప్రత్యక్షమౌతోంది. ఇటీవల ఒరిజినల్ లాంగ్వేజ్ తో పాటు ఓటీటీ సంస్థలు ఇతర ప్రధాన నాలుగు భాషల్లోనూ డబ్బింగ్ చేసి మూవీస్ ను స్ట్రీమింగ్ చేస్తున్నాయి. దాంతో డబ్బింగ్ వర్షన్ జనం ముందు వచ్చిన ఒకటి రెండు వారాల్లోనే ఆ సినిమా ఓటీటీలో ప్రత్యక్షమౌతోంది.తాజాగా ఇది మలయాళ చిత్రం 'ఆఫీసర్' విషయంలో జరిగింది. కుంచాకో బోబర్, ప్రియమణి కీలక పాత్రలు పోషించిన 'ఆఫీసర్ ఆన్ డ్యూటీ' మూవీ మలయాళంలో ఫిబ్రవరి 20న విడుదలైంది. అక్కడ మంచి టాక్ రావడంతో తెలుగులో దీనిని డబ్ చేశారు. మైత్రీ మూవీ మేకర్స్ ద్వారా మార్చి 7న ఈ సినిమాను రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ మార్చి 14వ తేదీ ఈ సినిమా తెలుగు వర్షన్ విడుదలైంది. అయితే... ఓటీటీ ప్లాట్ ఫార్మ్ తో చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం ఇది మార్చి 20 నుండి నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కాబోతోంది. అంటే తెలుగు వర్షన్ విడుదలైన ఆరు రోజులకే ఓటీటీలో వచ్చేస్తోందన్నమాట. ఇలా వారానికే సినిమా ఓటీటీలో వస్తున్నప్పుడు ఇంకా థియేటర్లకు వెళ్ళి జనాలు ఎందుకు చూస్తారు? 'ఆఫీసర్' అనే కాదు.... చాలా అనువాద చిత్రాలకు థియేట్రికల్ కలెక్షన్స్ రాకుండా ఓటీటీ సంస్థలు దెబ్బకొడుతున్నాయి. ఒకేసారి అన్ని భాషల్లో విడుదలైతే ఫర్వాలేదు కానీ... వారం, రెండు వారాల తర్వాత డబ్ అయితే మాత్రం డబ్బింగ్ చిత్రాల నిర్మాతలకు దెబ్బే!

# మా ఆయన బంగారం




అక్కినేని నాగచైతన్య ఉన్న ఫాలోయింగ్ గురించి చెప్పక్కర్లేదు.

ఆయన నుంచి సినిమా వస్తుందంటే చాలు అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. తండేల్ తో 100 కోట్ల క్లబ్ లో చేరడంతో పాటు యువసామ్రాట్ రేంజ్ అమాంతం పెంచేసుకున్నారు. రీసెంట్ శోభితా ధూళిపాళ్ల పెళ్లి చేసుకుని హ్యాపీ లైఫ్ ను లీడ్ చేస్తున్నాడు. ఇదిలా ఉంటే.. కొద్ది రోజులుగా నాగచైతన్య దంపతులు వేకేషన్ మోడ్ లో ఉన్నారు. యూరప్ ట్రిప్ తో పాటు వివిధ ప్రాంతాలను చుట్టేస్తూ సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో నిలుస్తున్నారు. తాజాగా ఈ దంపతులు వరల్డ్ టాప్ మ్యాగజైన్ ఏప్రిల్ ఎడిషన్ కోసం ఫొటోలకు పోజులిచ్చింది. అనంతరం ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు ఇంట్రెస్టింగ్ విషయాలను షేర్ చేసుకోగా అవి వైరల్ గా మారాయి.నాగచైతన్య పెళ్లి జరిగి మూడు నెలలు కావొస్తోంది. తాజాగా ఈ జోడి అరుదైన ఘనతను సాధించారు. పెళ్లి తర్వాత తొలిసారి ప్రముఖ వోగ్ మ్యాగజైన్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తమ లవ్ జర్నీతో పాటు కెరీర్ కు సంబంధించిన పలు విషయాలను రివీల్ చేశారు. ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు శోభిత చెప్పిన అన్సర్ వైరల్ గా మారింది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటే అక్కినేని కోడలు... చైతూను మొదట్లో ఫాలో కాలేదని... ఆ తర్వాత ప్రొఫైల్ చూసి షాక్ అయ్యానని... కేవలం 70 మంది మాత్రమే ఉన్నారని ఆశ్యర్య పోయానని చెప్పుకొచ్చింది. ఆ తర్వాత చైతూను ఫాలో అయ్యానని... అలా మొదలైన స్నేహం ఇప్పుడు పెళ్లికి వరకు వచ్చిందని రివీల్ చేసింది.

తమ మధ్య ప్రేమ చాలా సింపుల్ గా అలా మొదలైపోయిందన్నారు శోభిత. చైతూకు తెలుగులో మాట్లాడం అంటే ఇష్టమని... ముంబైలో ఓ కేఫ్ లో ఫస్ట్ టైం చైతూ తో తెలుగులో మాట్లాడినట్లు గుర్తు చేసుకున్నారు. పైగా తరచూ తెలుగులో మాట్లాడమని అడిగే వారని... అలా తమ బంధం మరింత బలపడిందన్నారు. అయితే చైతన్య హైదరాబాద్ లో తాను ముంబైలో ఉండే దానిని... తనను కలిసేందుకు ముంబైకి వచ్చేవాడని... తమ లవ్ స్టోరీని చెప్పుకొచ్చింది. ఫస్ట్ టైం కలిసినప్పుడు... తాను రెడ్ డ్రెస్, చైతన్య బ్లూ సూట్‌లో ఉన్నాడని... అప్పటి రోజులను రివైడ్ చేసుకుంది. అంతేకాక న్యూ ఇయర్ వేడుకలకు తనను ఆహ్వానించారని... ఈ తర్వాత ఇయర్ చైతన్య తమ పేరెంట్స్ కలిశారని... ఒకరినొకరు అర్థం చేసుకుని ఈ ఏడాది... పెళ్లి చేసుకున్నామని అసలు మ్యాటర్ చెప్పింది.

# భక్తవత్సలం నాయుడు నట స్వర్ణోత్సవం



నటప్రపూర్ణ డాక్టర్ మోహన్ బాబు మార్చి 19తో 79 ఏళ్ళు పూర్తి చేసుకున్నారు. మరో యేడాది పూర్తయితే 'సహస్ర చంద్రదర్శనం' చూసిన వారవుతారు. విలక్షణమైన అభినయంతో అనేక వైవిధ్య పాత్రల్లో జీవించిన మోహన్ బాబు నటునిగానే కాదు, నిర్మాతగానూ తనదైన బాణీ పలికించారు. 500 పైగా చిత్రాల్లో నటించిన మోహన్ బాబు ఈ యేడాది నవంబర్ 22న నటునిగా యాభై ఏళ్ళు పూర్తిచేసుకోబోతున్నారు. అంతకు ముందు 'అల్లూరి సీతారామరాజు, కన్నవారి కలలు' వంటి చిత్రాల్లో బిట్ రోల్స్ లో కనిపించిన మోహన్ బాబు 1975లో దాసరి తెరకెక్కించిన 'స్వర్గం-నరకం' ఓ హీరోగా నటించారు. అప్పటి దాకా భక్తవత్సలం నాయుడు సాగిన ఆయనను మోహన్ బాబుగా జనంముందు నిలిపింది 'స్వర్గం-నరకం' చిత్రమే! నాటి నుండి నేటి దాకా తన దరికి చేరిన పాత్రల్లో అలరించడానికి మోహన్ బాబు సదా సిద్ధంగానే ఉన్నానని చాటుకుంటున్నారు. రెండేళ్ళ క్రితం 'శాకుంతలం'లో దుర్వాస మహర్షిగా తనదైన రీతిలో మెప్పించిన మోహన్ బాబు త్వరలోనే 'కన్నప్ప'లో మహాదేవ శాస్త్రిగా పలకరించనున్నారు. తన తనయుడు మంచు విష్ణు హీరోగా రూపొందుతోన్న 'కన్నప్ప'లో మోహన్ బాబు పాత్ర కీలకమైంది. ఏప్రిల్ 25న 'కన్నప్ప' ప్రేక్షకుల ముందుకు రానుంది.ఇప్పటి దాకా 35 చిత్రాలను నిర్మించిన నటనిర్మాత మరొకరు కానరారు. సొంత చిత్రాలతోనే స్టార్ డమ్ చూసిన హీరోలుగా కృష్ణ, కృష్ణంరాజు నిలిచారు. వారి బాటలోనే పయనిస్తూ 1982లో మోహన్ బాబు నిర్మాతగా మారారు. తొలి ప్రయత్నంగా బోయిన సుబ్బా రావు దర్శకత్వంలో 'ప్రతిజ్ఞ' నిర్మించి హీరోగా నటించారు. నటరత్న యన్టీఆర్ చేతుల మీదుగా ఆరంభమైన మోహన్ బాబు తొలి చిత్రం మంచి విజయం సాధించింది. ఆయన బ్యానర్ శ్రీలక్ష్మీప్రసన్న పిక్చర్స్ కు మంచి గుర్తింపు లభించింది. తరువాత "ధర్మ పోరాటం, భలే రాముడు, పద్మవ్యూహం, వీరప్రతాప్" చిత్రాలు నిర్మించారు. వాటిలో జానపద చిత్రం 'వీరప్రతాప్' ఎంతో నిరాశ పరచింది. సొంత చిత్రాలకు గ్యాప్ ఇచ్చి మళ్ళీ కమెడియన్ గా, కామెడీ విలన్ గా, కేరెక్టర్ యాక్టర్ గా సాగారు. ఈ దశలో మళ్ళీ మోహన్ బాబు లోని నటునికి వరుసగా అవకాశాలు వెదుక్కుంటూ వచ్చాయి. తరువాత తన గురువు దాసరి నారాయణ రావు దర్శకత్వంలో మోహన్ బాబు నటించి నిర్మించిన 'నా మొగుడు నాకే సొంతం' మంచి విజయం సాధించింది. ఆ పై కె.రాఘవేంద్రరావు దర్శకత్వంలో మోహన్ బాబు నిర్మించి నటించిన 'అల్లుడుగారు' ఘనవిజయం సొంతం చేసుకుంది. ఇక అప్పటి నుంచీ మళ్ళీ హీరోగా సాగుతూ అభిమానులను అలరించారు మోహన్ బాబు.అనేక విషయాల్లో నటరత్న యన్టీఆర్ ను ఆదర్శంగా తీసుకొనే మోహన్ బాబు ఆయనతోనే ఓ సినిమా నిర్మించాలని ఆశించారు. యన్టీఆర్ కూడా అంగీకరించడంతో కె.రాఘవేంద్రరావు దర్శకత్వంలో 'మేజర్ చంద్రకాంత్' నిర్మించి నిలచిపోయింది.




# చౌర్య పాఠం నుండి ఆడ పిశాచం సాంగ్

ప్రముఖ దర్శకుడు త్రినాథరావు నక్కిన నిర్మించిన క్రైమ్, కామెడీ డ్రామా 'చౌర్య పాఠం' ఇంద్రా రామ్ హీరోగా పరిచయం చేయడంతో పాటు చందు మొండేటి అసోసియేట్ నిఖిల్ గొల్లమారిని కూడా డైరెక్టర్ గా ఇంట్రడ్యూస్ చేస్తున్నారు. ఈ సినిమాకు వి. చూడామణి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుండి ఓ ప్రమోషనల్ సాంగ్ వచ్చింది. దానిని నాగచైతన్య విడుదల చేశారు. దానికి మంచి స్పందన వచ్చిందని మేకర్స్ చెబుతున్నారు.తాజాగా 'చౌర్య పాఠం' మూవీ నుండి 'ఆడ పిశాచం' అనే పాటను విడుదల చేశారు. 'ఈగిల్' ఫేమ్ దావ్ జాండ్ సంగీతాన్ని అందించిన ఈ పాటను భాస్కరభట్ల రవికుమార్ రాశారు. ఆంథోనీ దాసన్ దీనిని పాడారు. ఈ పాటకు విజయ్ బిన్ని కొరియోగ్రఫీ చేశారు. ఈ మూవీకి ప్రముఖ సినిమాటోగ్రాఫర్, డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని కథను అందించారు. పాయల్ రాధాకృష్ణ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలో ఇతర కీలక పాత్రలను రాజీవ్ కనకాల, మస్త అలీ, మాడి మానేపల్లి, పోషించారు.

# మోనాలిసా మూడు వీడియోలు చూస్తే మతి పోవాల్సిందే..



మధ్యప్రదేశ్ ఇండోర్ లోని ఓ చిన్న పల్లెటూరు నుంచి పూసలు అమ్ముకోడానికి మహా కుంభమేళాకు వచ్చింది మోనాలిసా. కానీ ఆ ప్రయాణం ఆమె జీవితాన్ని మలుపు తిప్పుతుందని భావించలేదు. ఒక్క రాత్రిలోనే వైరల్ గర్ల్ గా మారి సెన్సేషన్ క్రియేట్ చేసింది. తన తేనె కళ్ళు, అందం, చిరునవ్వుతో నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది. కుంభమేళాకు వెళ్లిన వారు ఆమెతో ఫొటోలు దిగడం, రీల్స్ చేయడంతో మోనాలిసా ఒక్కసారిగా నేషనల్ రేంజ్ లో పాపులర్ అయింది. ప్రస్తుతం బాలీవుడ్ డైరెక్టర్ సనోజ్ మిశ్రా దర్శకత్వంలో ది డెయిరీ ఆఫ్ మణిపూర్ అనే మూవీలో నటిస్తోంది మోనాలిసా. సనోజ్ మిశ్రా వద్దే యాక్టింగ్ పై శిక్షణ తీసుకుంటోంది.అయితే వైరల్ బ్యూటీ మోనాలిసా తన అధికారిక ఇన్ స్టా ఖాతా వేదికగా ప్రతిరోజూ పలు వీడియోలను పోస్ట్ చేస్తోంది. 90' కు చెందిన సాంగ్స్ కు లిప్ సింక్ చేస్తూ రీల్స్ చేస్తోంది. అయితే ఈ రీల్స్ ప్రస్తుతం ట్రెండింగ్ గా మారాయి. తాజాగా మోనాలిసా పోస్ట్ చేసిన మూడు వీడియోలపై నెటిజెన్లు తెగ కామెంట్స్ చేస్తున్నారు.

# మొత్తానికి రివీల్ అయిపోయిందోచ్.. జక్కన్న స్పెషల్ మెసేజ్

సూపర్ స్టార్ మహేష్ బాబు – దర్శకధీరుడు రాజమౌళి కాంబినేషన్ లో టాలీవుడ్ మోస్ట్ ప్రెస్టీజియస్ ఫిల్మ్ తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి ఇంత వరకు ఏ అప్డేట్ ని అధికారికంగా మూవీ యూనిట్ రిలీజ్ చేయలేదు. అఫీషియల్ అనౌన్స్ మెంట్ చేయకుండానే సెట్స్ మీదకు తీసుకెళ్లారు. దీంతో మహేష్ బాబు ఫ్యాన్స్ లీకులతోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఇప్పటికే హైదరాబాద్‌లో ఓ షెడ్యూల్‌ని పూర్తి చేసిన జక్కన్న లేటెస్ట్ ఒడిశా షెడ్యూల్ కూడా కంప్లీట్ చేశారు.గత కొన్ని రోజులుగా ఈ





సినిమా షూటింగ్ ఒడిశాలోని కోరాపుట్ జిల్లాలో జరుగుతుండగా ఇప్పుడు ఆ షెడ్యూల్ పూర్తయింది. దీంతో మహేశ్ బాబు, రాజమౌళి, ప్రియాంక చోప్రాతో అక్కడి అభిమానులు ఆటోగ్రాఫ్స్ తీసుకున్నారు. సెట్‌లో మహేశ్, ప్రియాంక, రాజమౌళితో పలువురు దిగిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఇక ఒరిస్సా షెడ్యూల్ ముగిసిన సందర్భంగా కోరాపుట్ హాస్పిటాలిటీకి ధన్యవాదాలు చెప్పాడు రాజమౌళి.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861